ప్రభాతనవ
సింగిడి
SINGIDI
తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar
సోమవారం 26 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 130 | పేజీలు 12 | వెల: 6.50

ఫ్రాన్స్‌లో మిన్నంటిన నిరసనలు

2

యూరప్ వ్యాప్తంగా భారీ ఆందోళనలు





2

ఓటును, దేశాన్ని

కాపాడుకుందాం

నవంబర్ 1న భారీ ర్యాలీకి రాహుల్ పిలుపు

'వోకల్ ఫర్ లోకల్' గ్లోబల్ ప్రస్థానం

స్వచ్ఛత, స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు.. 139వ 'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ



భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మక రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 139వ ఎపిసోడ్‌లో పలు స్ఫూర్తిదాయక అంశాలను దేశ ప్రజలతో పంచుకున్నారు. దీపావళి, ఛత్ పండుగల నేపథ్యంలో స్వచ్ఛత ఆవశ్యకతను నొక్కి చెప్పిన ఆయన, 'వోకల్ ఫర్ లోకల్' ఉద్యమం దేశీయ ఉత్పత్తులను ప్రపంచ స్థాయికి ఎలా తీసుకెళ్తుందో వివరించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో ప్రజలు స్వచ్ఛందంగా చేపడుతున్న నది పునరుజ్జీవనం, సేంద్రియ వ్యవసాయం, గిరిజన కళాత్మక ప్యాకేజింగ్, సాంప్రదాయ నేత నైపుణ్యాల విజయగాథలను ప్రత్యేకంగా కొనియాడారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (సింగిడి)

మన చిన్న ప్రయత్నమే పెద్ద మార్పు

పవిత్రమైన దీపావళి, ఛత్ పండుగలు కొద్ది రోజుల్లో రాబోతున్నాయని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని ప్రధాని తెలిపారు. మనం నివసించే పరిసరాలను నిరంతరం స్వచ్ఛంగా ఉంచుకోవడం ఎంతో ప్రాముఖ్యమైనదని, సమాజంలో మనం చేసే చిన్నపాటి ప్రయత్నాలే మన చుట్టూ భారీ సానుకూల మార్పులకు దారితీస్తాయని పిలుపునిచ్చారు. ప్రకృతిని గౌరవించడం మన సనాతన సంప్రదాయమని, జలవనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు.

ప్రజా ఉద్యమంతో హేవల్' నదికి పునరుజ్జీవనం

ప్రకృతి పరిరక్షణకు సంబంధించి ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ ప్రజల సామూహిక కృషిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. అంతరించిపోతున్న తెహ్రీ ప్రాంతంలోని స్థానిక 'హేవల్' నదిని పూర్వ వైభవానికి తీసుకురావడానికి అక్కడి గ్రామస్థులు ఐక్యంగా కదిలారని ప్రశంసించారు. నీటి వనరులను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం తరతరాల బాధ్యతాయుత సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు.

పంజాబ్‌లో సేంద్రీయ పత్తి విప్లవం

పంజాబ్‌లో 'ఖేతి విరాసత్ మిషన్' అనే సంస్థ సేంద్రీయ వ్యవసాయాన్ని, సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అద్భుతంగా పునరుద్ధరిస్తోందని మోడీ వివరించారు. మాల్వా ప్రాంతంలో రసాయనాలు లేకుండా సహజ సిద్ధంగా పండే రంగుల పత్తి సాగును ప్రోత్సహించేందుకు ఈ సంస్థ 'నవ-తింజన్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అంతేకాకుండా, సాంప్రదాయ చేనేత నైపుణ్యాన్ని తరువాతి తరాలకు అందించే లక్ష్యంతో కొన్నేళ్ల క్రితం ఒక నేత పాఠశాలను కూడా ప్రారంభించారని, ఇది ఎంతో మంది మహిళల జీవితాలను

...మిగతా 2లో



పెద్దపల్లిలో సీఐ దాష్టీకం!

స్టేషన్‌లోనే దళితులపై దాడి

మాజీ సర్పంచ్ సమక్షంలోనే
చితకబాదారని బాధితుల ఆరోపణ
సీఐని సస్పెండ్ చేయాలి
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ
కేసు నమోదు చేయాలి
రాజీవ్ రహదారిపై దళిత సంఘాల ధర్నా

పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో వాట్సాప్ సందేశాల విషయంలో మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం అనుచరులకు, కుమ్మరి నవీన్ అనే యువకుడికి మధ్య కొద్దిరోజుల క్రితం గొడవ జరిగింది. ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకోగా, వివాదం ఏసీపీ వద్దకు చేరింది. అక్కడ ఇరువర్గాలకు రాజీ కుదిర్చి పంపించినట్లు బాధితులు తెలిపారు.అయితే, ఈ వ్యవహారంలో బాధితులు కుమ్మరి నవీన్, మోదుంపెల్లి ప్రణయ్, కుమ్మరి శ్రీశైలం కథనం మరోలా ఉంది. మాజీ సర్పంచ్ వెంకటేశం సూచనల మేరకు పనిచేస్తున్నారంటూ సీఐ ప్రవీణ్‌కుమార్‌పై ఆరోపణలు చేసిన వారు.. శనివారం ఉదయం తమను రూరల్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సాయంత్రం వరకు అక్కడే ఉంచారని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్‌ను స్టేషన్‌కు పిలిపించి, ఆయన సమక్షంలోనే తమను బూతులు తిడుతూ చితకబాదారని ఆరోపించారు. ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తే రౌడీషీట్లు, పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని బెదిరించినట్లు వాపోయారు.



సీఐ తీరుపై దళిత సంఘాల ఆగ్రహం

ఒక మాజీ సర్పంచ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ, దళితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. సీఐ తీరుతో ఈ ప్రాంతంలో దళితులు స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. సీఐను వెంటనే సస్పెండ్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల నాయకులు రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు.

(పెద్దపల్లి ప్రతినిధి – సింగిడి)

ఏసీపీ సమక్షంలో రాజీ కుదిరిన వివాదంలో మళ్లీ జోక్యం చేసుకొని, పోలీస్ స్టేషన్‌లోనే దళిత యువకులపై దాడికి పాల్పడ్డారంటూ పెద్దపల్లి రూరల్ సీఐపై ఆరోపణలు వెల్లువెత్తాయి. సీఐను సస్పెండ్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల నాయకులు రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు.





(పెద్దపల్లి ప్రతినిధి – సింగిడి)

డిండి నీళ్లు.. పాలమూరు లెక్కలు!

నీటి కేటాయింపుపై గుత్తా స్వాగతం

డీకే అరుణ వ్యాఖ్యలపై అభ్యంతరం
పాలమూరు నీటి వాటాకు ఇబ్బంది ఉండదంటున్న సీఎం
రెండు ప్రాంతాల రైతుల ప్రయోజనాలే కీలకం

2

డిండి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపులపై ఉమ్మడి నల్లగొండ, పాలమూరు ప్రాంతాల రాజకీయ నేతల మధ్య చర్చ మొదలైంది. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్వాగతించగా, డిండి ప్రాజెక్టును రద్దు చేయాలన్న డీకే అరుణ వ్యాఖ్యలను తప్పుబట్టారు. మరోవైపు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయించిన నీటికి ఇబ్బంది కలగకూడదన్నది అక్కడి ప్రజాప్రతినిధుల ప్రధాన ఆందోళన.

- నల్లగొండ బ్యూరో - సింగిడి:

పిలిపించి సాయంత్రం వరకు అక్కడే ఉంచారని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్‌ను స్టేషన్‌కు పిలిపించి, ఆయన సమక్షంలోనే తమను బూతులు తిడుతూ చితకబాదారని ఆరోపించారు. ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తే రౌడీషీట్లు, పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని బెదిరించినట్లు వాపోయారు.

సీఐ తీరుపై దళిత సంఘాల ఆగ్రహం

ఒక మాజీ సర్పంచ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ, దళితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. సీఐ తీరుతో ఈ ప్రాంతంలో దళితులు స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. సీఐను వెంటనే సస్పెండ్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. సీఐ చిత్రపటాన్ని దహనం చేశారు. అనంతరం బాధితులు, దళిత సంఘాల నాయకులు పెద్దపల్లి డీసీపీకి ఫిర్యాదు చేసి, ఘటనపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్, మోదుంపెల్లి శ్రావణ్, సీఐటీయూ నాయకుడు సీపెల్లి రవీందర్, కుక్క అశోక్, కుక్క శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, మాదిగ శక్తి అధ్యక్షుడు కల్లెపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ ప్రయాణికుల కోసం

టీజీఎస్ఆర్టీసీ కొత్త వీక్లీ పాస్

రూ.600 చెల్లిస్తే వారం రోజుల పాటు అన్‌లిమిటెడ్ ప్రయాణం
ఏసీ బస్సులతో సహా అన్ని సిటీ బస్సుల్లోనూ ఈ పాస్ చెల్లుబాటు
ఎయిర్‌పోర్ట్ పుష్పక్ సర్వీసులకు మాత్రం మినహాయింపు
అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో ఈ పాస్ అందుబాటులో!

2

హైదరాబాద్ నగరంలో బస్సుల్లో ప్రయాణించే వారికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఒక శుభవార్త అందించింది. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్తగా అన్‌లిమిటెడ్ బస్ పాస్‌ను ప్రవేశపెట్టింది. కేవలం రూ.600 చెల్లించి ఈ పాస్‌ను పొందడం ద్వారా ఏడు రోజుల పాటు నగరంలో అపరిమితంగా ప్రయాణించవచ్చు.

- హైదరాబాద్, అక్టోబర్ 25 (సింగిడి)

టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి

నిలిచిపోయిన పారిశ్రామిక సేవలు

2

- **తెలంగాణ కీలక పోర్టల్ టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి**
- **సర్వర్‌ను హ్యాక్ చేసి డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసిన నేరగాళ్లు**
- **రాన్‌సమ్‌వేర్ దాడిగా నిర్ధారణ.. కేసు నమోదు చేసిన సైబర్ బ్యూరో**
- **పరిశ్రమల శాఖ ఫిర్యాదుతో ఐటీ చట్టం కింద దర్యాప్తు ప్రారంభం**
- **సోమవారానికి సేవలు పునరుద్ధరించేందుకు అధికారుల ప్రయత్నాలు**



తెలంగాణ ప్రభుత్వానికి చెందిన కీలకమైన టీజీ–ఐపాస్ పోర్టల్‌పై సైబర్ దాడి జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులను సులభతరం చేసే ఈ 'గవర్నమెంట్ టు బిజినెస్' (జీ2బీ) ప్లాట్‌ఫారమ్ సర్వర్‌ను హ్యాకర్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేయడంతో పోర్టల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ఘటనపై 'తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో' (టీజీసీఎస్‌బీ) కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. అక్టోబరు 22న రాత్రి 11:36 గంటలకు ఈ సైబర్ దాడి జరిగినట్లు అధికారులు గుర్తించారు. పోర్టల్ అప్లికేషన్ పని చేయకపోవడంతో టెక్నికల్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. క్లౌడ్4ఏ అనే సంస్థ సహకారంతో సర్వర్‌ను రీస్టార్ట్ చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. లోతుగా పరిశీలించగా.. ఎస్‌క్యూఎల్ సర్వర్ ఏజెంట్ సర్వీస్ ఆగిపోయినట్లు తేలింది.

హైదరాబాద్, అక్టోబర్ 25 (సింగిడి)

దూసుకొస్తున్న 'అర్ణబ్'

అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు

అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ వేగంతో పెనుగాలులు
భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన ప్రభుత్వం, రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు
తుఫాను సన్నద్ధతపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పక్కా ప్రణాళికతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు.



అమరావతి, అక్టోబర్ 25 (సింగిడి)

2

రేవంత్ రాహుల్‌కు ఏటీఎం కార్డులా పని చేస్తుండు

2

తెలంగాణ భవన్‌లో రేవంత్, రాహుల్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు



సీఎంఆర్ ధాన్యం

2

పక్కదారి

సన్నబియ్యం సరఫరాలో అక్రమాలు
సీఐడీ అదుపులో
రైస్ మిల్లుల యజమానులు

సీఎంఆర్ ధాన్యాన్ని పక్కదారి పట్టించి భారీగా అక్రమాలకు పాల్పడటంతో పాటు రైస్ మిల్లుల్లో భారీగా బియ్యం అక్రమ నిల్వలకు సంబంధించి రైస్ మిల్లర్లపై సీఐడీ పోలీసులు కొరడా ఝుళిపించారు. ములుగు జిల్లాకు చెందిన ఐదుగురు మిల్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బాదం, శ్రీమాత రైస్ మిల్స్ యజమాని బాదం ప్రవీణ్, లేపాక్షి రైస్‌మిల్ యజ మాని మోహన్, సాయిరాం రైస్‌మిల్ యజమాని రఘోత్తమ్, వాసవి రైస్‌మిల్ యజమాని శ్రవణ్, ఎల్ఎస్ఆర్ రైస్‌మిల్ యజమాని హరినాథ్‌ను అదుపులోకి తీసుకొని వరంగల్‌లోని సీఐడీ కార్యాలయానికి తరలించారు.

హైదరాబాద్, అక్టోబర్ 25 (సింగిడి)



ఫ్రాన్స్‌లో మిన్నంటిన నిరసనలు

పెరుగుతున్న జీవనవ్యయం, విద్యా వ్యవస్థలో సమస్యలే కారణం

వివిధ నగరాల్లో పోలీసులు, ఆందోళనకారులకు మధ్య ఘర్షణలు

న్యూఢిల్లీ (సింగిడి)

ఇటీవల ఫ్రాన్స్ లో ప్రారంభమైన నిరసనలు యూరప్‌లోని ఇతర దేశాలకు సైతం వ్యాపించాయి. మరోవైపు ఫ్రాన్స్ ఆందోళనల తో అట్టుడుకుతోంది. కొన్ని నగరాల్లో పోలీసులు, ఆందోళనకారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కేవలం ఫ్రాన్స్‌లోనే దాదాపు 4 లక్షల మందిపైగా రోడ్లెక్కినట్లు అంచనా. పెరుగుతున్న జీవన వ్యయం, విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలకు వ్యతిరేకంగా ఈ నిరసనలు జరుగుతున్నాయి. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోనే ఏకంగా 1.10 లక్షల మంది ర్యాలీలో పాల్గొన్నారు. పారిస్ సహా స్ట్రాస్‌బర్గ్, రెన్నెస్ తదితర నగరాల్లో నిరసనకారులు పోలీసులపైకి రాళ్లు విసిరారు. ఈ నేపథ్యంలో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్, వాటర్ కెనాన్లు ప్రయోగించారు. పోలీసులు సుమారు వెయ్యిమంది ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. వారం రోజుల క్రితం ఆందోళనల్లో పలు అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోవడంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా దేశవ్యాప్తంగా సుమారు 70 వేల మంది పోలీసులను మోహరించారు. అల్బేనియా రాజధాని టిరానాలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు నిరసనకారులకు మధ్య జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో ఆగ్రహించిన వారు రాళ్లు విసురుతూ ప్రభుత్వ భవనాలను దహనం చేసేందుకు ప్రయత్నించారు. పెట్రోల్ బాంబులు సైతం విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వారిని నిలువరించేందుకు భద్రతాబలగాలు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్‌గ్యాస్, వాటర్ కెనాన్లు ప్రయోగించారు. మరోవైపు గాజా యుద్ధానికి వ్యతిరేకంగా ఇటలీలో యువత నిరసనలు చేపట్టారు. ఈ నిరసనల్లో స్వల్ప ఘర్షణలు మినహా ఎటువంటి ఘటనలు చోటుచేసుకోకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు



'వోకల్ ఫర్ లోకల్' గ్లోబల్ ప్రస్థానం

పూర్తిగా మార్చివేసి ఆర్థిక స్వావలంబన కల్పిస్తోందని ప్రశంసించారు.

గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ అవార్డు

మహారాష్ట్రలోని గిరిజన వర్గాలు తాము తయారుచేసే ఉత్పత్తుల ప్యాకేజింగ్‌పై అద్భుతమైన దృష్టి సారించాయని ప్రధాని వెల్లడించారు. 'శబరి నేచురల్స్' ద్వారా తేనె, ఇప్పపువ్వు (మహువా), చీర్, వెదురుతో తయారుచేసిన స్వచ్ఛమైన ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ ఉత్పత్తుల ప్యాకేజింగ్‌పై గిరిజన సాంప్రదాయ కళా నైపుణ్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని, దీనికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించి జపాన్ ప్రతిష్ఠాత్మక 'గుడ్ డిజైన్ అవార్డు'ను సొంతం చేసుకోవడం దేశానికే గర్వకారణమని మోదీ పేర్కొన్నారు.

'వోకల్ ఫర్ లోకల్' గ్లోబల్ ప్రస్థానం..

భారతదేశ ఆత్మనిర్భరతా స్ఫూర్తి 'వోకల్ ఫర్ లోకల్' ద్వారా మన రైతులు, స్థానిక వ్యాపారుల ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లను ఏలుతున్నాయని ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. బీహార్‌లోని పూర్ణియా జిల్లా నుంచి మఖానా (తామర గింజలు) నేడు యూరప్‌లోని గ్రీస్ దేశానికి ఎగుమతి అవుతుండగా, కర్ణాటకలోని కలబురగి ప్రత్యేకమైన 'తొగరి పప్పు' (కందిపప్పు) మాల్దీవులకు రవాణా అవుతోందని చెప్పారు. భారతీయ రైతుల ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా కొత్త మార్కెట్లు తెరుచుకోవడం నవభారత ఎదుగుదలకు నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు.



సీఎంఆర్ ధాన్యం పక్కదారి

ప్రభుత్వానికి అందించాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని సొంతానికి వాడుకోవడంతో పాటు, బకాయిలు రూ.కోట్లలో పేరుకుపోవడంతో అక్రమాలకు పాల్పడిన మిల్లర్లకు గతంలోనే నోటీసులు జారీ చేశారు. ఎఫ్‌సీఐకి సన్న బియ్యం బదులు దొడ్డు బియ్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు రావడంతో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కేటాయింపులపై సీఐడీ దర్యాప్తు చేపట్టింది. నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లో 16 రైస్ మిల్లుల యజమానులు 3,385.820 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం సరఫరా చేసినట్లు అధికారులు గుర్తించారు. బోనస్ రూపంలో ప్రభుత్వానికి సుమారు రూ.1.69 కోట్ల నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా.
మరో 45,414.833 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లింగ్‌కు కేటాయించారు. ఈ కేటాయింపులపై బోనస్ పరంగా సుమారు రూ.242 కోట్ల మేర ప్రభుత్వంపై ఆర్థిక ప్రభావం ఉండే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో మిల్లర్ల పాత్రతో పాటు అధికారుల ప్రమేయం, కుట్ర కోణంపై సీఐడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు

టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి

పునరుద్ధరణ ప్రయత్నాలు విఫలమవడంతో ఇది సాధారణ సాంకేతిక సమస్య కాదని, హ్యాకింగ్ జరిగిందని నిర్ధారణకు వచ్చారు. సర్వర్‌లో మెషిన్ ఐడెంటిఫయర్‌తో కూడిన ఒక రాన్‌సమ్‌నోట్ కనిపించింది. హ్యాకర్లు తమ ఈ-మెయిల్ అడ్రస్‌ను కూడా అందులో ఉంచారు. డేటాను తొలగించకుండా, డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసి నిలిపివేయడంతో దీనిని రాన్‌సమ్‌వేర్ దాడిగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సంగా సురేశ్ శనివారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన టీజీసీఎస్‌బీ అధికారులు, ఐటీ చట్టంలోని సెక్షన్ 43 (కంప్యూటర్ వ్యవస్థలకు నష్టం), సెక్షన్ 66 (సైబర్ నేరాలు) కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రస్తుతం టీజీ-ఐపాస్ సేవలు అందుబాటులో లేవు. హ్యాకర్లు డేటాను కాపీ చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. డేటాబేస్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, సోమవారం నాటికి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

హైదరాబాద్ ప్రయాణికుల కోసం

టీజీఎస్ఆర్టీసీ కొత్త వీక్లీ పాస్

ఈ కొత్త పాస్ కొనుగోలు చేసిన తేదీ నుంచి వరుసగా ఏడు రోజుల పాటు చెల్లుబాటులో ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో తిరిగే ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్ బస్సులతో పాటు ఏసీ బస్సుల్లోనూ ఈ పాస్‌తో ప్రయాణించేందుకు అనుమతి ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. అయితే, శంషాబాద్ విమానాశ్రయానికి నడిచే పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తించదని అధికారులు తెలిపారు. ప్రయాణికులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, బస్సు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు వివరించారు. ఈ కొత్త పాస్‌లు నగరంలోని అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు. తరచూ బస్సుల్లో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులకు ఈ పాస్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.



ఈ కొత్త పాస్ కొనుగోలు చేసిన తేదీ నుంచి వరుసగా ఏడు రోజుల పాటు చెల్లుబాటులో ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో తిరిగే ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్ బస్సులతో పాటు ఏసీ బస్సుల్లోనూ ఈ పాస్‌తో ప్రయాణించేందుకు అనుమతి ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. అయితే, శంషాబాద్ విమానాశ్రయానికి నడిచే పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తించదని అధికారులు తెలిపారు. ప్రయాణికులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, బస్సు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు వివరించారు. ఈ కొత్త పాస్‌లు నగరంలోని అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు. తరచూ బస్సుల్లో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులకు ఈ పాస్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

దూసుకొస్తున్న 'అర్ణబ్'

అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు

అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం.. తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ వేగంతో పెనుగాలులు

భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన ప్రభుత్వం, రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

అమరావతి, అక్టోబర్ 25 (సింగిడి)

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పక్కా ప్రణాళికతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం వేగంగా బలపడుతోంది. ఇది అక్టోబర్ 26 ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27వ తేదీ నాటికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్టోబర్ 28న ఉదయం నుంచి మధ్యాహ్నం లోగా బాపట్ల–విశాఖపట్నం మధ్య తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు.
ప్రస్తుత అంచనాల ప్రకారం కోనసీమ–యానాం–కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలు



ఎక్కువగా ఉన్నాయి. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 140 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించారు.

భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

తుఫాను ప్రభావంతో అక్టోబర్ 27, 28 తేదీల్లో ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలపై గాలులు, వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. అనకాపల్లి జిల్లాలో అత్యధికంగా సగటున 292.55 మి.మీ., అల్లూరి సీతారామరాజు జిల్లాలో 281.17 మి.మీ., విశాఖపట్నంలో 253.87 మి.మీ., శ్రీకాకుళంలో 249.18 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల సగటు వర్షపాతం 95 మి.మీ.గా ఉంటుందని అంచనా వేశారు.

చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లన్నీ వెంటనే తీరానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 10 ఎన్‌డీఆర్ఎఫ్, 11 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామగ్రితో బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటిని రిజర్వాయర్లలోకి మళ్లించి, నీటిని నిల్వ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తుపాను తీవ్రత దృష్ట్యా ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటున్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

డిండి నీళ్లు.. పాలమూరు లెక్కలు!

నీటి కేటాయింపుల్లో లెక్కలివీ

డిండి ప్రాజెక్టుకు రోజుకు 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీ చొప్పున మొత్తం 0.6 టీఎంసీల నీటిని అందించాలని సీఎం ఆదేశించారు. ఈ అదనపు నీటిని శ్రీశైలం నుంచి సమకూర్చి, నార్లాపూర్ మీదుగా ఏదుల రిజర్వాయర్‌కు తరలించే ఏర్పాట్లపై అధికారులు అధ్యయనం చేయాలి. పంపులు, పంపుహౌస్‌లు, కాలువలు, సొరంగాల సామర్థ్యాన్ని పరిశీలించి అవసరమైన పనులకు ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వం సూచించింది. పాలమూరు ప్రాజెక్టు నీటి అవసరాలకు కోత ఉండదని సీఎం స్పష్టం చేశారు.

నల్లగొండకు సాగునీటి ఆశలు

డిండి ప్రాజెక్టు ద్వారా దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు సాగునీరు అందించడంతో పాటు ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న ప్రాంతాలకు నీటి వసతి కల్పించాలనేది లక్ష్యం. గుత్తా వెల్లడించిన వివరాల ప్రకారం, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 10 లక్షల ఎకరాల సాగు లక్ష్యానికి గాను ప్రస్తుతం 7.78 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోంది. ఎస్ఎల్‌బీసీ, ఉదయసముద్రం, డిండి వంటి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయితే మరింత ఆయకట్టుకు నీరు అందించే అవకాశం ఉంటుంది.

పాలమూరుకు న్యాయం ఎలా?

డీకే అరుణ డిండి ప్రాజెక్టును రద్దు చేయాలని కోరడం సరికాదని గుత్తా అభిప్రాయపడ్డారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించేందుకు ఎంపీ కృషి చేయాలని సూచించారు. అయితే, డిండి అవసరాలకు నీటిని తరలించే విధానం, అదనపు నీటి లభ్యత, నిర్మాణ వ్యయం, పనుల పూర్తికి పట్టే సమయం వంటి అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కేటాయింపుల ప్రకటనతో పాటు ఆచరణలో రెండు ప్రాజెక్టులకూ నీరు అందేలా ఏర్పాట్లు చేయడం కీలకం.

రైతులకు కావాల్సింది నీరు

నల్లగొండ రైతులకు సాగునీరు అందడం ఎంత ముఖ్యమో, పాలమూరు రైతుల నీటి అవసరాలు దెబ్బతినకపోవడం కూడా అంతే ముఖ్యం. ప్రాంతాల మధ్య రాజకీయ వివాదాలు పెరగడం కంటే, నీటి లభ్యతపై స్పష్టమైన లెక్కలు వెల్లడించి, రెండు ప్రాజెక్టుల పనులను వేగంగా పూర్తి చేయాలన్నదే ప్రజల ఆకాంక్ష. ప్రభుత్వం ప్రకటించిన అదనపు నీటి సరఫరా ప్రణాళిక అమలులోకి వచ్చి, నీరు నిజంగా పొలాలకు చేరినప్పుడే ఈ నిర్ణయం ప్రయోజనం చేకూర్చినట్లవుతుంది.



ఓటును, దేశాన్ని కాపాడుకుందాం

నవంబర్ 1న భారీ ర్యాలీకి రాహుల్ గాంధీ పిలుపు

న్యూఢిల్లీ (సింగిడి)

నవంబర్ 1న రాంలీలా మైదాన్‌లో భారీ ర్యాలీని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు దిల్లీలోనే ఉండాలని పార్టీ ఎంపీలకు మల్లికార్జున ఖర్గే సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, ఓట్ల చోరీ ఆరోపణలపై నిరసనగా నవంబర్ 1న దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. 'సేవ్ ది ఓట్ సేవ్ ది కంట్రీ' పేరుతో జన మార్చ్, భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, వ్యాపారులు సహా ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఓటర్ల జాబితాల నుంచి పేర్లను తొలగిస్తున్నారు. నిబంధనలను, చట్టాలను ఉల్లంఘిస్తున్నారు. అక్రమాలపై ప్రశ్నలు లేవనెత్తిన వారిపై లాఠీలతో దాడులు చేశారు. దీనిని ఏ పరిస్థితుల్లోనూ ప్రజలు మౌనంగా సహించరు. నవంబర్ 1న దిల్లీకి పదండి. ఓటును, దేశాన్ని కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు పౌరులు ఉద్యమంలో భాగస్వాములు కావాలి. ఓటు మీది. పోరాటమూ మీదే' అంటూ రాంలీలా మైదాన్, దిల్లీ అని పోస్ట్‌లో రాసుకొచ్చారు. అలాగే గమనిక అని తమ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పిస్తున్న బీజేపీ, దాని మిత్రపక్షాలకు వ్యంగ్యంగా కృతజ్ఞతలు తెలిపారు. ర్యాలీకి ముందు మరో ఏడు రోజులపాటు ఇదే ఉత్సాహంతో ప్రచారం కొనసాగించాలని వ్యాఖ్యానించారు.

ఖర్గే వ్యాఖ్యలను ఖండించిన భాజపా

ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. బిహార్ తొలి ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సింగ్ జయంతి సందర్భంగా పట్నాలో ఏర్పాటు చేసిన సభలో ఖర్గే ప్రసంగిస్తూ.. 'సర్' ప్రక్రియలో అక్రమాలకు పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామన్నారు. అంతలోనే సభలో పాల్గొన్న ఓ వ్యక్తి.. 'తిరుగుబాటు జరగనంత వరకు మోదీ ఎక్కడికీ వెళ్లరు' అని గట్టిగా అరిచాడు. దీనికి స్పందనగా 'మోదీ నాన్న కూడా వెళ్లాల్సిందే' అంటూ ఖర్గే చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఖర్గే వ్యాఖ్యలను ఎన్డీయే నేతలు తీవ్రంగా ఖండించారు.

రేవంత్ రాహుల్‌కు ఏటీఎం కార్డులా పని చేస్తుండు

తెలంగాణ భవన్‌లో రేవంత్, రాహుల్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, అక్టోబర్ 25 (సింగిడి)

దేశమంతా తిరుగుతూ 'ఛాత్రోంకే గూంజ్' అని మాట్లాడుతున్న రాహుల్ గాంధీకి తెలంగాణ జాడ దొర్కుతలేదని.. ఆయనకు తెలంగాణలో అడుగుపెట్టే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇక్కడి ప్రజలకిచ్చిన హామీలపై సమాధానం చెప్పే బాధ్యత ఆయనపై ఉందని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి ఏటీఎం కార్డులా పని చేస్తున్నారని విమర్శించారు. మైనారిటీ సంక్షేమానికి రూ.4,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకుడు జిబ్రాన్ షరీఫ్ చేరికతో బీఆర్ఎస్‌కు మరింత బలం వచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి తెలంగాణ ఏటీఎంగా మారింది. 420 హామీలిచ్చి ప్రజలకు ముఖం చాటేశారు. వెయ్యి రోజులైనా హామీల అమలు ఏది? రాహుల్ గాంధీ అడ్రస్ లేకుండా పోయిండు. తమకు ముట్టే సొమ్ముల కోసమే రాహుల్ గాంధీ మౌనంగా ఉన్నడు. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే దమ్ము బీజేపీకి లేదు. రేవంత్ రెడ్డి పాలనలో వరుస స్కామ్‌లు.. ప్రశ్నిస్తే తిట్లు, అక్రమ కేసులతో బెదిరిస్తున్నారు. 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణను తిరిగి నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం



ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, కుంభకోణాలపై స్పందించకుండా మౌనం వహిస్తున్నారు.

టీ స్టాల్ దగ్గర కూసుండిచ్చిన హామీలు ఏమైనయ్?

ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో టీ స్టాల్ వద్ద కూర్చొని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన రాహుల్ గాంధీ, ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ హామీని ఎంతవరకు నెరవేర్చిందో చెప్పాలి. వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రావడం లేదు. మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, అందులో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ఆసరా పెన్షన్‌ను రూ.2,000 నుంచి రూ.4,000కు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని ఎందుకు నెరవేర్చడం లేదు? రైతులకు ఎకరానికి రూ.10,000కు బదులుగా రూ.15,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆ హామీని కూడా అమలు చేయలేక పోతోంది. ప్రజలు తమ సమస్యలను ప్రస్తావిస్తే సమాధానం చెప్పాల్సిన రేవంత్ రెడ్డి, విమర్శలకు తిట్లతో బదులిస్తున్నాడు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజల హక్కు కూడా.

రూ.1,000 కోట్ల డీల్‌పై వివరాలు వెల్లడించాల్సిందే

రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఒక్కొక్కటిగా వివాదాలు, అవినీతి ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వ పెద్దల కుటుంబ సభ్యులకు సంబంధించిన భూముల వ్యవహారాలు, వ్యాపార ఒప్పందాలపై పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సుమారు రూ.200 కోట్ల విలువ ఉంటుందని చెబుతున్న ఐదు ఎకరాల భూమిని కేవలం రూ.7 కోట్లకే తన తమ్ముడికి బహుమతిగా ఇచ్చేసిండు. అమెరికాలో నివసిస్తున్న మరో తమ్ముడికి సంబంధించినదిగా పేర్కొంటున్న రూ.1,000 కోట్ల డీల్‌పై సమగ్ర వివరాలు వెల్లడించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు హైదరాబాద్‌లో కరెంటు కోతలు, నీటి కొరత ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టేవి. ప్రతి ఇంట్లో ఇన్వర్టర్లు, ప్రతి అపార్ట్‌మెంట్‌లో జనరేటర్లు తప్పనిసరిగా ఉండే పరిస్థితులు ఉండేవి. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్, తాగునీరు సహా మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసింది. మతం పేరుతో రాజకీయాలు చేయకుండా, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పదేళ్లపాటు శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగించాం. హైదరాబాద్ నగరం గంగా-యమునా తెహజీబ్‌కు ప్రతీకగా నిలిచేలా మత సామరస్యాన్ని కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించింది. హైదరాబాద్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరును గుర్తించి బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారు. జిల్లాల్లోని అమాయక రైతులకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులను ప్రయోగించడం, అరెస్టులతో భయపెట్టడం వంటి రాజకీయ ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కావు. బీజేపీ పాలనలోనూ ఇలాంటి ధోరణులే కొనసాగుతున్నాయి.

అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన స్పీకర్



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 25 (సింగిడి): వికారాబాద్, జిల్లా మోమిన్ పేట మండలంలోని వెల్ చాల్ గ్రామంలో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగిన ప్రార్థన స్థలాన్ని శనివారం తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ పరిశీలించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల చర్చిలో అగ్నిప్రమాదం జరిగిందని గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామస్తులు స్పీకర్ కు తెలియజేశారు. చర్చి పునర్నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో సబ్ ప్లాన్ నిధులతో రోడ్లు వేయించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. గ్రామంలోని బోరుబావుల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25(సింగిడి): విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా వారి నివాసం వద్ద కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ కలిసి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా వారి నివాసం లో కలిశారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నింపాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం పనిచేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, పార్టీ నాయకత్వం సూచనలతో ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని నాయకులు తెలిపారు.

డంపింగ్ సమస్యపై రాజకీయ పోటీ కాదు...

ప్రజా ఉద్యమాలతో కలిసి రండి

డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి



జవహర్ నగర్, అక్టోబర్ 25(సింగిడి): జవహర్ నగర్ డంపింగ్ సమస్యపై రాజకీయ పోటీ కాదు అని ప్రజా ఉద్యమకారులతో కలిసి ముందుకు రావాలని జిల్లాలోని ఎంపీ ఎమ్మెల్యేలు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా మద్దతు తెలపడం హర్షనీయమని డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ఈ మేరకు షేక్షావలి మీడియాతో మాట్లాడుతూ రామ్మీచెత్త డంపింగ్ యార్డ్ ఎత్తివేత కోసం గత ఐదు నెలలుగా ప్రజా ఉద్యమం కొనసాగిస్తుండగా తాజాగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మేధ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చేస్తున్న ప్రకటనలు స్వాగతించారు. ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపని ప్రభుత్వం అఖిలపక్షంలో కొనసాగడం కంటే దాని నుంచి వైదొలిగి డంపింగ్ యార్డ్ తొలగింపునకు ఉమ్మడిగా పోరాడాలని డిమాండ్ చేశారు. జవహర్ నగర్లో నెలకొని ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి కలుగుతున్న నష్టాలపై జవహర్ నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ నుండి నేటి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ వరకు వివిధ ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు నిరంతరం పోరాటం చేస్తున్నాయని తెలిపారు. ఈ ఉద్యమానికి ప్రజల్లో పెరుగుతున్న మద్దతు నేపథ్యంలో ఎంపీ ఎమ్మెల్యేలు పోటాపోటీగా దీక్షలు సమావేశాలు చేయడం ప్రజల్లో ఆశలు రేకిస్తున్నాయన్నారు. డంపింగ్ యార్డ్ ను తొలగించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏం చేయడానికి అయినా బిజెపి సిద్ధమని ఎంపీ ఈటెల ప్రకటించిన నేపథ్యంలో డంపింగ్ యార్డ్ కు సంబంధించిన కీలక పర్యావరణ అనుమతుల ఉపసంహరణకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. ప్రజలకు స్పష్టమైన హామీలు ఇవ్వడంతో పాటు ఆచరణలో ఫలితాలు సాధించేందుకు ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సంయుక్తంగా ముందుకు రావాలన్నారు.

భక్తిశ్రద్ధలతో శబరిమల మహాపాదయాత్ర ప్రారంభం

కిష్టారెడ్డిపేట నుంచి శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు

పాదయాత్రను ప్రారంభించిన అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

యాత్ర బృందానికి రూ. 1,00,000 ఆర్థిక సహాయం అందజేత



అమీన్‌పూర్, అక్టోబర్ 25(సింగిడి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట దుర్గామాత దేవాలయం నుంచి కేరళలోని పవిత్ర పుణ్యక్షేత్రం శబరిమల వరకు చేపట్టిన 'బి. హెచ్. ఇ.ఎల్. టెంపుల్ శ్రీ శబరిమల 3వ మహా పాదయాత్ర' శనివారం ఉదయం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాముల మహాపాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేపట్టిన భక్తుల బృందానికి తన వంతు సహాయంగా నందారం నరసింహ గౌడ్ రూ. 1,00,000 (లక్ష రూపాయల) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇక్కడి నుంచి కాలినడకన శబరిమల వరకు వెళ్లడం సాధారణమైన విషయం కాదని అన్నారు. సుమారు 40 రోజులకు పైగా ఎండనక, వాననక, రాత్రనక పగలనక కఠిన నియమాలతో కాలినడకన సాగించే ఈ పాదయాత్ర కేవలం ఆ మణికంఠుడి దివ్య ఆశీస్సులతోనే విజయవంతంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్వాములందరి యాత్ర నిరాటంకంగా కొనసాగి, క్షేమంగా శబరిమల చేరి అయ్యప్ప దర్శనం చేసుకోవాలని, లోక కల్యాణం కోసం భక్తులు చేస్తున్న ఈ సంకల్పం నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములతో పాటు పలువురు నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.



ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 25(సింగిడి): జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను శనివారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లైఓవర్ రోడ్డు పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన అధికారులకు సూచించారు. ఫ్లైఓవర్ రోడ్డు పనులు పూర్తయితే ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పనులను త్వరగా పూర్తి చేయాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. ఫ్లైఓవర్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సహకరించి ఆస్తులు కోల్పోయిన వారికి వారం రోజుల్లోగా నష్టపరిహారం చెల్లించేందుకు తగు చర్యలు తీసుకున్నట్లు శాసనసభ సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ర సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మచ్చ వేణుగోపాల్ రెడ్డి అవినీతి బాగోతం



సిద్ధిపేట బ్యూరో, అక్టోబర్ 25(సింగిడి): బిఆరెస్ పార్టీ అధికారంలో ఉందని సిద్ధిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజిత భర్త బిఆరెస్ నాయకుడు మచ్చ వేణుగోపాల్ రెడ్డి సిద్ధిపేట మార్కెట్ యార్డులో ఎలాంటి అవుట్ సోర్సింగ్ నియామకాలు చేపట్టకుండా నియామకాలు చేపట్టినట్లు వారి జీతాలకు ప్రభుత్వం నుంచి కోట్లల్లో రూపాయల్లో అవినీతి దందాకు పాల్పడ్డారని మోసానికి మారుపేరు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. సిద్ధిపేటలో శనివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలుగా సిద్ధిపేట మునిసిపల్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి జక్కుల అనున్య పేరుతో బ్రిగేడ్ ఏజెన్సీస్ ని బిఆరెస్ నాయకుడు మచ్చ వేణుగోపాల్ రెడ్డి ఏర్పాటు చేశారని అన్నారు. మార్కెట్ యార్డులో మచ్చ విజిత మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేసిన సమయంలో ఉద్యోగుల నియమాకం కోసం బ్రిగేడ్ ఏజెన్సీ పేరున పలు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేశారని అన్నారు. ఆ సమయంలో ఎలాంటి నియామకాలు చేపట్టలేదని నియామకం చేపట్టినట్లు చెప్పి ప్రతి నెల 2 లక్షలు రూపాయలు ప్రభుత్వం నుంచి ఏజెన్సీ పేరుతో తీసుకున్నారని అన్నారు. ఆయన భార్య విజిత పదవి కాలం అయిపోయినా ఇప్పటి వాకు అలాగే వసూలు చేస్తున్నారని ఏజెన్సీ ముసుగులో మచ్చ వేణుగోపాల్ రెడ్డి వసూళ్ల దందా జోరుగా చేస్తున్నారని అన్నారు. తెర వెనుక ఉండి 5 సంవత్సరాలుగా మచ్చ వేణుగోపాల్ రెడ్డి ఏజెన్సీ పేరుతో మునిసిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అనున్య ప్రభుత్వ సొమ్ము కాజేస్తు గజదొంగలుగా మారారని అన్నారు. ఎలాంటి నియామకాలు చేపట్టకుండానే మార్కెటింగ్ శాఖ అధికారులు డబ్బులు ఎలా చెల్లిస్తున్నారని అన్నారు. అన్నీ ఆధారాలు ఉన్నాయని వెంటనే అధికారులు విచారణ చేపట్టాలని అన్నారు. ఈ విషయాన్ని మంత్రులు గడ్డం వివేక్ , పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక మోసానికి పాల్పడిన మచ్చ వేణుగోపాల్ రెడ్డిపై ఏజెన్సీ నిర్వాహకులపై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని అన్నారు. మల్లీ మోసం చేసేందుకు లైసెన్స్ రెన్యువల్ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. లైసెన్స్ రద్దు చేసి కాజేసిన కోట్ల డబ్బులను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాదారి మధు, అర్షద్ హుస్సేన్, గయాజుద్దీన్, విజయ్, డానియల్ నజ్జు, బాబా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలి

ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25(సింగిడి): ఎల్‌నీనోపై ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో విద్యార్థులకు ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా ఎలా ఒడిసి పట్టుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం వచ్చే సంవత్సరం వం-కు ఉంటుంది. రాబోయే రోజుల్లో తీవ్ర నీటి కరువు సమస్య ఉండటం వలన ప్రతి ఒక్కరూ నీటిని, విద్యుత్ ను ఆదా చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ విషయమై రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని కోరారు.

వికారాబాద్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

రెండు వేల కోట్లు విడుదల చేయాలి

రుణాలు మాఫీ చెయ్యాలి తెలంగాణ రైతు సంఘం డిమాండ్



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 25(సింగిడి): వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం పరిధిలోని చించల్ పేట, చిదిగిద్ద, అత్తాపూర్ గ్రామాల్లో రైతు సంఘం జిల్లా బృందం శనివారం పర్యటన చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ ఎలినో ప్రభావంతో రైతులు వేసిన పంటలు పత్తి, వరి, కంది, క్యాబెటు బీట్రూట్ క్యాబేజి టమాట, వంకాయ, కూరగాయలు, పూల తోటలు ఎల్ నినో ప్రభావంతో ఎండు ముఖం పట్టాయని అన్నారు. అదేవిధంగా బోరుబావుల్లో భూగర్భజలాలు లేక విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు పూర్తిగా ఎండి పొతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ జిల్లాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు కరువు జిల్లా గా ప్రకటించి జిల్లాకు రెండువేల కోట్ల రూపాయలను కేటాయించి రైతులను ఆదుకోవాలి. రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామలలో పర్యటించి కరువు తీవ్రతను తెలుసుకొని రైతుల పంటలకు పత్తి, వరి, కంది పంటల ఇతర పంటలకు ఎకరాకు 50వేల చొప్పున, కూరగాయలకు పూల తోటలకు ఎకరాకు 2లక్షల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. అదేవిధంగా బ్యాంకు రుణాలు రెండు లక్షల వరకు మాఫీ చెయ్యాలని కోరారు. సీఎం, స్పీకర్, జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఈ తరుణంలో వారు ప్రత్యేక చొరవతీసుకుని కరువు జిల్లాగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇందురూపాటి గోపాల్ రెడ్డి, నాయకులు తేజ బాయ్, శ్రీనివాస్, రైతులు అశోక్, సత్యమ్మ, రాములు, దుర్గయ్య, మల్లయ్య, మెయినుదీన్, వెంకటయ్య, దుర్గయ్య, అంతయ్య, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో ర్యాంకు సాధించిన మన్నే లహరికకు ఘన సన్మానం

- ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయం



సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 25(సింగిడి): మునిపల్లి మండలం పెద్దలోడి గ్రామానికి చెందిన మన్నే లహరిక నీట్‌లో ర్యాంకు సాధించి, వికారాబాద్‌లోని మహావీర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పెద్దచెల్‌మెడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మునిపల్లి మండల విద్యాధికారి భీమ్‌సింగ్ పాల్గొని లహరికను అభినందించారు. పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సంతోషికుమారి చేతుల మీదుగా లహరికకు మెమెంటో, శాలువా అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భీమ్‌సింగ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. లహరిక భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. తాను చదువుకున్న పాఠశాలను, తన మూలాలను ఎప్పటికీ మరువకుండా సమాజ సేవకు అంకితం కావాలని సూచించారు. లహరిక తల్లిదండ్రులు వినోద్‌రావు, సావిత్రి తమ కుమార్తెకు లభించిన గౌరవంపై సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి నీట్‌లో ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. లహరికను ఆదర్శంగా తీసుకుని మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో లహరిక మంచి వైద్యురాలిగా గుర్తింపు పొందాలని కోరారు. అనంతరం పెద్దలోడి పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ ఉపసర్పంచ్ మన్నే ప్రేమానందంను కూడా మండల విద్యాధికారి భీమ్‌సింగ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమలింగం, కృష్ణకుమారి, సూరజ్, అమరమ్మ, రవీందర్, విజయ్ భాస్కర్, అజయ్‌కుమార్, కిష్టయ్య, సీఆర్‌పీ విట్టల్, శ్రీలత, అఖిల, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ సైంటిస్ట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రశాంత వాతావరణంలో ముగిసిన కంప్యూటర్ ఆధారిత పరీక్ష

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పాండు



సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25(సింగిడి): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-I) పోస్టుల భర్తీకి నిర్వహించిన కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ శనివారం ప్రశాంతంగా ముగిసింది. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పాండు తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించిన ఆయన.. అభ్యర్థుల హాజరు, బయోమెట్రిక్ నమోదు, సీసీ కెమెరాల పనితీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అవకతవకలకు తావులేకుండా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించే విధానాన్ని పరిశీలించారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా హాల్లోకి అనుమతించకుండా తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. అభ్యర్థులకు తాగునీరు, ప్రథమ చికిత్స వంటి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. టీజీపీఎస్సీ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ పరీక్షను సజావుగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. పరీక్ష పూర్తయ్యే వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ పరీక్షను ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించగా, మొత్తం 150 మంది అభ్యర్థులకు గాను 89 మంది హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

పెండింగ్ సీఎంఆర్ బకాయిలను గడువులోగా చెల్లించండి

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం
- జిల్లాలోని రైస్‌మిల్లర్లతో సమావేశం



మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 25(సింగిడి): జిల్లాలోని పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ ఇతర బకాయిలను గడువులోగా చెల్లించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విజయేందర్ రెడ్డి అధ్యక్షతన పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీమతి ఎల్. సుగుణ భాయ్ ,జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి,ల ఆధ్వర్యంలో జిల్లాలోని రైస్ మిల్లర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మేధ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గత సీజన్లకు సంబంధించిన పెండింగ్లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలు ఇతర బకాయిలను నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో క్లియర్ చేయాలని జిల్లాలోని రైస్ మిల్లర్స్ ను ఆదేశించారు. ఈ ప్రక్రియ 48 రోజుల్లో 100% పూర్తి చేయాలని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా మిల్లర్లు బకాయిలు పూర్తిగా చెల్లించని పక్షంలో సంబంధిత డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం కింద చర్యలు చేపట్టడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

కీసర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద హెచ్ఎండిఏ కాంటాక్ట్ కార్మికుల

సమక్షంలో మహా ధర్నా వాల్ పోస్టర్ విడుదల



కీసర అక్టోబర్ 25(సింగిడి): కీసర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద హెచ్ఎండిఏ కాంటాక్ట్ కార్మికుల సమక్షంలో మహా ధర్నా వాల్ పోస్టర్ను విడుదల చేశారు. దీనిలో భాగంగా అక్టోబర్ 25, 26వ తేదీల్లో మల్టిపుల్ మహాధర్నాను జయప్రదం చేయండి. సిఐటియు, సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక చట్టాలు హక్కుల పరిరక్షణ కోసం వివిధ రంగాల కార్మికులతో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద హైదరాబాదు నందు అక్టోబర్ 25, 26 తేదీలలో మల్టిపుల్ మహా ధర్నాను జయప్రదం చేయాలని కీసర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద హెచ్ఎండిఏ కాంటాక్ట్ కార్మికుల సమక్షంలో మహా ధర్నా వాల్ పోస్టర్ను విడుదల చేయడం జరిగిందని సిఐటియు కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను, చట్టాలను కాలరాస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలి. కార్మికుల వ్యక్తిగత బ్యాంకు అకౌంట్లో ఒకటవ తేదీన జీతాలు వెయ్యాలి. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి. కార్మికులందరికీ వారాంతపు సెలవులు అమలు చేయాలి. కార్మికులందరికీ తొమ్మిది రకాల సేఫ్టీ కిట్స్ అందజేయాలి. అర్బన్ ఫారెస్ట్రీ ,,పార్కులు, ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. కాంట్రాక్ట్ కాల పరిమితి ముగిసిన కార్మికులను ఎట్టి పరిస్థితుల్లో మార్చకూడదు కార్మికులందరినీ యధావిధిగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రింగురోడ్డు షామీర్పేట్, కీసర, ఘట్కేసర్ పరిసర ప్రాంత హెచ్ఎండిఏ ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

సంగారెడ్డి జిల్లాలో స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లకు 25 నుండి శిక్షణ శిబిరాలు

శిక్షణ ప్రోగ్రాం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 25(సింగిడి): సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లకు రాష్ట్రస్థాయి శిక్షణాధికారులచే ఈనెల 25 నుండి బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి వి. మాధవరెడ్డి తెలిపారు. మొదటి విడత శిక్షణ శిబిరం అక్టోబర్ 25 నుంచి 31 వరకు, రెండవ విడత శిక్షణ శిబిరం నవంబర్ 1 నుంచి 7 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి, రెండవ విడతలలో వివిధ జిల్లాలక

ఎడిటోరియల్

Editorial

భరతమాత నుదుటి సుందరమైన బొట్టు కాశ్మీరం

(26 అక్టోబర్ : "జమ్ము-కశ్మీర్ విలీన దినోత్సవం" సందర్భంగా)

అక్టోబర్ 26, 1947న నాటి జమ్ము-కశ్మీర్ రాచరిక రాజ్య పాలకుడైన మహారాజ హరి సింగ్ భారత ప్రభుత్వంతో "ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఆక్సెషన్ (విలీన సాధన/ప్రవేశ పత్రం)"పై సంతకం చేయడంతో జమ్ము-కశ్మీర్ ప్రాంతం చట్టబద్ధంగా భారతదేశంలో అంతర్భాగంగా విలీనం కావడం జరిగింది. 2020 నుంచి ప్రతి ఏట 26 అక్టోబర్‌న ప్రభుత్వం అధికారిక సెలవు దినం ప్రకటించింది. 79వ జె అండ్ కె విలీన దినోత్సవాన్నిల పర్వదినంగా భావిస్తూ ర్యాలీలు, బాణాసంచా పేల్చడం, జాతీయ గీతాలాపన చేయడం లాంటి వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. కాశ్మీరీ వేర్పాటువాదులు, పాకిస్థానీ సానుభూతి పరులు ఈ రోజన విలీన దినానికి బదులుగా "బ్లాక్ డే" పాటించడం కూడా అక్కడక్కడ కొనసాగుతోంది.

దేశ స్వాతంత్ర్య సంబురాలు – దేశ విభజన గాయాలు:

భారత్‌కు స్వాతంత్ర్యం ఇస్తూనే వలస పాలకులు అఖండ భారత్‌ను మతపరమైన ప్రాకిపదికగా రెండు దేశాలుగా విభజించడం, ముస్లిమ్‌లు పాకిస్థాన్ వైపు, హిందువులు భారత్ వైపు వలసలు వెళ్లడం, అల్లర్లు/హత్యలు/దోపిడీలు లాంటి హృదయవిదారక ఘటనలు మిగిలేచిన విభజన గాయాలు నేటికీ ఇంకా మాసిపోలేదు. నాటి పరిస్థితుల్లో భారతదేశవ్యాప్తంగా 570కి పైగా ప్రిన్స్‌లీ స్టేట్స్ లేదా రాచరిక రాజ్యాలు ఉండగా వాటిని భారత్ లేదా పాకిస్థాన్‌లో విలీనం కావాలని సూచించారు. 15 ఆగష్టు 1947న 560కి పైగా రాచరిక పాలన ప్రాంతాలు భారత్‌లో విలీనం కావడానికి అంగీకరించగా జమ్ము-కశ్మీర్, హైదరాబాదు, జూనఘడ్ ప్రాంత రాజ్యాలు మాత్రం విలీనాన్ని వ్యతిరేకించాయి. నాటి జమ్ము-కశ్మీర్ రాజు మహారాజ హరి సింగ్ భారత్‌లో విలీనానికి ఇష్టపడక, పాకిస్థాన్‌తో సాధారణ సంబంధాలను కొనసాగిస్తూ స్వతంత్ర రాచరిక రాజ్యంగా ఉంటామని తెలిపారు.

పాకిస్థానీ విఫల దాడులు – భారత్ ధీటైన సమాధానాలు:

అక్టోబర్ 1947లో పాకిస్థానీ గిరిజన పాస్తూన్ వర్గ దళంతో పాటు పాక్ సైన్యం కూడా కాశ్మీర్‌ను ఆక్రమించుకోవాలనే నెపంతో పాకిస్థాన్ ఏకపక్షంగా దూకుడు పెంచి "ఆపరేషన్ గుల్మార్గ్" దండయాత్ర ప్రయత్నాలు ప్రారంభించి మహారాజను లొంగదీసుకోవాలని శ్రీనగర్ వైపు దళంగా కదిలారు. ఈ దుర్మార్గపు దండయాత్రలో ఉత్తర కశ్మీర్ బారముల్లా ప్రాంతంలో 11,000లకు పైగా సాధారణ ప్రజలు హత్యలు చేయబడ్డారు. శాంతి భద్రతలు చేయి దాటడంతో మహారాజ హరి సింగ్ భయంతో తమను కావాడాలని భారత్‌ను కోరడం, భారత్‌లో విలీనం అయితేనే కాపాడుతామని భారత ప్రభుత్వం తెలుపడం, 26 అక్టోబర్ 1947న "ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఏక్సెషన్ లేదా విలీన/ప్రవేశ సాధన పత్రం" పత్రంపై సంతకం చేయడంతో పాకిస్థానీ దండయాత్ర దళాన్ని భారత సైన్యం నిలువరించి జమ్ము-కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసుకుంది. ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఏక్సెషన్ తమకు సమ్మతం కాదని, కశ్మీర్ మా భూభాగమని నాటి నుంచి నేటి వరకు పాకిస్థాన్ పోరాటాలు, యుద్ధాలు, ఉగ్రవాద దాడులు, అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావనలు చేస్తూనే ఉన్నది. ఈ విషయం 1948లో ఐరాస వేదికకు చేరగా, 01 జనవరి 1949న కాల్పుల విరమణతో పాటు వాస్తవాదీన రేఖ (ఎల్ ఓ సి) విషయంలో అంగీకారం కుదరడం, గిల్జిట్/బలూచిస్థాన్ ప్రాంతాలు పాకిస్థాన్ వైపు, ఇతర ప్రాంతాలు భారత్ వైపు విభజించబడ్డాయి.

ఆర్టికిల్ 370 రద్దుతో ప్రశాంత కాశ్మీరం:

నాటి నుంచి నేటి వరకు 1965, 1989, 19999 (కార్గిల్ వార్) లాంటి పలు సందర్భాల్లో పాకిస్థాన్ దూకుడుగా భారత్‌పై ఒత్తిడి లేదా పోరాటాలు చేయడం, ఉగ్రమూకల్ని ఉసిగొల్పడం, వేర్పాటువాదులకు వంత పలకడం, భారతాన్ని అస్థిరపరిచే విఫల కుతంత్రాలు చేయడం, ఓటమి చవిచూడడం కొనసాగుతూనే ఉన్నది. ఆగష్టు 05 ఆగష్టు 2019న జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికే సంబంధించిన ప్రత్యేకమైన 370, 35ఏ ఆర్టికిల్స్ రద్దు కావడంతో పాటు జె అండ్ కె కేంద్రపాలిత ప్రాంతంగా లేదా యూనియన్ టెరిటరీగా రూపాంతరం చెందడం మనకు తెలుసు. ఇప్పటికైనా బలమైన భారతదేశం ప్రదర్శించే ఓపికను బలహీనతగా భావించకుండా, పాకిస్థాన్ ప్రభుత్వం, వేర్పాటువాదులు, ఉగ్రమూకలు తోకలు ముడువాలని, లేదంటే మరో చావు దెబ్బ తినడానికి సిద్ధంగా ఉండాలని పౌర సమాజం సూచిస్తున్నది.

భరతమాత నుదిటి బొట్టు వలె అందమైన జె అండ్ కె ప్రాంతం శాంతియుత వాతావరణంలో ముందుకు సాగాలని కోరుకుందాం, జమ్ము-కశ్మీర్‌కు విలీన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

గృహ హింస నిరోధక చట్టం పై అవగాహన అవసరం

అక్టోబర్ 26.. గృహహింస నిరోధక చట్టం అమలు దినం...

భారత దేశంలో స్త్రీల పైన హింస రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా.. న్యాయ వ్యవస్థ బాధితులకు అండగా నిలబడుతున్నా.. హింసకు గురయ్యే వారి సంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గృహహింస చట్టం చాలా వరకు బాధితులకు న్యాయం చేకూరుస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసిన వాళ్ళను దండించడం కాకుండా బాధితులకు ఉపశమనం కల్పించే చట్టం. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా ప్రభుత్వం మహిళలకు (43/2005 చట్టం) రక్షణ చట్టానికి 2005లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 26 అక్టోబర్ 2006 నుండి అమల్లోకి వచ్చింది భార్యను వేధించే భర్తపైనే గృహహింస కేసు పెట్టడం కాదు, భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది.

ఒక వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే లేదా గాయపరిచే ప్రమాదానికి గురి చేసే ఎలాంటి చర్య అయినా గృహ



హింస కిందకే వస్తుంది. అవతలి వ్యక్తి శారీరక, మానసిక, ఆర్థిక, లైంగిక దాడుల్లో దేనికి గురి చేసినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఇలాంటి హింసకు గురవుతున్న వారు ముఖ్యంగా మహిళలకు చట్టం చాలా రక్షణ కల్పిస్తుంది. పురుషులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని చాలా మందికి తెలియనే తెలియదు.

గృహ హింస కి గురైన మహిళ స్థానిక మహిళా కోర్టు, మహిళా పోలీస్ స్టేషన్ లేదా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద తనపై జరిగిన హింస గురించి వివరిస్తూ కేసు ఫైల్ చేయవచ్చు. నిందితులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమే కాదు.. సివిల్ కేసు పెట్టే అవకాశం కూడా ఉంటుంది.

గృహ హింస బాధితులు కేసు ఫైల్ చేయగానే ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంక్వైరీ ప్రారంభిస్తారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి దగ్గర సమాచారం సేకరించి.. ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి సాక్షులను ప్రశ్నించి రిపోర్ట్ తయారు చేస్తారు. ఈ రిపోర్ట్ నే ఇన్సిడెంట్ రిపోర్ట్ అంటారు.

గృహ హింస బారిన పడిన మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం 2005లో గృహ హింస నిరోధక చట్టం తీసుకొచ్చింది. అంతేకాదు.. సెక్షన్ 498ఎ, 406,323,354 ల ప్రకారం గృహ హింస కేసులో నిందితులకు శిక్ష పడుతుంది. ఈ నిందితుల్లో ఆడవారు ఉంటే వారిపై కూడా ఈ చట్టం ద్వారా శిక్ష అమలు చేసే వీలుంటుంది.

కేవలం వివాహం అయిన మహిళలకే కాకుండా లివ్ ఇన్ రిలేషన్ షిప్ లో ఉండేవారికి కూడా గృహ హింస చట్టం రక్షణ కల్పిస్తోంది. పెళ్లయిన లేదా లివ్ ఇన్ రిలేషన్ షిప్ లో ఉన్న స్త్రీని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని హింసించడం కూడా గృహ హింస కిందకే వస్తుంది. ఈ చట్టం కింద ఎల్ జీబీటీ లకు కూడా రక్షణ ఉంటుంది.

గృహ హింస జరిగిందని నిర్ధారించేందుకు దాన్ని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి వాంగ్మూలం, డాక్యుమెంటరీ ప్రూఫ్, ఆడియో, వీడియో ప్రూఫ్ వంటివి సాక్ష్యాలుగా పనికొస్తాయి.

గృహ హింస చట్టం అనేది కేవలం వరకట్నం కోసమే కాకుండా ఎలాంటి సందర్భాల్లో అయినా.. ఎందుకోసమైన ఒక వ్యక్తి తన కుటుంబంలోని మరో వ్యక్తి ముఖ్యంగా స్త్రీలను హింసిస్తే వారికి వర్తించే చట్టం. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎలా హింసించినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఒక స్త్రీ వరకట్నం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ అది తీసుకురానప్పుడు హింసిస్తే దానికి 498ఎ కింద కేసు నమోదు చేస్తారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికంటే ముందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో గృహహింస చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అక్కడ ధరఖాస్తు చేసుకున్న కేసులు న్యాయస్థానం వరకు వెళ్లకుండా కౌన్సెలింగ్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులు ఉన్నాయి. 18 ఏళ్లు నిండని బాలికను ప్రేమ పేరుతో తీసుకుని వెళ్లి వివాహం చేసుకుంటే.. సెక్షన్ 366 ప్రకారం యువకునికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించవచ్చు. ఏ స్త్రీ అయినా భర్త బతికి ఉండగా మరో వ్యక్తిని వివాహం చేసుకోవడానికి వీల్లేదు. అలా వివాహం చేసుకుంటే నేరం. ముస్లిం మహిళల విషయంలో ఈ నిబంధన చెల్లదు. వివాహమైన ఏ మతానికి చెందిన మహిళ అయినా భర్తతో కాక మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోరాదు.

మగవారిపై కూడా గృహ హింస జరగొచ్చు. ఆలాంటప్పుడు వారు వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఎఫ్ ఐ ఆర్ కాపీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మెడికల్ డాక్యుమెంట్స్ వంటి ఆధారాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

చరిత్ర మరిచిన చరితార్థుడైన జర్నలిస్టు గణేశ్ శంకర్

అక్టోబర్ 26... గణేశ్ శంకర్ విద్యార్థి జయంతి



భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ఎన్నో త్యాగాలు చేశారు. అందులో కొందరు గుర్తింపు లేకుండా పోయారు. ఆలాంటి వారిని సందర్భం వచ్చినప్పుడల్లా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరితీసిన రెండు రోజుల తరువాత, మరొక అమర వీరుడు భారత దేశం కోసం తన ప్రాణాలను అర్పించాడు. 40ఏళ్ల వయసులో ఒక లక్ష్యం కోసం ప్రాణాలను పోగొట్టుకున్న అసలు సిసలైన దేశ భక్తుడు. అయితే దురదృష్ట వశాత్తూ చాలామంది ఆయనను, ఆయన త్యాగాన్ని మరచి పోయారు. ఆయన భగత్ సింగ్ లాంటి విప్లవ వీరులతో కలిసి పోరాడిన స్వాతంత్ర్య పోరాట యోధుడు, పాత్రికేయుడు, భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు, జాతీయోద్యమ కారుడు. అను వాదకుడు, ముఖ్యంగా హిందీ వార్తాపత్రిక "ప్రతాప్" వ్యవస్థాపక సంపాదకుడిగా సుపరిచితుడు. ఒక వార్తా పత్రిక వేదికగా,18 సంవత్సరాల పాటు బ్రిటిష్ వలస పాలనపై రాజీ లేని పోరు సల్పి పోరాడిన దమ్మున్న ఎడిటర్. విద్యార్థి ఆయనే గణేశ్ శంకర్ విద్యార్థి. అరుదైన వ్యక్తిత్వం కలిగిన గణేష్ శంకర్ తనకు తానే తన పేరు చివర "విద్యార్థి" (జ్ఞానాన్ని కోరేవాడు) అనే పదాన్ని చేర్చుకున్నాడు.

గణేశ్ శంకర్ విద్యార్థి (26 అక్టోబర్ 1890 -- 25 మార్చి 1931) ఫతేపూర్ జిల్లా హాథ్‌గావ్ అనే గ్రామంలో ఒక క్షత్రియ కుటుంబంలో జన్మించాడు. మంగోలి అనే గ్రామంలో ఒక మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే తండ్రి జయ నారాయణ్ శిక్షణలో ప్రాథమిక విద్యను అభ్యసించి తర్వాత మంగోలి, విదిశలలో హైస్కూలు విద్య చదివాడు. పేదరికం కారణంగా చదువు కొనసాగించ లేక గుమాస్తాగా, అధ్యాపకునిగా కాన్పూరులో పనిచేశాడు. ప్రజా జీవితం పట్ల, జర్నలిజం పట్ల ఆసక్తి కలిగివుండి జాతీయోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. విప్లవ భావాలను ప్రచారం చేస్తున్న కర్మయోగి, స్వరాజ్య అనే హిందీ ఉర్దూ పత్రికలకు ఆయన పంపిణీ దారుగా పనిచేస్తూ క్రమేపీ ఆ పత్రికలలో రచనలు చేయడం ప్రారంభించాడు. ఆ క్రమంలో "విద్యార్థి" అనే కలం పేరును పెట్టుకున్నాడు. ఆయన ప్రతిభ చూసి పండిట్ మహావీర్ ప్రసాద్ ద్వివేది 1911లో తన హిందీ సాహిత్య మాసపత్రిక "సరస్వతి"లో ఉప సంపాదకునిగా ఉద్యోగం ఇచ్చాడు. అయితే సాహిత్యం కంటే వర్తమాన విషయాలు, రాజకీయాలలో ఉన్న ఆసక్తితో హిందీ రాజకీయ వారపత్రిక "అభ్యుదయ"లో ఉప సంపాదకునిగా ఆయన చేరాడు. 1913లో కాన్పూరుకు తిరిగి వచ్చి పాత్రికేయుడిగా, స్వాతంత్ర్య సమర యోధుడిగా తన జీవితాన్ని మలుచు కున్నాడు. "ప్రతాప్" అనే విప్లవాత్మక వారపత్రికను స్థాపించి తను మరణించే వరకు 18 సంవత్సరాలపాటు నడిపాడు. ఆ పత్రిక అనతి కాలంలోనే అన్నిరకాల అణచివేతలు వ్యతిరేకంగా పోరాడే పత్రికగా గుర్తింపు పొందింది. ఆ పత్రిక ద్వారా గణేష్ శంకర్ రాయబరేలీ రైతుల పక్షాన, కాన్పూరు మిల్లు కార్మికుల పక్షాన నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు. ఫలితంగా పలుమార్లు న్యాయస్థానాలలో అభియోగాలను ఎదుర్కొని భారీ జరిమానాలను చెల్లించాడు. ఐదు సార్లు జైలుకు వెళ్ళి వచ్చాడు.

1916లో లక్నోలో మహాత్మా గాంధీని ఆయన తొలిసారి కలిసి జాతీయోద్యమంలో చేరాడు. 1917-18లలో హోమ్ రూల్ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కాన్పూర్ జౌళీ కార్మికుల మొదటి సమ్మెను ముందుకు నడిపించాడు. 1920లో ప్రతాప్ దినపత్రిక ఎడిషన్‌ను ఆరభించాడు. అదే ఏడాది రాయ్‌బరేలీ రైతాంగ పోరాటంలో అరెస్ట్ అయ్యి రెండేళ్ళు కఠిన కారాగారశిక్ష అనుభవించాడు. 1922లో విడుదలైన వెంటనే ఫతేగఢ్‌లో ఒక సభలో రాజ్య ద్రోహాన్ని ప్రేరేపించే విధంగా ప్రసంగించాడనే కారణంతో తిరిగి వెంటనే అరెస్టు చేశారు. ఫతేగఢ్‌లో జరిగిన ప్రావిన్షియల్ పొలిటికల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడిగా శంకర్‌కు దేశద్రోహ ప్రసంగానికి జైలు శిక్ష విధించ బడింది.

1924లో భగత్‌సింగ్ కు సన్నిహితుడై ఆయన భగత్‌సింగ్‌తో కలిసి పోరాడాడు. తరువాత చంద్రశేఖర్ అజాద్‌కు కూడా సన్నిహితుడయ్యాడు.

1925లో స్వరాజ్ పార్టీ తరఫున ప్రావెన్షియల్ శాసన సభలకు జరిగిన ఎన్నికలలో కాన్పూర్ నుండి శాసన సభ్యుడిగా ఎన్నికై 1929 వరకు కొనసాగాడు. 1929లో కాంగ్రెస్ పార్టీలో చేరాక తన సభ్యత్వానికి రాజీనామా చేశాడు. 1928లో మజ్దూర్ సభను స్థాపించి మరణించే వరకూ నాయకత్వం వహించాడు. 1929లో యునైటెడ్ ప్రావిన్స్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించ బడ్డాడు. ఆ ప్రాంతంలో సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. 1930లో గోరఖ్ పూర్, న్యూ ఢిల్లీలలో జరిగిన హిందీ సాహిత్య సమ్మేళనాలకు హాజరయ్యాడు. అదే సంవత్సరం తిరిగి అరెస్టయి జైలుకు వెళ్ళాడు. గాంధీ - ఇర్విన్ సంధి ప్రకారం 1931 మార్చి 9న విడుదలయ్యాడు.

కరాచీలో జరిగే కాంగ్రెస్ సమావేశాలకు హాజరు కావాలని తయార వుతుండగా అదే సమయంలో కాన్పూరులో మత ఘర్షణలు చెలరేగాయి. గణేశ్ శంకర్ విద్యార్థి అల్లరి మూకల మధ్య నిలబడి వారిని వారించి వేలాది మంది అమాయకుల ప్రాణాలను కాపాడాడు. వారిలో హిందువులు, ముస్లిములు కూడా ఉన్నారు. ఈ ప్రయత్నంలో ఆయనను ఒక అల్లరి మూక దారుణంగా పొడిచి చంపింది. అలా మత పరమైన ఘర్షణలు అడ్డుకునే క్రమంలో అమరుడు అయినాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494



ప్రకృతి ప్రసాదానికి కృతజ్ఞతగా, ఆరోగ్యానికి అంకితమైన ఉత్సవం

జాతీయ గుమ్మడికాయ దినోత్సవం

ప్రతి సంవత్సరం అక్టోబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే జాతీయ గుమ్మడికాయ దినోత్సవం ప్రకృతికి కృతజ్ఞత తెలియజేసే ఒక అర్థవంతమైన వేడుక. పంటల కాలాన్ని, రైతుల కృషిని, ప్రకృతి ప్రసాదాన్ని గుర్తించు కోవడమే కాకుండా, ఆరోగ్యపరమైన సత్ప్రయోజనాలను పునరుద్ఘాటించే ఉత్సవం ఇది. అమెరికా దేశంలో ప్రారంభమైన ఈ దినోత్సవం, నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. హాలోవీన్ పండుగకు ముందు రోజు జరుపుకునే ఈ దినం, శరదృతువులో పంటల పండుగ ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది.

గుమ్మడికాయ లేదా పుంప్కిన్ అనే ఈ పండు కుకుర్బిటేసి (జబఎబతీఎఝుఎమువ) కుటుంబానికి చెందినది. ఇది తొలుత అమెరికా ఖండంలో పండించబడినప్పటికీ, ప్రస్తుతం ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలో సాగు జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గుమ్మడికాయల ఉత్పత్తి సంవత్సరానికి సుమారు 2.8 కోట్ల టన్నులుగా నమోదవుతోంది. చైనా, భారతదేశం, రష్యా, అమెరికా, మెక్సికో దేశాలు ప్రధాన ఉత్పత్తిదారులు. అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రం ఒక్కటే దేశంలో సుమారు 90 శాతం గుమ్మడికాయల ఉత్పత్తి చేస్తుంది.

గుమ్మడికాయ రంగు, ఆకారం, పరిమాణంలో విభిన్నంగా లభిస్తుంది. నారింజ, పసుపు, పచ్చ, తెలుపు రంగుల్లో కనబడే ఈ పండు 90 శాతం నీటిని కలిగి ఉంటుంది. ఇందులో విటమిన్‌ూ, జ, జు, పొటాషియం, ఐరన్, ఫైబర్, బీటా కేరోటిన్ వంటి అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. బీటా కేరోటిన్ శరీరంలో విటమిన్‌ూగా మారి కంటి చూపును మేరుగు పరుస్తుంది. గుమ్మడికాయలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు హృదయ రోగాలను, మధుమేహాన్ని నివారించడంలో దోహద పడతాయి. తక్కువ క్యాలరీలు ఉండటంతో బరువు నియంత్రణకు కూడా ఇది మేలు చేస్తుంది. గుమ్మడికాయ గింజల్లో మగ్నీషియం, జింక్, ఐరన్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి మూత్రపిండాల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు తోడ్పడతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) నివేదికల ప్రకారం, రోజువారీ ఆహారంలో 100 గ్రాముల గుమ్మడికాయ చేర్చితే శరీరానికి అవసరమైన విటమిన్‌ూ లో సుమారు 245 శాతం అవసరం నెరవేరుతుందని తేలింది. గుమ్మడికాయ పంట వ్యవసాయపరంగా అత్యంత లాభదాయకమైనదిగా పరిగణించ బడుతుంది. ఇది తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని ఇస్తుంది. ఒక్క హెక్టారుకు సగటుగా 20 నుండి 25 టన్నుల దిగుబడి వస్తుంది. భారతదేశంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తృతంగా సాగు జరుగుతుంది. పంటకాలం శరదృతువు చివరి దశలో ఉండటంతో అక్టోబర్ చివర్లో దీన్ని కోతకు తెస్తారు. ఆ కాలంలో రైతులు తమ పంటను మార్కెట్లోకి తీసుకువచ్చి, సమాజంతో పంచుకుంటూ ఆనందిస్తారు. అమెరికా, కెనడా దేశాలలో గుమ్మడికాయ పంట కోత సీజన్‌లో పలు పండుగలు నిర్వహిస్తారు. అమెరికాలోని ఇల్లినాయిస్, ఒహియో రాష్ట్రాల్లో ప్రతి ఏడాది 'ూబఎజూఎఱఅ ఖీవర్ఱఝుశ్రీ" ఘనంగా జరుగుతుంది. 2016లో న్యూ హాంప్‌షైర్‌లో నిర్వహించిన ఫెస్టివల్‌లో ప్రపంచ రికార్డు సృష్టిస్తూ ఒకే వేదికపై 30,581 గుమ్మడికాయలు అలంకరించి ప్రదర్శించారు.

వేదపారంపర్యంలో దీన్ని "కూష్మాండ" అని పిలుస్తారు. ఇది దేవతార్చనలో, హోమాల్లో, యజ్ఞాల్లో బలిగా ఉపయోగిస్తారు. చెడు శక్తులను దూరం చేయడానికి 'బలి గుమ్మడికాయ'ను పగులగొట్టడం ఒక ఆచారం. దక్షిణ భారత రాష్ట్రాలలో గుమ్మడికాయ వంటలు, చట్నీలు, పాయసాలు సాధారణంగా ప్రతి ఇంటి వంటలో భాగమవుతాయి. ఆయుర్వేద గ్రంథాలలో కూష్మాండ రసాయనాన్ని శరీర వేడిని తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచే ఔషధంగా పేర్కొన్నారు.

గుమ్మడికాయ ప్రకృతి దయగా పుట్టిన పండుగ పండు. ఇది పంటల కాలాన్నీ, ఆరోగ్యాన్నీ, ఆనందాన్నీ కలిపే జీవన ప్రతీక. ప్రతి సంవత్సరం అక్టోబర్ 26 మనకు గుర్తు చేసే సందేశం ఒక్కటే --- ప్రకృతి ప్రసాదాన్ని గౌరవించు, రైతు కృషిని గుర్తించు, ఆరోగ్యకరమైన జీవనాన్ని అలవరుచుకో.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
...9440595494

అయోధ్య--కాశీ యాత్ర బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



- 45 వృద్ధ ఆర్యవైశ్య జంటలకు ఉచితంగా పుణ్యక్షేత్రాల దర్శనం

మానకొండూర్,అక్టోబర్25(సింగిడి): కరీంనగర్‌లోని గంప నారాయణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 45 ఆర్యవైశ్య వృద్ధ జంటలకు ఉచితంగా నిర్వహిస్తున్న అయోధ్య--కాశీ విశ్వేశ్వర యాత్రకు బయలుదేరిన రెండు బస్సులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ,మేయర్ తో కలిసి ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 45 వృద్ధ వైశ్య జంటలను ఉచితంగా అయోధ్య--కాశీ పుణ్యక్షేత్రాల యాత్రకు తీసుకువెళ్లడం అభినందనీయమన్నారు. వృద్ధులకు ఆధ్యాత్మిక యాత్రను అందుబాటులోకి తీసుకువచ్చి,వారి పుణ్యక్షేత్రాల సందర్శన ఆకాంక్షను నెరవేర్చేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా, పుణ్య కార్యక్రమాన్ని చేపట్టిన గంప నారాయణ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు గంప శ్రీనివాస్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్కల దాడిలో 60 గొర్రెలు మృతి

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సిద్దిపేట జిల్లా జేఏసీ



సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 25, (సింగిడి): దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటలో పిచ్చి కుక్కల దాడిలో ఎడ్లకడి యాదయ్యకు చెందిన సుమారు 60 గొర్రెలు, బూరు లింగవ్వకు చెందిన 30 గొర్రెలు మృతి చెందడం తీవ్ర విషాదకరమని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల పెంపకాన్నే ప్రధాన జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న యాదయ్య కుటుంబానికి ఈ ఘటనతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని, ఆ కుటుంబం జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జేఏసీ నాయకులు బాధిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్ దృష్టికి తీసుకెళ్లారు. గొర్రెల మృతి కారణంగా తీవ్రంగా నష్టపోయిన యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, సంబంధిత అధికారులు ఘటనపై విచారణ జరిపి నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గొర్రెలే జీవనాధారంగా ఉన్న పేద కుటుంబం ఒక్కసారిగా ఇలాంటి విపత్తును ఎదుర్కోవడం బాధాకరమని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు వీధి కుక్కల సమస్యపై తగిన నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జేఏసీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ బచావో--దేశ్ బచావో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్



జమ్మికుంట, అక్టోబర్ 25 (సింగిడి): ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ లక్ష్యంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న 'ఓట్ బచావో--దేశ్ బచావో' నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆదివారం కరీంనగర్‌లోని ఇందిరా (డీసీసీ) భవన్‌లో కార్యక్రమ ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు శరత్, ఎస్ఐఆర్ ఇన్‌చార్జి శ్రీశైలం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటు హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



కామారెడ్డి ప్రతినిధి ప్రతినిధి అక్టోబర్ 25(సింగిడి): సామాజిక న్యాయం, సమానత్వం, సామాజిక సమ్మిళిత త్వానికి తమిళనాడు ఎంతో ప్రాధాన్య తనిచ్చిందని లక్ష్మీకాంతరావు పేర్కొన్నారు. పెరియార్, కామరాజ్ నాడార్ వంటి మహనీయుల ఆశయాలు నేటికీ సమానత్వం కోసం పోరాడే వారికి స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.

ఓటు హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ ప్రక్రియలో పేదలు, మైనారిటీలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు సహా సామాన్య ప్రజల ఓటు హక్కులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో తన పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని, ఓటు హక్కుకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

గాంధేయ మార్గంలో ప్రజాస్వామ్య పరిరక్షణ

ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం గాంధేయ సత్యాగ్రహం, శాంతియుత ఉద్యమాల మార్గంలో ముందుకు సాగాలని లక్ష్మీకాంతరావు పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇంటింటికీ వెళ్లి ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు.

ప్రజల హక్కుల కోసం రాహుల్ గాంధీ పోరాటం

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్నారని లక్ష్మీకాంతరావు పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పించే సమ్మిళిత భారతదేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ నాయకుల హాజరు

ఈ విలేకరుల సమావేశంలో తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ఎం.ఎస్. కామరాజ్, విరుదునగర్ వెస్ట్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు వి. రాజమోహన్, విరుదునగర్ ఈస్ట్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఎం. కృష్ణమూర్తి, శివగంగ జిల్లా డీసీసీ అధ్యక్షుడు సెంచి కుమార్ గాంధీ, రామనాథపురం జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఇరంగూర్ పాండి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల కంటే పీఏలకే ఎక్కువ డిమాండ్!

- ఫోన్ చేస్తే స్పందన కరువు..
- ప్రజాప్రతినిధుల చుట్టూ వ్యక్తిగత సిబ్బంది పెత్తనం!
- కార్యకర్తల ఆవేదనపై ఎమ్మెల్యేలు దృష్టిపెట్టాలి..
- పీఏలకు శిక్షణ ఇవ్వాలి..
- అవసరమైతే మార్పులు చేయాలి



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 25 (సింగిడి): ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండాల్సిన వ్యక్తిగత సహాయకులు (పీఏలు) కొన్నిచోట్ల ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలను నేరుగా సంప్రదించలేని పరిస్థితుల్లో వారి వ్యక్తిగత సహాయకులకు ఫోన్ చేస్తే కనీస స్పందన కూడా ఉండటం లేదని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన సమయంలో ఎమ్మెల్యేలు స్పందించినప్పటికీ, వారి కార్యాలయాల ద్వారా సహాయం పొందాల్సిన సందర్భాల్లో మాత్రం నిరాశ ఎదురవుతోందని అంటున్నారు.

ఎమ్మెల్యేల చుట్టూ పీఏలదే హవా?

తెలంగాణ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల వ్యక్తిగత సహాయకుల వ్యవహారశైలిపై చర్చ జరుగుతోంది. ప్రజాప్రతినిధులను కలవాలన్నా, తమ సమస్యలను వివరించాలన్నా ముందుగా పీఏలను సంప్రదించాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే కొందరు పీఏలు ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, స్పందించినా సరైన సమాధానం ఇవ్వకపోవడం వంటి అంశాలు కార్యకర్తలకు ఇబ్బందిగా మారుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాల్సిన బాధ్యత కలిగిన కార్యాలయాల్లోనే ఇలాంటి పరిస్థితులు ఎదురైతే సామాన్య ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలనే ప్రశ్న తలెత్తుతోంది. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలని భావిస్తున్నప్పటికీ, వారి వద్దకు చేరుకునే మార్గంలోనే అడ్డంకులు ఏర్పడితే ప్రజాప్రతినిధులపై ఆశలు పెట్టుకున్న వారికి నిరాశ తప్పదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఇదేనా గుర్తింపు?

ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి రావడానికి, తమ నాయకుడు ఎమ్మెల్యేగా గెలవడానికి కార్యకర్తలు ఎంతో కష్టపడతారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేయడం, ప్రజలను సమీకరించడం, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడం వంటి పనుల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ ఉంటారు. అలాంటి కార్యకర్తలకు ఏదైనా వ్యక్తిగత సమస్య వచ్చినా, గ్రామానికి సంబంధించిన అవసరం ఎదురైనా, అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాల్సి వచ్చినా ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించడం సహజం. అయితే, ఫోన్ చేసినప్పుడు స్పందన లేకపోవడం, తిరిగి ఫోన్ చేస్తామని చెప్పి పట్టించుకోకపోవడం లేదా సరైన సమాచారం ఇవ్వక పోవడం వంటి అనుభవాలు ఎదురైతే కార్యకర్తల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉంది. ఎన్నికల సమయంలో కార్యకర్తల సేవలు అవసరం.. ఎన్నికల తర్వాత వారి సమస్యలు వినడానికి సమయం లేదా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

ఎమ్మెల్యేలు బిజీగా ఉంటే.. పీఏల బాధ్యత ఏమిటి?

ఎమ్మెల్యేలు శాసనసభ సమావేశాలు, నియోజకవర్గ పర్యటనలు, అధికారిక కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అనేక పనులతో బిజీగా ఉండటం సహజం. ప్రతి ఫోన్ కాల్‌కు వారు స్వయంగా స్పందించడం సాధ్యం కాకపోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన బాధ్యత వ్యక్తిగత సహాయకులపై ఉంటుంది. ఫోన్‌కు స్పందించలేని పరిస్థితి ఉంటే కనీసం తిరిగి ఫోన్ చేయడం, సమస్యను తెలుసుకోవడం, సంబంధిత అధికారికి సమాచారం అందించడం లేదా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం వంటి చర్యలు చేపట్టాలి. ప్రతి సమస్య వెంటనే పరిష్కారం కావడం సాధ్యం కాకపోయినా, సమస్యను విన్నామనే భరోసా కల్పించడం ముఖ్యం. కానీ పీఏలే ఎమ్మెల్యేల మాదిరిగా వ్యవహరిస్తూ, తమను సంప్రదించే వారితో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారనే విమర్శలు వస్తే అది సంబంధిత ఎమ్మెల్యే కార్యాలయ ప్రతిష్ఠపైనా ప్రభావం చూపుతుంది.

ఏ పార్టీ అయినా.. ప్రజలకు అందుబాటులో ఉండాలి!

ఈ సమస్యను ఒక పార్టీకి మాత్రమే పరిమితం చేయలేం. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధుల కార్యాలయాల పనితీరుపైనా ప్రజలు, కార్యకర్తలు ఆశలు పెట్టుకుంటారు. ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా ప్రజలకు అందుబాటులో ఉండటం, తనను నమ్ముకున్న కార్యకర్తల సమస్యలను వినడం ప్రజాప్రతినిధిగా ఆయన బాధ్యత. పీఏల పనితీరు కారణంగా ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య దూరం పెరిగితే చివరకు నష్టపోయేది పార్టీనే. చిన్న సమస్యను సకాలంలో పరిష్కరించకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అది భవిష్యత్తులో రాజకీయ ప్రభావాన్ని చూపే అవకాశం ఉంటుంది. అందువల్ల వ్యక్తిగత సహాయకుల పనితీరును ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

పీఏలకు శిక్షణ ఇవ్వాలి.. అవసరమైతే మార్పులు చేయాలి!

ప్రజాప్రతినిధుల వ్యక్తిగత సహాయకులు ప్రజలతో ఎలా మాట్లాడాలి? ఫోన్ కాల్స్‌కు ఎలా స్పందించాలి? సమస్యలను ఎలా నమోదు చేయాలి? ఎవరికి ఏ సమస్యను తెలియజేయాలి? అనే అంశాలపై ఎమ్మెల్యేలు తమ సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలి. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, కార్యకర్తల వినతులు, అత్యవసర సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఫోన్ కాల్స్‌కు స్పందించే విధానం, సమస్యల పరిష్కారంలో పురోగతి వంటి అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలి. శిక్షణ ఇచ్చినా పనితీరులో మార్పు రాకపోతే, ప్రజలకు అందుబాటులో ఉండే సమర్థులైన వ్యక్తులకు బాధ్యతలు అప్పగించడాన్ని ఎమ్మెల్యేలు పరిశీలించాలి. అవసరమైతే వ్యక్తిగత సహాయకులను మార్చి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే వారికి అవకాశం కల్పించాలి.

ప్రజలకు దూరమైతే రాజకీయంగా నష్టమే!

ఎమ్మెల్యే పదవి అనేది ప్రజలు ఇచ్చిన బాధ్యత. ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడంలో వ్యక్తిగత సిబ్బంది కూడా కీలక పాత్ర పోషిస్తారు. ఎమ్మెల్యేలు ఎంత ప్రజాదరణ కలిగి ఉన్నా, వారి కార్యాలయాల ద్వారా ప్రజలకు అందే సేవలు సరిగా లేకపోతే ఆ ప్రభావం నాయకుడి రాజకీయ ప్రతిష్ఠపై పడే అవకాశం ఉంది. కార్యకర్తలు కోరుకునేది ప్రత్యేక గౌరవం కాదు.. తమ సమస్యను వినే మనసు, ఫోన్‌కు స్పందించే బాధ్యత, అవసరమైనప్పుడు సరైన మార్గనిర్దేశం మాత్రమే. ఈ కనీస అంచనాలను కూడా అందుకోలేని పరిస్థితి ఉంటే ప్రజాప్రతినిధుల కార్యాలయాల పనితీరుపై సమీక్ష జరగాల్సిందే. ఎమ్మెల్యేలు తమ వ్యక్తిగత సహాయకుల పనితీరుపై దృష్టి పెట్టాలి. కార్యకర్తల ఆవేదనను అర్థం చేసుకోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండే కార్యాలయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. లేకపోతే ప్రజలకు, కార్యకర్తలకు, చివరకు పార్టీకే నష్టం జరిగే ప్రమాదం ఉంది. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఏర్పడిన రాజకీయ వ్యవస్థలో వ్యక్తిగత సిబ్బంది కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మెల్యేపైనా ఉంది.



రవీందర్ కామారెడ్డి జర్నలిస్ట్

సిఐడి అదుపులో... జమ్మికుంట, హుజూరాబాద్ మిల్లర్లు

ఎఫ్‌సిఐ బియ్యం సరఫరాలో గోల్‌మాల్

నలుగురు మిల్లర్లను సిఐడి కార్యాలయానికి తరలింపు



జమ్మికుంట, అక్టోబర్ 25 (సింగిడి): సీఎంఆర్ సరఫరాలో భారీ అక్రమాలకు పాల్పడ్డారని పక్కా సమాచారంతో రాష్ట్ర నేర పరిశోధన విభాగం సిఐడి అధికారులు జమ్మికుంట హుజూరాబాద్ పట్టణంలో మెరుపు దాడులు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట శివారులో గల లక్ష్మీస్థాయి ఇండస్ట్రీ యజమాని యాంసాని సంపత్, లక్ష్మీ వెంకటరమణ యజమానిఒ ల్లాల మల్లికార్జున్, రాధాకృష్ణ మిల్లుయజమాని లెంకలపల్లి మధు హుజూరాబాద్ పట్టణానికి చెందిన కల్లూరి కృష్ణమూర్తి లను సిఐడి పోలీసులు వారి ఇంటి వద్దకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఒక్కసారిగా సిఐడి అధికారులు అదుపులోకి తీసుకోవడంతో కుటుంబ సభ్యులతో పాటు జమ్మికుంట పట్టణంలోని ప్రజలు ఉలిక్కిపడ్డారు.

ఎఫ్‌సిఐ బియ్యం సరఫరాలలో గోల్‌మాల్

ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీఎంఆర్ కింద పౌరసరఫరాల శాఖకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అప్పగించాల్సి ఉండగా సదరు మిల్లుల యజమానులు దొడ్డు బియ్యాన్ని అప్పగించి అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని అభియోగాలు ఆరోపణలు ఉన్నాయి. పేద ప్రజలకు పంపిణీ చేయవలసిన నాణ్యమైన బియ్యం విషయంలో చేతివాటం ప్రదర్శించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టేలా వ్యవహరించడంపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పౌరసరఫరాల శాఖ కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతోపాటు డిఫాల్ట్ మిల్లర్లు, సీఎంఆర్ బియ్యం లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలనే ఉద్దేశంతో ఈ బాధ్యతలను సిఐడి కి అప్పగించగా వారు రంగంలోకి దిగి ఆరోపణలు ఉన్న వారిని అదుపులోకి తీసుకున్నారు.

15 రోజుల క్రితం ఐదు మిల్లులలో అధికారుల సోదాలు

జమ్మికుంట పట్టణంలోని ఐదు మిల్లులలో టాస్క్ ఫోర్స్ ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలను నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని మహేశ్వర ట్రేడింగ్ లో 1350 క్వింటాళ్ల వ్యత్యాసం ఉందని, అదేవిధంగా అన్నపూర్ణ ట్రేడింగ్లో 650 కింటాళ్ల వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లక్ష్మీ సాయి ,కారుణ్య రాజరాజేశ్వర మిల్లులలో అధికారులు సోదాలు నిర్వహించారు.ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలోని ప్రేమ్ సాయి రైస్ మిల్లులో పౌరసరఫరా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి మిల్లుకు 22 వేల 141 క్వింటాళ్ల సీఎంఆర్ఎఫ్ ధాన్యాన్ని కేటాయించారు. ఇందులో ప్రభుత్వానికి 14835 ఇవ్వవలసి ఉండగా కేవలం 17 21 కింటాలు మాత్రమే ఇచ్చారు. 6,31,71,106 రూపాయల ధాన్యం పక్కదారి పట్టినట్లు అధికారులు గుర్తించారు. పౌరసరఫరాల మేనేజర్ రజనీకాంత్ ఫిర్యాదు మేరకు మిల్లు యజమానులు చంద్రశేఖర్, సాయి కృష్ణ ల పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని ఎఫ్సీఐలో అధికారులు సోదాలు చేసిన మిల్లుల నుండి వచ్చిన ధాన్యం శాంపిల్స్‌ను సేకరించారు. ఎఫ్సీఐలో అధికారులు సేకరించిన బియ్యంలో అక్రమాలు ఉండడంతో ఆ అవినీతికి పాల్పడిన నలుగురు మిల్లర్లను ఆదివారం తెల్లవారుజామున సిఐడి అధికారులు అదుపులోకి తీసుకుని కరీంనగర్ కార్యాలయానికి తరలించారు. మిల్లర్లను సిఐడి అధికారులు అదుపులోకి తీసుకున్నారని వార్త జిల్లాలో సంచలనం సృష్టించడంతోపాటు మిల్లర్లలో తీవ్ర ఆందోళన ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిఫాల్ట్ మిల్లర్లతో పాటు సీఎంఆర్ బియ్యం విషయంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దృఢ నిశ్చయంతో ఉండడంతోపాటు అధికారుల పర్యవేక్షణ పై కూడా ప్రత్యేకంగా పెట్టింది.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌కు తరలిన వ్యాపారులు

ఆదివారం సిఐడి పోలీసులు అక్రమలకు పాల్పడ్డ వ్యాపారస్తులను కస్టడీలోకి తీసుకోవడంతో చాలామంది రైస్ మిల్లర్లు జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనానికి పరుగులు తీశారు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో అని వ్యాపారస్తులు ఆందోళన చెందుతూ దీనికి పరిష్కారం మార్గం చూపడం కోసం సమావేశం అయినట్లు సమాచారం.?

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవం..

ఆలయాల్లో అమరవీరుల ఆత్మశాంతికి ప్రత్యేక ప్రార్థనలు



జమ్మికుంట, అక్టోబర్ 25 (సింగడి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే పోలీసు సిబ్బందికి ఆయురారోగ్యాలు, ప్రజలందరికీ శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంతో పాటు సిరిసేడు చర్చి, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమం, పోలీసు సిబ్బంది శ్రేయస్సు, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయండి

ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూర్, అక్టోబర్25(సింగిడి): రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. మానకొండూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆదివారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చైర్మన్ గా రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ గా రేమిడి శ్రీనివాస్ రెడ్డితోపాటు నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతుల సంక్షేమం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీని సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా రైతు పక్షపాతిగా పనిచేశారని, ఆయన బాటలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పయనిస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి అయ్యాక తొలి సంతకం ఉచిత విద్యుత్ పై చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని కవ్వంపల్లి చెప్పారు. పంటల సాగు, మందుల కొనుగోళ్లకే పెట్టుబడి సరిపోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అంతేకాకుండా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నారని, ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, అలాగే 24 గంటల్లోనే కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బు రైతులకు జమ అవుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఏఎంసి చైర్మన్ గా రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ గా రేమిడి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు గా ఎర్రాల కవిత, తమ్మిశెట్టి రాజేశ్, రామినేని ర

ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం



- నవంబర్ 1న ఢిల్లీ సభకు కరీంనగర్ నుంచి భారీగా తరలిరండి
- కాంగ్రెస్ నాయకుల పిలుపు

కరీంనగర్, అక్టోబర్26(సింగిడి): ఓటు హక్కు పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు కరీంనగర్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సభ విజయవంతానికి కార్యాచరణ రూపొందించారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అధ్యక్షత వహించారు. ఏఐసీసీ పరిశీలకుడు కూన శ్రీశైలం గౌడ్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అక్రమాలపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటానికి ప్రజలు, కార్యకర్తలు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఢిల్లీలో జరిగే సభకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 100 మంది చొప్పున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సత్తు మల్లేశం, ఒడితెల ప్రణవ్, ఊట్కూరు నరేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆరేపల్లి మోహన్, పురుమళ్ల శ్రీనివాస్, రొంటాల సుహాసిని, ఆకుల నరసయ్య తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సార్ఎల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ నూతన కార్యాలయం ప్రారంభం

బ్యాంకు కాలనీలో సంస్థ ప్రారంభం

నిర్వాహకుడు పొన్నం సాత్విక్‌కు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు శుభాకాంక్షలు



కరీంనగర్, అక్టోబర్25(సింగిడి): నగరంలోని బ్యాంకు కాలనీలో డీమార్ట్ రహదారి మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సార్ఎల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు పొన్నం సత్యం కుమారుడు పొన్నం సాత్విక్ ఆధ్వర్యంలో ఈ సంస్థ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. కార్యాలయ ప్రారంభోత్సవానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర ఉప మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్నం సాత్విక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

నిస్వార్థ సేవకుడికి దక్కిన అరుదైన గౌరవం

ఐఎంఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా డాక్టర్ అంకం సుధాకర్



జమ్మికుంట, అక్టోబర్ 26 (సింగిడి) : జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యుడు, ఐఎంఏ హుజురాబాద్ జమ్మికుంట శాఖ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్‌కు ఐఎంఏ రాష్ట్ర పదవి వరించింది. ఐఎంఏ హుజురాబాద్ జమ్మికుంట శాఖ అధ్యక్షునిగా మన్ననలు అందుకున్న తర్వాత రాష్ట్ర ఐఎంఏ ప్రతినిధుల అభ్యర్థన మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పోటీలో నిలిచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ.. ఈ పదవితో తన బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. ఐఎంఏ కార్యకలాపాలను మరింత మెరుగుపరచడమే కాకుండా రాష్ట్రకార్యవర్గంతో అనుసంధానించడానికి ఒక వారధిగా పనిచేసే అవకాశం తనకు కలిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, సహచర డాక్టర్లు.. సుధాకర్‌ను అభినందించారు. తన విజయానికి సహకరించిన ఐఎంఏ ప్రతినిధులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఐఎంఏ శాఖ అధ్యక్షుడిగా గతంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డాక్టర్ సుధాకర్ చక్కటి పేరు గడించారు. వృత్తినే దైవంగా భావించి 24/7 అందుబాటులో ఉన్న జమ్మికుంట పట్టణ, మండల, పరిసర ప్రాంత ప్రజలకు నిత్యం సేవలందించే డాక్టర్ అంకం సుధాకర్‌కు ఐ ఎం ఏ రాష్ట్ర పదవి రావడం పట్ల స్థానికులు, పలువురు వర్షం వ్యక్తం చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ జమ్మికుంట శాఖ అధ్యక్షుడిగా చక్కటి సేవలు అందించిన సుధాకర్.. రాష్ట్ర వారు కార్యవర్గ సభ్యునిగా కూడా మరింత విస్తృతంగా సేవలందిస్తారని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి పథకం దోహదం

ఎల్వోసీ పత్రాలు అందజేసిన బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (సింగిడి): పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఎల్బి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్య సదుపాయం అందాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఎల్బీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వెనువెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్వోసీని మంజూరు చేయించి నిరుపేదల ఆరోగ్య రక్షకులుగా నిలిచారని అన్నారు. అర్హులైన ప్రతీ పేదవారు మెరుగైన వైద్యం కోసం ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎల్వో సి లబ్ధిదారుల వివరాలలో 125 – గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన మహేందర్ చౌహాన్, తండ్రి జై గోవింద్ కు 1,50,000. 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన ఎల్.ఇందిరా తండ్రి సత్యనారాయణ రెండు లక్షలు, సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ కు చెందిన టి.రామచంద్ర రావు, తండ్రి సత్యనారాయణ 3.5 లక్షలు మంజూరైనట్లు అందుకు సంబంధించిన పత్రాలు అందజేశారు.సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట్ కు చెందిన తల్లారి శిరీష భర్త తల్లారి మల్లేష్ కు 2.5 లక్షలు మంజూరు కావడంతో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు నేతలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఆగం రాజు, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, ప్రవీణ్, సాంబశివరెడ్డి, ప్రవీణ్, శివా నాయక్, సమ్మయ్య యాదవ్, విజయ్ పాల్గొన్నారు.

రజకులను ఐక్యం చేయడమే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ముఖ్య ఉద్దేశం

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్

దుబ్బాక మండల అధ్యక్షుడిగా కంచర్ల సత్యనారాయణ నియామకం



సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 25, (సింగిడి): రజకులను ఐక్యం చేయడమే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ అన్నారు. ఆదివారం దుబ్బాక మండలంలో రజక కమ్యూనిటీ భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నూతన కమిటీ ఏక గ్రీవంగా ఎన్నిక చేశారు. మండల అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణ (దుబ్బాక), మండల గౌరవ అధ్యక్షులు తొగుట బాలరాజు (దుంపలపల్లి), ఉపాధ్యక్షులు కొరిపాక బాబు (గంభీర్ పూర్), కంచర్ల శివకుమార్ (దుబ్బాక), సుద్దాల రాజు (పోతారాం), మండల ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి నర్సింలు (అప్పనపల్లి), మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ (చెల్లాపూర్), మండల సహాయక కార్యదర్శి కారంకంటి రాజు (దుబ్బాక), మండల కోశాధికారి కొరిపాక బాబు (గంభీర్ పూర్), మండల యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల బాబు (లచ్చపేట) ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో రజకులు చాలా వెనుకబడి ఉన్నారని అన్నారు. తరాలు మారిన రజకుల తల రాతలు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన రజక జాతీ ఏకం కావాలని అన్నారు. జాతి ఏకంతోపాటు భవిష్యత్తులో అన్ని రంగాలలో ముందుకు సాగాలని కోరారు. నవంబర్ లో జరిగే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మహా సభను విజయ వంతం చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సత్య స్వామి, జిల్లా మీడియా కన్వీనర్ జూపల్లి నర్సింలు, రూరల్ మండలం ఉపాధ్యక్షుడు భూంపల్లి మహేష్, మరియు మండల గ్రామ రజక నాయకులు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం

నవంబర్ 5న కరీంనగర్‌లో బిజేపీ భారీ ర్యాలీ ప్రజలు, యువత పాల్గొనాలి

బిజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు



కరీంనగర్, అక్టోబర్25(సింగిడి): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై కాంగ్రెస్ అనవసర వివాదం సృష్టిస్తోందని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు విమర్శించారు. ఆదివారం కొత్తపల్లి మండలంలో నిర్వహించిన పోలింగ్ కేంద్రాల సమావేశంలో పాల్గొన్న ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మనసులో మాట' కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ ఓట్లు, మరణించిన వారి పేర్లను తొలగించి, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియపై కాంగ్రెస్ అనవసర ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. నకిలీ ఓట్ల తొలగింపును కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు.కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నవంబర్ 5న కరీంనగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రవీణ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ హాజరవుతారని వెల్లడించారు. యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, శక్తి కేంద్ర ఇన్‌చార్జి వేముల అనిల్‌కుమార్, బూత్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ నునుగొండ మానస ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ఎస్ఆర్ఎల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రారంభం

మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభోత్సవం



కరీంనగర్, అక్టోబర్25(సింగిడి): కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల ఎదురుగా, డీమార్ట్ మార్గంలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ యజమాని పొన్నం సాత్విక్‌కు అభినందనలు తెలిపి, శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సూడా చైర్మన్ కోమిటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

శబరిమల మహా పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- క్రమశిక్షణ, సన్మార్గానికి అయ్యప్ప దీక్ష ప్రతీక
- భక్తులందరికీ ఆ స్వామి అనుగ్రహం కలగాలి: ఎమ్మెల్యే
- జీహెచ్ఈఎల్ ఆలయంలో ఘనంగా పాదయాత్ర ప్రారంభోత్సవం



రామచంద్రపురం, అక్టోబర్ 25 (సింగిడి): నిష్ఠతో కూడిన అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులలో ఆధ్యాత్మిక చింతనతో పాటు క్రమశిక్షణ, సన్మార్గాన్ని పెంపొందిస్తుందని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీహెచ్ఈఎల్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం నుంచి కేరళలోని శబరిమల శ్రీ ధర్మశాస్త్ర సన్నిధానం వరకు భక్తులు చేపట్టిన మహా పాదయాత్రను ఆదివారం ఉదయం ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అమీన్‌పూర్ డివిజన్ కి చెందిన శ్రీనివాస్ రెడ్డి, తెల్లాపూర్ డివిజన్ కి చెందిన శ్రీకాంత్ రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో ఈ మహా పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాదయాత్ర చేపట్టిన స్వాములకు శాలువాలు కప్పి, యాత్ర దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని, సమభావ భావనను చాటే విశిష్టమైన దీక్ష అయ్యప్ప దీక్ష అని కొనియాడారు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా అందరూ ఒక్కటే అన్న భావనను ఈ దీక్ష నేర్పుతుందన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవన విధానంలో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మనిగ్రహం అలవర్చుకోవడానికి అయ్యప్ప మాలధారణ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎండనక, వాననక కఠోర నియమాలతో వేల కిలోమీటర్ల మేర శబరిమలకు కాలినడకన సాగే ఈ మహా పాదయాత్ర భక్తులలో అచంచలమైన విశ్వాసాన్ని, ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని అన్నారు. స్వామివారి దీక్షాపరులందరూ ఎలాంటి ఆటంకాలు లేకుండా సురక్షితంగా యాత్రను పూర్తి చేసుకుని, శ్రీ మణికంఠుడి దివ్య కృపాకటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు. అలాగే పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, పాదయాత్రలో పాల్గొన్న స్వాములు నియోజకవర్గ క్షేమం కోసం కూడా ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొలను బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాది కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వెంకట్ రెడ్డి,గురుస్వాములు, తుమ్మల వెంకటేశ్వర్లు రెడ్డి, అయ్యప్ప భక్తులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని పాదయాత్రకు సాగనంపారు. 'స్వామియే శరణం అయ్యప్ప' నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది.

హైదరాబాద్ ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త

- ప్రయాణికులకు ఆర్టీసీ ధమాకా ఆఫర్
- సరికొత్త పథకానికి టీజీఎస్ ఆర్టీసీ శ్రీకారం
- హైదరాబాద్‌లో ఇక మరింత ఈజీ, బడ్జెట్ ఫ్రెండ్లీ సిటీ బస్ ప్రయాణం
- 600లకే వారం రోజుల పాటు క్యూర్ పరిధిలో ఏసి బసుల్లో సహా అన్ని బసుల్లో అపరిమిత బస్ ప్రయాణం



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (సింగిడి): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిత్యం ప్రయాణించే ప్రయాణికులు, పర్యాటకులు, వ్యాపార పనుల నిమిత్తం నగరానికి వచ్చే వారి సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి జి ఎస్ ఆర్ టి సి) ఒక సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు సులభతరమైన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో రూ. 600 ధర కలిగిన 'వీక్లీ బస్ పాస్' ను ప్రారంభించింది. ఈ పాస్ కొనుగోలు చేసిన రోజు నుండి వరుసగా ఏడు రోజుల పాటు చెల్లుబాటు అవుతుంది. ఈ కొత్త వీక్లీ పాస్ ద్వారా ప్రయాణికులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఏసీ బస్సులతో సహా అన్ని రకాల సిటీ బస్సుల్లో అపరిమితంగా ప్రయాణించవచ్చు. అయితే, కేవలం 'పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్' సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తించదని సంస్థ స్పష్టం చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రోజువారీ పాస్ నెలవారీ పాస్ సౌకర్యాలకు అదనంగా, ప్రయాణికులకు మరొక చవకైన, అనుకూలమైన ప్రయాణ ఎంపికను అందించడానికి టీజీఎస్ ఆర్టీసీ ఈ సరికొత్త నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో స్వల్పకాలిక బస కోసం వచ్చే పర్యాటకులకు, వ్యాపారవేత్తలకు వారం రోజుల పాటు నిరంతరం క్యూర్ పరిధిలో ప్రయాణించాల్సిన వారికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ వీక్లీ పాస్ వల్ల ప్రయాణికులు ఏడు రోజుల వ్యవధిలో చేసే ప్రతి ప్రయాణానికి వేర్వేరుగా టికెట్లు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు. ఒక్కసారి పాస్ తీసుకుంటే ఏడు రోజుల పాటు నగరంలో ఏ సిటీ బస్సులో నైనా (పుష్పక్ బస్సు మినహా) నిరభ్యంతరంగా, వేగంగా ప్రయాణించవచ్చని ఆర్టిసి ఎండి వై నాగిరెడ్డి తెలిపారు.ఈ వీక్లీ పాసులు నగరంలోని అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో అందుబాటులో ఉంటాయి. అవసరమైన వారు తమ సమీపంలోని బస్ పాస్ కౌంటర్లలో కొనుగోలు చేయవచ్చని ఆర్టీసీ ఎండి పేర్కొన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ వినియోగాన్ని మరింత ప్రోత్సహించడమే కాకుండా, నగర ప్రయాణికులకు అందుబాటు ధరలలో మెరుగైన ప్రయాణ సేవలు అందించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరంలో వారం రోజుల పాటు ప్రయాణించే వారందరూ ఈ రూ. 600 వీక్లీ బస్ పాస్ సౌకర్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఎండీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎల్ నినోని ఎదుర్కొందాం తెలంగాణ ప్రభుత్వానికి సహకరిద్దాం



ములుగోడు, అక్టోబర్ 25 (సింగిడి): ఎల్ నినో విపత్కర పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని ములుగోడు నియోజకవర్గం, నాంపల్లి మండల,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలేంక వినోద్ కుమార్ కోరారు. విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలందరూ తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని కావున నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వాడాలని, తక్కువ నీటితో పండే పంటలను రైతులు సాగు చేసుకోవాలన్నారు. అనారోగ్యాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ, తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందజేస్తున్న సలహాలు,సూచనలను రైతులు ప్రజలు పాటించాలని కోరారు. ఈవిపత్కర పరిస్థితులు ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలందరూ అండగా నిలువాలని కోరారు.

రోడ్డు ప్రమాద బాధితులు పీఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత



హన్మకొండ, అక్టోబర్ 25 (సింగిడి): రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన పీఎం రహత్ పథకాన్ని అర్హులైన బాధితులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో మొత్తం 63 ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల్లో ఈ పథకం కింద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. అర్హత నిబంధనలకు అనుగుణంగా రూ. 1.5 లక్షల వరకు గరిష్ఠంగా ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని సీపీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు సీపీ సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు కాల్ చేయాలన్నారు.క్షతగాత్రులను వీలైనంత త్వరగా సమీపంలోని ఎంప్యానెల్డ్ ఆసుపత్రికి తరలించేలా సహకరించాలన్నారు. ఈ పథకం కింద వైద్య సేవలు పొందేందుకు ఆసుపత్రి సిబ్బందిని సంప్రదించి, అవసరమైన వివరాలను అందించాలనీ పేర్కొన్నారు. ప్రమాద బాధితులకు సహాయం చేయడంలో మానవతా దృక్పథంతో వ్యవహరించి, పోలీసులకు,వైద్య సిబ్బందికి సహకరించాలనీ సూచించారు.రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని, ప్రజలు పీ.ఎం.రహత్ పథకంపై అవగాహన పెంపొందించుకుని అర్హులైన బాధితులకు ఈ పథకం ప్రయోజనాలు అందేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

టీ తాగితే హార్ట్ ప్రాబ్లమ్స్ రావా!



టీ తాగుదామా.. ఈ మాట వింటే చాలు మనసు ఒక్కసారిగా ఉరకలేస్తుంది. అవును మరి ఏ టైమ్‌లో అయినా సరే ఇష్టమైన డ్రింక్ ఏమని అడిగితే ఎక్కువ మంది ఆన్సర్ టీ. ఉదయం లేస్తే చాలు టీ తాగడం అలవాటుగా మారింది చాలా మందికి. అక్కడితో మొదలు ఆఫీస్‌లో పని ఎక్కువైనా, ఇంట్లో ఇబ్బందిగా అనిపించినా, సాయంత్రం సరదాగా తాగాలని పించినా, రాత్రుళ్ళు మేల్కొవాలనుకున్నా ఫస్ట్ ఛాయిస్ టీనే. మరి అలాంటి టీ తాగితే ఆరోగ్యం పాడవుతుం దనుకుంటే పొరబాటే. ఆ టీతోనే ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయంటున్నాయి అధ్యయనాలు. తాజాగా టీ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని ఓ అధ్యయనం చెబుతోంది. మనకి ఇష్టమైన అలవాటుని మార్చుకోవడం చాలా కష్టం. అందుకోసం లేని మంచి దానికి చేర్చుకుని ఆ అలవాటుని కొనసాగిస్తాం. అలాంటి వాటిలో టీ ఒకటి. టీ ఎక్కువగా తాగడం మంచిది కాదు. నిజమే, కానీ, సరైన విధంగా తాగితే ఎన్నో లాభాలు ఉంటాయి. అందులో తాజా అధ్యయనంలో తేలిన విషయమైతే టీ లవర్స్‌ని మరింత ఉప్పొంగేలా చేస్తుంది. అదేంటంటే రెగ్యులర్‌గా టీ తాగితే గుండె, రక్తనాళాల సమస్యల ప్రమాదం తగ్గుతుందని జర్నల్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్‌లో పబ్లిష్ అయిన ఓ అధ్యయనం పేర్కొంది. అందులో తెలిపిన వివరాల ప్రకారం రెగ్యులర్‌గా టీ తాగితే గుండె సమస్యల ప్రమాదం దాదాపు 11 శాతం వరకూ తగ్గిందని తేలింది. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.

టీ తాగితే మంచిదే

మనకి రోజులో అలవాటుగా మారిన టీ తాగడం అనేది బెనిఫిట్స్‌ని అందిస్తుందంటే ఎవరు మాత్రం సంతోషడరు. ఈ నేపథ్యంలోనే బ్లాక్, గ్రీన్ టీని ఇష్టపడేవారు రోజు ఆ టీని తాగితే గుండె సమస్యలు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే, కేవలం టీ ఒక్కటి వల్లే ఈ సమస్యల్ని దూరం చేసుకోవచ్చని అనుకోవద్దని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. బ్లాక్, గ్రీన్ టీ తాగితే సమస్య వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అంతేకానీ, అదే పరిష్కారంగా భావించొద్దు. టీ సమస్యల్ని దూరం చేస్తుందని అనుకున్నప్పటికీ తాగే టీ రకాన్ని కూడా గుర్తించాలి. దాని గాఢత, టెంపరేచర్ వంటివన్నీ కూడా పరిగణించాలి. అంతేకానీ, టీ తాగమన్నారు కదా అని ఎలా పడితే అలా, ఎప్పుడు పడితే అప్పుడు ఎన్నిసార్లంటే అన్ని సార్లు తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు దూరమవ్వడం కాదు, లేని సమస్యలు వచ్చి చేరతాయని చెబుతున్నారు.

అధ్యయనం ఎలా సాగిందంటే

చైనాలోని సుమారు 4 లక్షలమందిపై 9 సంవత్సరాలపాటు కొనసాగిన పరిశోధనలో కొన్ని ముఖ్య విషయాలని గుర్తించారు పరిశోధకులు. పరిశోధనలు జరిగినంత సమయం 14 వేల మందికి గుండె జబ్బులతో పాటు సెరెబ్రోవాస్కులర్ వ్యాధి, పల్మనరీ హార్ట్ డిసీజ్, పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ వంటి గుండె సమస్యలు, ఇతర వాస్కులర్ ప్రాబ్లమ్స్ వచ్చాయని పరిశోధనల్లో తేలింది. అదే అధ్యనంలో రెగ్యులర్‌గా టీ తాగిన వారికి వాస్కులర్ ప్రాబ్లమ్స్ సుమారుగా 11 శాతం తాగినట్లుగా గుర్తించారు.

బ్లాక్ టీ బెటర్‌గా

గ్రీన్ టీతో పోలిస్తే బ్లాక్ టీ తాగిన వారికి తక్కువ పరిమాణంలో వాస్కులర్ ప్రాబ్లమ్స్ వచ్చాయి. తక్కువ గాఢత గల టీ తక్కువ ప్రమాదంగా ఉంటుంది. ఇం దులో కూడా టీని ఎలా తయారుచేశారనేది ముఖ్యం. అంతేకాకుండా ఏ టెంరేచర్‌లో తాగారనేది కూడా కీలకమే. టీలో పాలీఫెనాల్స్ అనే సహజ మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. వీటిలోని ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా రక్తనాళాలని ఆరోగ్యంగా మార్చి మెరుగైన ప్రసరణని నిర్వహిస్తాయి. అంతేకాకుం డా రక్తనాళాల లోపలి పొర ముఖ్యపాత్ర పోషిస్తుంది. టీలోని మొక్కల సమ్మేళనాలు దాని పనితీరుకి మద్దతు నిస్తుంది. అంతేకాకుండా వాపుని తగ్గించి రక్తనాళాలు డ్యామేజ్ కాకుండా హెల్ప్ చేస్తాయి. ఇందులోని పాలీఫెనాల్స్ కొన్ని వాపు ప్రక్రియల్ని కంట్రోల్ చేస్తాయి.

షుగర్ డ్రింక్స్ కంటే

అయితే, ఇక్కడ కొంతమందికి వచ్చే డౌట్ ఏంటంటే టీలో షుగర్ ఉంటుంది కదా అని.. అయితే, మనం నార్మల్‌గా షుగర్ డ్రింక్స్ బదులు షుగర్ లేని టీలని తాగితే మరిన్ని లాభాలు ఉంటాయి. దీని వల్ల అదనంగా చక్కెర తీసుకోలేం. బరువు కంట్రోల్ అవుతుంది. మెటబాలిక్ హెల్త్ బాగుంటుంది.

గ్రీన్ టీ కంటే బ్లాక్ టీ

గ్రీన్ టీతో పోలిస్తే బ్లాక్ టీ రెండు కూడా కామెల్లియా సినెన్సిస్ అనే ఒకే మొక్కనుండి వస్తాయి. అయితే, ఇందులో ఆకులని ఎలా ప్రాసెస్ చేస్తారనే దానిలో తేడా ఉంది. బ్లాక్ టీ ఆక్సీకరణకి గురవుతుంది.

స్టాక్ మార్కెట్ Stock Market

L&T టెక్, లశ్రీరామ్ ఫైనాన్స్ సహా..

స్టాక్ స్ప్లిట్స్‌తో సందడి చేయనున్న షేర్లు ఇవే



ఈ వారం స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు పండగే. ఎందుకంటే ఎల్ అండ్ టీ టెక్, శ్రీరామ్ ఫైనాన్స్ వంటి 24 ప్రముఖ కంపెనీల షేర్లు ఈవారం డివిడెండ్లు, స్టాక్ స్ప్లిట్స్ రికార్డ్ తేదీలను ప్రకటించాయి. రికార్డ్ తేదీల నాటికి షేర్లు కొనుగోలు చేసి ఉన్న వారికి డివిడెండ్ డబ్బులు రావడం, షేర్ల సంఖ్య పెరగడం వంటివి జరుగుతుం టాయి. మరి అందుకు సంబంధించిన వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం. భారతీయ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడు లు పెట్టే ఇన్వెస్టర్లకు ఈ వారం అత్యంత కీలకమైనదిగా మారనుంది. ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్ (ఎల్టీ), శ్రీరామ్ ఫైనాన్స్, క్రిసిల్ వంటి దిగ్గజ కంపెనీలతో సహా దాదాపు 24 సంస్థలు తమ కార్పొరేట్ చర్యల్లో భాగంగా ఎక్స్-రికార్డ్ తేదీకి సిద్ధమవుతున్నాయి. సమాచారం ప్రకారం, పలు కంపెనీలు తమ వాటాదారులకు అదనపు ఆదాయాన్ని అందించేందుకు మధ్యంతర డివిడెండ్లను ప్రకటిస్తుండగా మరికొన్ని సంస్థల షేర్ల విభజన లేదా బోనస్ షేర్ల కేటాయింపులను అమలు చేస్తున్నా యి. ఈ ఎక్స్-డేట్ ల ఆధారంగా డివిడెం డ్లకు అర్హత సాధించేందుకు ఇన్వెస్టర్లు ఎప్పుడు షేర్లు కొనుగోలు చేయాలనే అంశాలు ఇక్కడ పరిశీలిద్దాం. ప్రధాన కంపెనీల డివిడెండ్లు, ఎక్స్-డేట్లు ఈ వారం ముఖ్యంగా మార్కెట్ నిపుణుల, ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్న కంపెనీల్లో ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్ (ఎల్టీ) మొదటి వరుసలో ఉంది. ఒక్కో షేరుపై రూ. 20 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. దీనికి సంబంధించిన ఎక్స్-డేట్, రికార్డ్ తేదీగా అక్టోబర్ 27, 2026ను నిర్ణయించింది. దీంతో పాటు అనంతమ్ హైవేస్ ట్రస్ట్ సైతం డివిడెండ్ ఎక్స్ రికార్డ్ తేదీ ఇదే రోజు ఉంది. హెక్సావేర్ టెక్నాలజీస్ కంపెనీ రూ. 9.50 చొప్పున డివిడెండ్ చెల్లిస్తుండగా, రికార్డ్ తేదీగా అక్టోబర్ 26ను నిర్ణయించింది. శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సెక్టార్ నుంచి డివిడెండ్ ఇస్తోంది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 6.50 చొప్పున డివిడెం డ్ చెల్లించనుంది. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీ అక్టోబర్ 29, 2026గా నిర్ణయించింది.
నిప్పాన్ లైఫ్ ఇండియా అసెట్ మేనేజ్మెంట్, సైయంట్ కంపెనీలు డివిడెండ్ చెల్లిస్తు న్నాయి. నిప్పాన్ ఇండియా ఏఎంసీ ఒక్కో షేరుకు రూ. 9.50 చొప్పున ఇస్తుండగా సైయంట్ ఒక్కో షేరుకు రూ. 12 చొప్పున అందిస్తోంది. అక్టోబర్ 28 రికార్డ్ తేదీగా ప్రకటించాయి. రేటింగ్ సంస్థ క్రిసిల్ రూ. 17 చొప్పున డివిడెండ్ ఇస్తుండగా అక్టోబర్ 29 రికార్డ్ తేదీగా నిర్ణయించింది. ఇక చెన్నై పెట్రోలియం ఒక్కో షేరుపై రూ. 25 చొప్పున డివిడెండ్ చెల్లిస్తోంది. అక్టోబర్ 30 రికార్డ్ తేదీగా నిర్ణయించింది. వీటితో పాటు కేసాల్ఫ్ ఇండియా రూ. 1 చొప్పున డివిడెం డ్ ఇస్తోంది. అడోర్ వెల్డింగ్ ఒక్కో షేరుకు రూ. 7.50, స్ట్రీల్ స్ట్రిప్స్ వీల్స్ రూ. 1.50 చొప్పున, అంవిల్ హెల్త్‌కేర్ రూ. 0.50 చొప్పున, హైపర్ టెక్నాలజీస్ రూ. 0.25 చొప్పున, సగిలిటి రూ. 0.15 చొప్పున, డీసీఎం శ్రీరామ్, రెయిల్ టెల్ కార్పొరేషన్లు ఎక్స్ డివిడెండ్ రికార్డ్ తేదీగా అక్టోబర్ 30ని నిర్ణయించాయి.

స్టాక్ స్ప్లిట్ చేస్తున్న కంపెనీలు ఇవే

మిడాస్ ఫ్యాషన్స్ కంపెనీ 1:2 రేషియోలో స్టాక్ స్ప్లిట్ చేపడుతోంది. ఇందుకు సంబం ధించిన రికార్డ్ తేదీని అక్టోబర్ 26గా నిర్ణయించింది.

మ్యూచువల్ ఫండ్స్‌లో మరో 5 కొత్త స్కీమ్స్

రేపటి నుంచే షురూ, రూ.500 ఉన్నా చాలు.. సబ్‌స్క్రిప్షన్ తేదీలు ఇవే!



మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లకు శుభవార్త. ఈ వారం 5 కొత్త ఫండ్స్ ప్రారంభమవుతున్నాయి. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ఇన్వెస్కో, కోటక్, ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ వంటి దిగ్గజ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీల నుంచి ఈ ఫండ్స్ లాంచ్ అవుతున్నాయి. ఇందులో కనీస పెట్టుబడి రూ. 500 నుంచే మొదలవుతోంది. మరి ఏ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ ఎప్పుడు మొదలవుతుందో తెలుసుకుందాం. మ్యూచువల్ ఫండ్స్ రంగంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ప్రముఖ ఫండ్ హౌస్‌లు సరికొత్త అవకాశాలను ముందుకు తీసుకొస్తున్నాయి. పెట్టుబడిదారుల పోర్ట్ ఫోలియోను మరింత విస్తృతం చేసేందుకు గాను ఈ వారం 5 కొత్త న్యూ ఫండ్ ఆఫర్స్ సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభం కానున్నాయి. ఇన్వెస్కో ఇండియా, కోటక్ మ్యూచువల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రూడెన్షియల్, యూటీఐ వంటి ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీలు వీటిని మార్కెట్లోకి తీసుకువస్తున్నాయి. వీటిలో నాలుగు ప్యాసివ్ గా నిర్వహించే ఫండ్లు కాగా, ఒకటి యాక్టివ్‌గా నిర్వహించే ఫండ్ కావడం విశేషం. మరి ఆ ఫండ్ల గురించిన వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం.

కోటక్ నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ ఫండ్

రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన కంపెనీలపై ఆధారపడి పని చేసే ప్యాసివ్ ఇండెక్స్ ఫండ్ కేటగిరీలో కోటక్ నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ ఫండ్ ఎన్ఎఫ్ఓ లాంచ్ అవుతోంది. ఈ కొత్త ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 26వ తేదీన మొదలై నవంబర్ 9వ తేదీ వరకు కొనసాగనుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 1000గా నిర్ణయించారు.

ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ బీఎస్ఈ పవర్ ఈటీఎఫ్

పవర్ అండ్ ఎనర్జీ రంగంపైన ఆధారపడే సెక్టోరల్ ఈటీఎఫ్ కేటగిరీ నుంచి ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ బీఎస్ఈ పవర్ ఈటీఎఫ్ న్యూ ఫండ్ ఆఫర్ లాంచ్ అవుతోంది. ఈ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 26వ తేదీన మొదలై అక్టోబర్ 30వ తేదీతో ముగియనుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 1000గా నిర్ణయించారు.

ఇన్వెస్కో ఇండియా సిల్వర్ ఈటీఎఫ్

వెండి ధరలపై ఆధారపడే ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్ కేటగిరీ నుంచి ఇన్వెస్కో ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ అనే కొత్త ఫండ్ లాంచ్ అవుతోంది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 27, 2026తో ప్రారంభమై నవంబర్ 9వ తేదీతో ముగియనుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 5000గా నిర్ణయించారు.

ఇన్వెస్కో ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ ఎఫ్ఓఎఫ్

డీమ్యాట్ ఖాతాలేని వారు సిల్వర్ ఈటీఎఫ్‌లో మ్యూచువల్ ఫండ్ ద్వారా పెట్టుబడి పెట్టే అవకాశం కల్పించే ఫండ్ ఆఫ్ ఫండ్స్ కేటగిరీ నుంచి ఇన్వెస్కో ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ ఎఫ్ఓఎఫ్ లాంచ్ అవుతోంది. ఈ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 27వ తేదీన మొదలై నవంబర్ 9వ తేదీ వరకు కొనసాగనుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 1000గా నిర్ణయించారు.

యూటీఐ ఫైనాన్షియల్ సర్వీసెస్ డెట్ ఫండ్

స్థిర రాబడిని ఆశించే వారి కోసం యాక్టివ్‌గా నిర్వహించే డెట్ ఫండ్ కేటగిరీ నుంచి యూటీఐ మ్యూచువల్ ఫండ్ ఏఎంసీ యూటీఐ ఫైనాన్షియల్ సర్వీసెస్ డెట్ ఫండ్ లాంచ్ చేస్తోంది. ఈ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 27, 2026న మొదలై నవంబర్ 2, 2026తో ముగుస్తుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 500గా నిర్ణయించారు.

బంగారం, వెండి దిగుమతులపై ట్యాక్స్

3 శాతం ఐజీఎస్టీ.. నేటి ధరల పెరుగుదలకు లింక్ ఉందా?

దేశంలోకి బంగారం, వెండి, ప్లాటినం దిగుమతులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకులు, నానినేటెడ్ ఏజెన్సీలకు బంగారం, వెండి, ప్లాటినం దిగుమ తులపై ఇన్నాళ్లు ఇస్తున్న జీఎస్టీ మినహాయింపును రద్దు చేసింది. ఆయా దిగుమతులపై 3 శాతం ఐజీఎస్టీ ట్యాక్స్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. అయితే, ఈరోజు దేశీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. జీఎస్టీ మినహాయింపు రద్దు చేయడంతోనే బంగారం ధరలు పెరిగాయా? ఏమైనా లింక్ ఉందా? తెలుసుకుందాం...



బంగారం, వెండి, ప్లాటినంలపై ఐజీఎస్టీ మినహాయింపు వర్తించని బ్యాంకులు, ఏజెన్సీల జాబితాను జీఎస్టీ కౌన్సిల్‌కు ప్రభుత్వం గురువారం అందజేసినట్లు తెలిపారు. అయితే, బంగారం దిగుమతులపై పన్ను మినహాయింపులు కట్

బ్యాంకులు, నామినేటెడ్ ఏజెన్సీలు దిగుమతి చేసుకునే బంగారం, వెండి, ప్లాటినంపైనా 3 శాతం ఐజీఎస్టీ వర్తిస్తుందని కేంద్ర రెవెన్యూ సెక్రెటరీ అరవింద్ శ్రీవాస్తవ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27 ప్రారంభం (ఏప్రిల్ 1, 2026) నుంచే ఈ జీఎస్టీ వర్తింపు అమలులోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. 2026, మార్చి 31 తర్వాత దిగుమతి అయిన చేయడానికి, ఈరోజు దేశీయంగా బంగారం ధరలు పెరిగేందుకు ఏమైనా లింక్ ఉందా? ఈరోజు గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయి? "ఒక మార్గానికి బదులుగా మరొక మార్గానికి ప్రాధాన్యత ఇవ్వడానికి పన్ను ఒక కారణంగా మారకూడదనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయాన్ని ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తున్నాం. గురువారం జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని జీఎస్టీ కౌన్సిల్‌కు తెలియజేశాం. ప్రభుత్వం మినహాయింపులు కల్పించే గడువు పొడిగించకపోవడంతో, కొంతమంది దిగుమతిదారులు గత కొన్ని నెలలుగా ఇప్పటికే పన్ను చెల్లిస్తున్నారు. విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఏప్రిల్ 17న అధీకృత దిగుమతిదారుల కొత్త జాబితాను జారీ చేసింది. కానీ పన్ను మినహాయింపు నోటిఫికేషన్‌ను నవీకరించలేదు." అని అరవింద శ్రీవాస్తవ తెలిపారు. దేశంలో బంగారం, వెండి, ప్లాటినం దిగుమతులను నియంత్రించేందుకు, అక్రమ మార్గాలను అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నోటిఫైడ్ బ్యాంకులు బంగారం, వెండి, ప్లాటినం వంటి విలువైన లోహాలను దిగుమతి చేసుకునేటప్పుడు ఇన్నాళ్లు పన్ను మినహాయింపులు ఇవ్వగా ఇప్పుడు ఆ ప్రయోజనాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. దిగుమతి చేసుకున్న విలువైన లోహాలపై బ్యాంకులు పొందుతున్న మినహాయింపు విధానాలను కొందరు దుర్వినియోగం చేస్తున్నట్లు, దీని వల్ల ప్రభుత్వ ఖాజానాకు పన్ను ఆదాయం గండిపడనతున్నట్లు ఆర్థిక శాఖ గుర్తించింది. బ్యాంకుల ద్వారా సులభమైన పన్ను ప్రయోజనాలతో దిగుమతి అయిన బంగారాన్ని తిరిగి దేశీయ మార్కెట్లలో లేదా అనధికార రౌండ్ ట్రిప్పింగ్ వ్యాపారాల్లో ఉపయోగిస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. దీనికి ముగింపు పలకడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. దేశీయ మార్కెట్లో అక్టోబర్ 9వ తేదీన బంగారం ధరలు భారీగా పెరిగాయి. పరోక్షంగా ఐజీఎస్టీ అమలు ఈరోజు బంగారం ధరలు పెరిగేందుకు కారణమైనట్లుగా మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బ్యాంకులకు లభించే పన్ను సడలింపు రద్దు కావడంతో ఇకపై బ్యాంకులు దిగుమతి చేసుకునే ప్రతీ గ్రాము బంగారం, వెండిపై పూర్తి పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల బులియన్ డీలర్లకు లభించే దిగుమతి వ్యయం పెరుగుతుంది. పన్ను ప్రయోజనం పోవడంతో బ్యాంకులు తక్షణమే కొత్త దిగుమతుల ఆర్డర్లను తాత్కాలికంగా హోల్డ్ లో పెట్టే అవకాశం ఉందనే వార్తలు రావడంతో దేశీ మార్కెట్లలో బంగారం దొరకడం కష్టమవుతుందనే భయంతో డీలర్లు ధరలను పెంచే అవకాశం ఉంది.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం 26-10-2026

తెలంగాణ రక్షణ సేనకు కొత్త జోష్..

జిల్లా అధ్యక్షురాలిగా సిరివేణి స్వప్న ముదిరాజ్ నియామకం



పెద్దపల్లి,(సింగిడి): తెలంగాణ రక్షణ సేన పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలిగా సిరివేణి స్వప్న ముదిరాజ్ నియమితులయ్యా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన పై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగిం చిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలి పారు. ఈ బాధ్యతను ప్రజలకు సేవ చేసే అవ కాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. జిల్లాలో తెలం గాణ రక్షణ సేన పార్టీని క్షేత్రస్థా యి నుంచి బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్వప్న ముదిరాజ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతా ల నుంచి పట్టణాల వరకు పార్టీ కార్యకలా పాలను విస్తరిస్తూ, పార్టీ ఆశయా లు, సిద్ధాం తాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల సమస్యలపై స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పార్టీ అభివృద్ధిలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్న స్వప్న ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఐక్యంగా ముందుకు సాగుతానని అన్నారు. జిల్లాలో పార్టీకి బలమైన పునాది వేసి, ప్రజల్లో మరింత ఆదరణ పెంపొందించేందుకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని సిరివేణి స్వప్న ముదిరాజ్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రక్షణ సేన పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆమె తెలిపారు.

రావణ దహన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా అలకుంట రాజేశం!

రామగుండం ఎస్టీ కాలనీలో ఘనంగా రావణాసుర దహనం..
యువతకు సంప్రదాయాల పరిరక్షణ పై పిలుపు
యువకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరు..
రాజేశం కు శాలువాతో ఘన సత్కారం





రామగుండం, (సింగిడి): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే రావణాసుర దహన వేడుకలు రామగుండం ఎస్టీ కాలనీలో వైభవంగా జరిగాయి. కాలనీ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మానికి పెద్దపల్లి జిల్లా జవహర్ బాల్ మంచ్ (జీడీవీ) చైర్మన్ అలకుంట రాజేశం ముఖ్య అతిథిగా హాజరై వేడు కల్లో పాల్గొన్నారు. ఆయన రాకతో కార్య క్రమంలో ఉత్సాహభరిత వాతావర ణం నెలకొంది. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీ యువకులు అలకుంట రాజేశం ను శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తనను ఆహ్వానించి గౌరవించిన యువతకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అలకుంట రాజేశం మాట్లా డుతూ.. రావణాసుర దహనం అనేది కేవలం ఆచారబద్ధమైన వేడుక మాత్రమే కాదని, చెడును విడనాడి మంచి మార్గంలో నడవాలనే గొప్ప సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ వాటి విశిష్టతను భావితరాల కు అందిం చాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడతాయని అన్నారు. పం డుగలు ప్రజలను ఒకచోట చేర్చి పరస్పర గౌరవం, స్నేహభావాన్ని పెంపొందిస్తా యని పేర్కొన్నారు. యువత ఐకమత్యం తో ముందుకు సాగుతూ సమాజ అభివృ ద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఎస్టీ కాలనీ యువకులు సమష్టిగా ఏర్పాట్లు చేయడంతో రావణాసుర దహన కార్యక్రమం ఉత్సాహంగా సాగిం ది. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, మహి ళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గజేందర్ నాయక్, దండుగుల రమణ, బానోత్ కార్తిక్, అలకుంట శ్రీనివాస్, అలకుంట రాకేష్, కాంపెల్లి లక్ష్మీనారాయణతో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఖాకీ వెనుక త్యాగాలెన్నో: కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, (సింగిడి): ప్రజలు ప్రశాంతంగా నిద్రపోతుంటే.. వారి భద్రత కోసం పోలీసులు కంటికి రెప్పలా కాపలా కాస్తుంటారు. పండుగైనా.. పబ్బమైనా.. ప్రకృతి విపత్తులైనా.. ఆపద వచ్చినా ముందుండి సేవలందిస్తారు. విధి నిర్వహణలో కుటుంబాలకు దూరంగా ఉంటూ.. అవసరమైతే ప్రాణాలను సైతం త్యాగం చేస్తారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి హాజరయ్యారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమం వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత కల్పిస్తున్న పోలీసుల సేవలు అభినందనీయమన్నారు. దేశ సరిహద్దుల ను సైనికులు కాపాడుతుంటే.. అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతిసామరస్యాలను కాపాడటం వారి ప్రధాన విధులన్నారు. సమాజంలో ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజలు చట్టాలను గౌరవించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. పోలీసు శాఖకు ప్రజలు సహకరించినప్పుడే భద్రత మరింత సమర్థంగా ఉంటుందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. 1959 అక్టోబరు 21న భారత సరిహద్దు గస్తీ విధుల్లో ఉన్న సీఆర్పీఎఫ్ బృందంపై శత్రు బలగాలు ఆకస్మికంగా దాడి చేయగా, జవాన్లు వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ఆ ఘటనకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబరు 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించే పోలీసుల సేవలు వెలకట్టలేనివన్నారు. సవాళ్లతో కూడిన విధులను అంకితభావంతో నిర్వహిస్తూ పోలీసు వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మ విజయానికి ప్రతీక.. ఆయుధ పూజ



మంచిర్యాల, (సింగిడి): చెడుపై మంచి...అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక విజయద శమి. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు స్ఫూర్తినిచ్చే ఈ పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారు. దసరా పండు గలో భాగంగా ఆయుధ పూజకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. తమ వృత్తి, విధుల్లో ఉపయోగించే పరికరాలను పూజించ డం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేప థ్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు విజయదశమి సంద ర్భంగా మంగళవారం తన నివాసం లో కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయ బద్ధంగా ఆయుధ పూజ నిర్వహించారు.

సంప్రదాయానికి ప్రాధాన్యం

విజయదశమి పర్వదినాన నిర్వహించే ఆయుధ పూజ శ్రమకు, వృత్తికి, బాధ్యతలకు ఇచ్చే గౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రజా జీవితంలో ఉన్నవారు తమ బాధ్యతలను గుర్తుచేసుకుంటూ ఈ పండుగను జరుపు కోవడం ఆనవా యితీ. కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మె ల్యే పూజలు నిర్వహించి పండుగ సంప్ర దాయాన్ని పాటించారు. విజయదశమి చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మబద్ధంగా నడు ఓచుకుంటూ, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయుధ పూజ సంప్రదాయం మన వృత్తికి, బాధ్యతలకు గౌరవం ఇవ్వడంతో పాటు కర్తవ్య నిర్వహణలో అంకితభా వాన్ని గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, శేయస్సు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచి ర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గట్టేపల్లిలో ఘనంగా శ్రీ లక్ష్మీ రంగనాయక స్వామి వారి శోభాయాత్ర..

సర్పంచ్ గుండేటి దేవేందర్ ఆధ్వర్యంలో వేడుకలు





సుల్తానాబాద్, (సింగిడి): సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలో శ్రీ మానేటి లక్ష్మీ రంగనాయక స్వామి వారి శావతో వేడు కలను ఘనంగా నిర్వహించా రు. గ్రామ సర్పంచ్ గుండేటి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ వేడుకల్లో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, స్వామి వారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.

పోలీస్ అమరవీరుల త్యాగం అజరామరం..

భావోద్వేగంతో నివాళులు!
కురుసం బాపు సమాధి వద్ద పూలమాలలు, కొవ్వొత్తులతో ఘనంగా అమరవీరుల దినోత్సవం



పెద్దపల్లి(సింగిడి): ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్స వాన్ని పురస్కరించుకుని బుధవారం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరుడు కురుసం బాపు సమాధి వద్ద ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అమర పోలీస్ వీరుడి త్యాగాన్ని స్మరించుకుంటూ పోలీస్ స్టేషన్ సిబ్బంది కొవ్వొత్తులతో సమాధి వద్ద నివాళులర్పించారు. అనంత రం అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షి స్తూ కొద్దిసేపు మౌనం పాటించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని పోలీస్ సిబ్బంది సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

త్యాగాలకు వెలకట్టలేం.. సేవలకు మరువలేం

పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారు చేసిన ప్రాణత్యాగం ఎప్పటికీ వృథా కాదని ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు పేర్కొన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు, సమాజంలో శాంతిభద్రతలు నెలకొనేం దుకు ఎందరో పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తించారని తెలిపారు. అలాంటి త్యాగమూ ర్తుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.పోలీస్ అమరవీరుల దినోత్సవం కేవలం సంస్మరణ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిర్వర్తించే బాధ్యతలను, ఎదుర్కొనే ప్రమాదాలను గుర్తుచేసే సందర్భమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అమరులైన వారి ధైర్యసాహసాలు, అంకిత భావం ప్రస్తుత పోలీస్ సిబ్బందితో పాటు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ప్రజల భద్రతే ప్రధాన ధ్యేయంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని, అమ రవీరుల ఆశయాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించ డమే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

భావోద్వేగ వాతావరణంలో సంస్మరణ

కురుసం బాపు సమాధి వద్ద నిర్వహించిన నివాళుల కార్యక్రమం పోలీస్ అమరవీరుల సేవలను మరోసారి గుర్తుచేసింది. పూలమాలలు, వెలుగుతున్న కొవ్వొత్తుల మధ్య పోలీస్ సిబ్బంది అమర వీరుడిని స్మరించుకుని గౌరవం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుధాకర్, కానిస్టేబుళ్లు సీహెచ్. రాజయ్య, జె. వెంకటేష్, ఎన్. విశ్వనాథ్, సీహెచ్. రామచంద్రం, ఎస్‌డీ అఫ్రోజ్, మల్లేశ్వరి, శ్రీలత, అంజలి, హోంగార్డులు శ్రీధర్, మల్లేష్, విజయమణి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణకు జూలపల్లి సర్పంచ్ అనుష ఎంపిక..

హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు అవగాహన సదస్సు



సుల్తానాబాద్,(సింగిడి): మహిళా ప్రజా ప్రతినిధుల సామర్థ్యపెంపు,సమాచార హక్కుచట్టం, గ్రామసభల నిర్వహణపై అవగాహ న కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తోంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా నుంచి ముగ్గురు మహిళా ప్రజాప్రతి నిధులు ఎంపిక కాగా, పెద్దపల్లి నియోజకవర్గంలోని జూ లపల్లి సర్పంచ్ అనుష ఈ శిక్షణ కుఎంపిక య్యారు. హైదరాబా ద్‌లోని డాక్టర్ ఎం.సి. ఆర్. మానవ వన రుల అభివృద్ధి సంస్థలో అక్టోబర్ 22 నుంచి 24వ తేదీ వరకు మూ డు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్ర మం జరగనుంది. సమాచార హ క్కుచట్టంపై అవగాహన, గ్రామసభల ప్రాధాన్యత, నిర్వహణ, మహిళా ప్రజాప్రతిని ధుల నాయకత్వ లక్షణా లు, పాలనా వ్యవహా రాలపై అవగా హన పెంపొందించ డం ఈకార్యక్రమం ప్రధాన ఉద్దేశం.పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ ఆధ్వర్యం లో నిర్వహించే ఈ శిక్షణకు ఎంపికై న మహిళా ప్రజాప్రతినిధులు తప్ప నిసరిగా హాజరయ్యేలా చర్యలు తీ సుకోవాలని సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారీ అయ్యాయి. జూలపల్లి సర్పంచ్ అనుష ఎంపిక కావ డం ద్వారా గ్రామస్థాయి పాల న, గ్రామసభల నిర్వహణ, ప్రజల కు జవాబుదారీతనం వంటి అంశాలపై మరింత అవగాహన పొందేందుకు అవకాశం లభించ నుంది. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాభివృద్ధికి, ప్రజ లకు మెరుగైన సేవలు అందించేం దుకు ఉపయోగపడతాయని భావి స్తున్నారు.

ఎంపీని అవమానిస్తే సహించేది లేదు!

దసరా ఉత్సవాలకు వంశీకృష్ణను ఆహ్వానించకపోవడంపై వివక్ష ఆరోపణలు
కలెక్టర్ ఆదేశాలతోనే ఎంపీని పక్కనపెట్టారు..
బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: బండారి సునీల్ గౌడ్



పెద్దపల్లి, (సింగిడి): పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణను జిల్లా కేంద్రంలో నిర్వహించిన దసరా ఉత్సవాలకు ఆహ్వానించకపోవ డం ప్రజాప్రతినిధిని అవమానించడమే నని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ ప్రకట నలో పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమా ల్లో ప్రజాప్రతినిధులకు కల్పించాల్సిన ప్రోటోకాల్‌ను అధికారులు విస్మరించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 20న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రూ. 12 లక్ష ల ప్రభుత్వ నిధులతో నిర్వహించిన జమ్మి పూజ, రావణ దహన కార్యక్రమా లకు ఎంపీ గడ్డం వంశీకృష్ణను ముందస్తు గా ఆహ్వానించకపోవడంపై సునీల్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి పర్యవేక్షించినప్ప టికీ, పార్లమెంట్ సభ్యు డికి ఆహ్వానం అందకపోవడం అధికారు ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

కుల వివక్ష కోణంలోనూ విచారణ జరపాలి

ఎంపీ వంశీకృష్ణను ఉద్దేశపూర్వకంగానే అధికారిక కార్యక్రమానికి దూరంగా ఉంచారని, ఈ వ్యవహారంలో కుల వివక్ష కోణం ఉందనే అనుమానాలను కూడా సమగ్రంగా పరిశీలించాలని సునీల్ గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే ఎంపీని దసరా ఉత్సవాలకు ఆహ్వానించలేదని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి పార్ల మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ వంశీకృష్ణ కృషి చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధుల సాధనకు ప్రయత్నిస్తున్నారని సునీల్ గౌడ్ పేర్కొన్నా రు. అలాంటి ప్రజాప్రతినిధి ప్రభుత్వ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు, అధికా రిక ప్రోటోకాల్‌కు విరుద్ధమని అన్నారు.

మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం

ఈ ఘటనను ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పార్లమెంటరీ ప్రోటోకాల్ విభాగానికి ఫిర్యాదు చేస్తామని సునీల్ గౌడ్ వెల్లడిం చారు. ఎంపీని కులం పేరుతో వివక్షకు గురిచేశారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఆరోపణలు రుజువైతే బాధ్యులపై చట్టప్రకారం, ఎస్సీ, ఎస్టీ చట్టంలోని వర్తించే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, ప్రోటోకాల్ కల్పించాలని, రాజకీయ, కులపరమైన వివక్షకు తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బండారి సునీల్ గౌడ్ పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.

దుర్గామాతకు ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రత్యేక పూజలు





కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం నజ్రుల్‌నగర్ మార్కెట్ ఏరియాలోని దుర్గామందిరాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

సంప్రదాయాల పరిరక్షణే సమాజ శక్తికి పునాది!

శారదానగర్‌లో వైభవంగా ఆయుధపూజ, షమీ పూజ
యువతలో ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించాలి: అయోధ్య రవీందర్





గోదావరిఖని, (సింగిడి): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శారదానగర్‌లోని విశ్వహిం దూ పరిషత్ భవనంలో ఆయుధపూజ, షమీ పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా రాజరా జేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంత రం సంప్రదాయబద్ధంగా ఆయుధపూజ, షమీ పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు అలాయి బలం తీసుకొని పరస్పరం విజయదశమి శుభాకాంక్షలు తెలు పుకున్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలోని హిందూ బంధువులందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. దుర్గాదేవి ఉత్సవాలు మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తాయని, బాలి కల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, నాయకత్వ లక్షణాలను పెం పొందించేలా కుటుంబాలు, సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజ పురోగతిలో మాతృమూర్తుల పాత్ర అత్యంత కీలకమని అయోధ్య రవీందర్ పేర్కొన్నా రు. మహిళలు ఐక్యంగా ముందుకు వచ్చి దేశ ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఝాన్సీ లక్ష్మీబాయి, ఛత్రపతి శివాజీ వంటి వీరుల సాహసగాథలను యువతకు పరిచయం చేస్తూ, ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి విలువలను చిన్ననాటి నుంచే అలవర్చాలని సూచించారు.యువతలో సామా జిక అవగాహన పెంపొందించి, మహిళల గౌరవం, కుటుంబ విలువలు, సాంస్కృతిక వారసత్వం పట్ల బాధ్యతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో హిందూ సమాజంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మునిగాల సంపత్, అడిగొప్పుల రాజు, మేడగోని రవీందర్, సంపత్ యాదవ్, జలంధర్, పొన్నం అంజయ్య, చక్రపాణి, మణికొండ శ్రీనివాస్, కురుమ సతీష్, మేడగోని అరవింద్, మోహన్, భవాని, లలిత, ఇందిర, స్వప్న, మమత, రాజిరెడ్డితో పాటు పలువురు హిందూ భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు భక్తి వాతావరణంలో కొనసాగాయి.

మంచిరామిలో ఘనంగా జమ్మి శమీ పూజలు

భక్తిశ్రద్ధలతో పూజలు..
పరస్పరం దసరా శుభాకాంక్షలు



సుల్తానాబాద్, (సింగిడి): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సు ల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామంలో జ మ్మి శమీ పూజలను ఘనంగా నిర్వహించారు. గ్రా మ సర్పంచ్ ఉప్పుల లక్ష్మి, రిటైర్డ్ ఐపీఎస్ అధి కారి ఉప్పు తిరుపతి ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జమ్మి చెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకులను ఒకరికొకరు అందజేసుకుం టూవిజయదశమిశుభాకాం క్షలుతెలుపు కున్నా రు. దసరా పండుగ ఆధ్యాత్మిక ప్రాధాన్యతను చా టుతూ గ్రామంలో పండుగ వాతావరణం నెల కొంది. సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే జమ్మి శమీ పూజల్లో గ్రామస్తులు ఉత్సా హంగా పా ల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం | Singidi | సోమవారం 26-10-2026

గ్యాస్ లీకేజీ ఇద్దరు కార్మికులు మృతి

-సరాక పరిశ్రమ ప్రమాదంపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆగ్రహం

-మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.70 లక్షల పరిహారం



జిన్నారం, (సింగిడి):
పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హెచ్చరించారు. గడ్డపోతారం పారిశ్రామికవాడలోని సరాక పరిశ్రమలో క్లోరోఫామ్ గ్యాస్ లీకేజీ కారణంగా ఇద్దరు కార్మికులు మృతి చెందడం తీవ్ర విచారకరమని అన్నారు. ఈ ఘటనలో మరో ఆరుగురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. వీరిలో ఒకరు శుక్రవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు సమాచారం.

పరిశ్రమ యాజమాన్యంపై ఆగ్రహం

ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పరిశ్రమలోని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మృతుల కుటుంబాలను పరామర్శించారు. కార్మికుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించిన పరిశ్రమ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని, కార్మికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నైట్ షిఫ్ట్‌లో సుమారు 48 మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు తెలుస్తోందని, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో జరిగిన సిగాచి పరిశ్రమ ప్రమాదం నుంచి గుణపాఠం నేర్చుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలకు రూ. 70 లక్షల పరిహారం

పరిశ్రమ యాజమాన్యంతో చర్చించిన అనంతరం ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.70 లక్షల పరిహారం, అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి పేరుతో కార్మికుల భద్రతను విస్మరించకూడదని స్పష్టం చేశారు. ప్రతి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందన్నారు. సరాక పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ నెహ్రూ, కమిషనర్ పి.తాన్య, డీఎస్పీ, సీఐలు, తహసీల్దార్ ఆంటోనీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్‌గౌడ్, స్థానిక నాయకులు ప్రకాశం చారి, గద్దె గణేష్, కుమార్ యాదవ్, పెంటేష్‌తో పాటు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

పాముకాటు బాధితుడిని పరామర్శించిన వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి): వికారాబాద్ వార్డ్ నెంబర్ 10 జీడిగడ్డకు చెందిన పార్టీ కార్యకర్త శీనుకు పాము కాటు వేయడంతో వికారాబాద్ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ హాస్పిటల్ కు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఆయనతో పాటు కౌన్సిలర్ వినోద్ కుమార్, మాజీ కౌన్సిలర్ మురళి, శ్రీకాంత్, నాగరాజు, నారాయణ తదితరులు ఉన్నారు.

ఏదులలో వివాహిత అదృశ్యం

రేవల్లి, ఏదుల, (సింగిడి):
వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం ఏదుల గ్రామానికి చెందిన నక్క చంద్రకళ (35) అనే వివాహిత అదృశ్యమైన ఘటనపై గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. సుమారు 14 ఏళ్ల క్రితం దావర చెన్నయ్య కుమారుడు రాముతో ఆమెకు వివాహం కాగా, వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. గత రెండేళ్లుగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 21న రాత్రి దంపతుల మధ్య వివాదం జరగగా, మరుసటి రోజు తెల్లవారుజామున చంద్రకళ కనిపించకుండా పోయినట్లు తెలిపారు. బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో, గ్రామానికి చెందిన కావలి లింగంపై అనుమానం వ్యక్తం చేస్తూ చంద్రకళ మామ దావర చెన్నయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు తదుపరి విచారణ చేపట్టాల్సి ఉంది.

రిక్షా కార్మికుడి కుటుంబానికి అండగా మున్సిపల్ చైర్మన్

-రోడ్డు ప్రమాదంలో మృతి



హుజూర్‌నగర్, (సింగిడి):
రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న ఓ నిరుపేద రిక్షా కార్మికుడి కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అండగా నిలిచారు. కష్టకాలంలో బాధిత కుటుంబాన్ని ఆదుకుంటూ మానవత్వాన్ని చాటుకున్నారు.హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన రిక్షా కార్మికుడు పిల్లుట్ల రమణయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు.

ఆపదలో అండగా నిలిచి ఆర్థిక సాయం

కుటుంబ పెద్దను కోల్పోయిన విషాద సమయంలో బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.సామాన్య కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు వారికి తోడుగా నిలవడం సమాజంలో మానవత్వానికి నిదర్శనమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. రిక్షా కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించడం ద్వారా దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దొంతగాని జగన్, మధు, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి



వలిగొండ, (సింగిడి):
ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడు మృతిచెందిన ఘటన మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్లరేపాక గ్రామానికి చెందిన కొండం శంకరయ్య వృత్తిరీత్యా గీత కార్మికుడు రోజూ మాదిరిగానే శుక్రవారం ఉదయం కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనను గమనించిన పక్కనే ఉన్న రైతు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గీత కార్మికుడు శంకరయ్య మృతితో ఆయన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి వల్సం స్వామి ప్రభుత్వాన్ని కోరారు.

సమగ్ర సర్వే' పేరుతో ఓట్లు తొలగిస్తారా? ఈసీ వైఖరిపై నిరసన



కొమురవెల్లి **(సింగిడి):**కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుండి బర్తరఫ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తాడూరు రవీందర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బద్దిపడగ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ బొమ్మ చౌరస్తా వద్ద వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తాడూరు రవీందర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ చేతిలో ఎన్నికల కమిషన్ కీలుబొమ్మలా మారిందని మండిపడ్డారు. సమగ్ర సర్వే పేరుతో ఓటర్ల జాబితా నుండి విపరీతంగా ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపికి సానుకూలంగా వ్యవహరిస్తూ దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల మంది ఓటర్ల ఓట్లను తొలగించారని, ఈ ప్రజాస్వామ్య విరుద్ధ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సర్వేల పేరుతో ఓట్ల తొలగింపును తక్షణమే నిలిపివేసి, బాధ్యుడైన ఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఉల్లంపల్లి సాయిలు, మేకల కృపాకర్, సార్ల యాదయ్య, పాకనాటి బాలు, ఆరుట్ల రవీందర్, సున్నం యాదగిరి, నర్సయ్య, అంజయ్య, దాసరి మహేష్, చింతల కనకయ్య, గాంధారి శ్రావణ చారి, నూకల శ్రీనివాస్, చింతల ఇంద్రుడు, కాయిత ఆగంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు శంకర్ గౌడ్ అరెస్టును ఖండించిన టీయూడబ్ల్యూజే



వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి):
ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ప్రభుత్వం పునరాలోచించి న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవాలని టీ యూ డబ్ల్యూ జే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు ఎం. రవీందర్, ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్ అన్నారు. జర్నలిస్టు శంకర్ గౌడ్ అరెస్టును కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని వారన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజల తరఫున ప్రశ్నించే జర్నలిస్టుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛకు కీలకమైన స్థానం ఉందని, జర్నలిస్టులు తమ వృత్తిపరమైన బాధ్యతలను నిర్భయంగా నిర్వర్తించే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని వారు పేర్కొన్నారు. శంకర్ గౌడ్ అరెస్టు వ్యవహారంపై ప్రభుత్వం పునరాలోచించి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని, ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలను ప్రశ్నించడం మీడియా బాధ్యతలో భాగమని వారు స్పష్టం చేశారు. ఏదైనా ఘటనపై అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు ఉంటే చట్టబద్ధమైన విధానంలో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని, జర్నలిస్టుల్లో భయాందోళనలు కలిగించే పరిస్థితులు ఏర్పడకుండా చూడాలని కోరారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి చట్ట ప్రకారం తన వాదన వినిపించుకునే అవకాశం ఉండాలని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల వృత్తిపరమైన స్వేచ్ఛ, హక్కులు, భద్రతను కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. శంకర్ గౌడ్ అరెస్టుకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం సమీక్షించి, చట్టబద్ధమైన ప్రక్రియకు విరుద్ధంగా కాకుండా న్యాయబద్ధమైన పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే మీడియా స్వేచ్ఛను గౌరవిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలన్నారు.

మల్లవరం పాఠశాల అభివృద్ధికి ప్రశంసలు



తల్లాడ, (సింగిడి):ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వ్యక్తులు ముందుకు రావడం అభినందనీయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మల్లవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న దుగ్గిదేవర శ్రీరఘునందన్ సేవలను ఆయన కొనియాడారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రముఖ సినీ నటుడు మహేశ్‌బాబు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో కలిసి శ్రీరఘునందన్‌ను కేటీఆర్ సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.

పదేళ్లుగా పాఠశాల అభివృద్ధికి కృషి

శ్రీమంతుడు సినిమా స్ఫూర్తితో, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని 2016 ఫిబ్రవరి 17న శ్రీరఘునందన్ తన కుటుంబ సభ్యుల సహకారంతో మల్లవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్నారు. అప్పటి నుంచి పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పరిశుభ్రత, పచ్చదనం, జల సంరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన వంటి కార్యక్రమాలను చేపడుతూ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.శ్రీరఘునందన్ సహకారం, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పాఠశాలకు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో స్వచ్ఛ పురస్కారాలు లభించడం అభినందనీయమని కేటీఆర్ పేర్కొన్నారు. సమాజం కోసం మంచి పనులు చేయడం ద్వారా మరింత మందికి స్ఫూర్తిగా నిలవవచ్చని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని శ్రీరఘునందన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుగ్గిదేవర సాంబ్రాజ్యం, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకటలాల్, అజయ్‌కుమార్, యుధిష్టర్ తదితరులు పాల్గొన్నారు.

మాసాయిపేట మండలానికి పోలీస్ స్టేషన్ ఎప్పుడు వస్తుందో

వెల్దుర్తి, (సింగిడి):
మాసాయి పేట మండలం ఏర్పాటై గత కొన్ని సంవత్సరాలు జరుగుతున్నది ఎలాంటి ప్రభుత్వ కార్యాలు రావడంలేదని మండలంలోని ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపణలు వెళ్లడవుతున్నాయి నామమాత్రానికి మండలం గా ఉన్నదని చుట్టుపక్కల గ్రామాల ప్రజాప్రతినిధులు సంతకాలు పెట్టినాము అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికీ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గత నాలుగు నెలల క్రితం మాసాయిపేట స్కూల్లో తెలంగాణ రాష్ట్ర డిఐజి సమక్షంలో పోలీస్ స్టేషన్ అధికారికంగా ప్రకటించాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజాప్రతినిధులు కోరగా కార్యక్రమంలో హామీ ఇచ్చారు ఇప్పటికీ పోలీసులే హామీ నెరవేర్చలేదు ఎలా నమ్మాలో ప్రజా ప్రతినిధుల లోపల అధికారుల లోపల ప్రశ్నించే వారిపై చిన్న చిన్న అంశాలను మనసులో పెట్టుకొని హింసిస్తున్నారు అని మండలం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అన్ని ప్రభుత్వ కార్యాలుతోపాటు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని 13 గ్రామాల ప్రజాప్రతినిధులు మాసాయిపేట గ్రామ ప్రజా ప్రతినిధులు యువజన సంఘాలు ప్రజా సంఘాలు దళిత సంఘాలు డిమాండ్ చేశారు అదేవిధంగా పోలీస్ స్టేషన్, ప్రభుత్వ కార్యాలు, రాకపోతే రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో ఓటుతో సమాధానం చెప్తామని ప్రజలు ప్రజాప్రతినిధులు చుట్టుపక్కల గ్రామాలలో కొన్నిహామీలు కూడా ఇచ్చి మాట తప్పుతున్నారు ఇప్పటికైనా హామీలు ఇచ్చినవారు గ్రామాలలో నెరవేర్చాలని ప్రజలు ఒకే వైపు ఐక్యంతో ఉండాలని అంటున్నారు



కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

తిరుమలాయపాలెం (సింగిడి):
సర్‌ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తిరుమలాయపాలెం ప్రధాన రహదారి పైన నిరసన ర్యాలీ మరియు దిష్టిబొమ్మను సీఐటీయూ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం,కేవీపీఎస్ వంటి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాల ప్రత్యేక ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ చర్యల వల్ల బీజేపీకి రాజకీయంగా ప్రయోజనం కలిగే అవకాశం ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని, ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై స్వతంత్ర విచారణ జరిపించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, ఓటర్ల తొలగింపులకు స్పష్టమైన కారణాలు వెల్లడించాలని కోరారు.

ఆటో ఢీకొని ఇద్దరికి గాయాలు



శ్రీరంగాపూర్, (సింగిడి):శ్రీరంగాపూర్ మండలం వెంకటాపురం గ్రామ శివారులో ఈ నెల 21న సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. పాతపల్లి గ్రామానికి చెందిన రాముడు, అంజి అలియాస్ అంజనేయులు ద్విచక్ర వాహనంపై వెంకటాపురం చౌరస్తా వైపు వెళ్తుండగా, ఎదురుగా వచ్చిన ఆటో అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదం జరిగింది. గాయపడిన ఇద్దరినీ చికిత్స నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందడంతో శ్రీరంగాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

నాగారంలో పోలీస్ అమరవీరుల స్మరణ ర్యాలీ



కీసర, (సింగిడి):
కీసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నాగారంలోని సెర్నిటీ మోడల్ స్కూల్ విద్యార్థులతో పోలీసులు గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కీసర సీఐ, నాగారం ఎస్ఐ నాయకత్వంలో స్కూల్ నుంచి మొదలైన ర్యాలీ నాగారం ప్రధాన కూడళ్ల మీదుగా సాగింది. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలను అందరూ స్మరించుకోవాలని, వారి కుటుంబాలకు అండగా ఉండాలని కీసర సీఐ సూచించారు. విద్యార్థులు జెండాలు, ప్లకార్డులతో "పోలీస్ అమరవీరులకు జోహార్" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కీసర పోలీస్ స్టేషన్ సిబ్బంది, సెర్నిటీ మోడల్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి):
వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం మాదారం, లింగంపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, డైరెక్టర్స్ కందాడ నరసింహారెడ్డి, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్ల పరమేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ సిద్ధారెడ్డి, బండల మీద పాండు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు వేగవంతం చేయాలి

తల్లాడ, (సింగిడి):
ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుండేటి వీరారెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం తల్లాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు కేంద్రాన్ని ప్రారంభించి, పట్టభద్రులకు ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం 26-10-2026

ఆవేదనతో వచ్చే వారికి అండగా నిలవాలి

డీసీపీ ఎ. భాస్కర్



మంచిర్యాల, (సింగిడి): కష్టంలో ఉన్నప్పుడు పోలీస్ స్టేషన్ మెట్లెక్కే సామాన్యుడికి అక్కడి సిబ్బంది పలకరింపు ఎంతో ధైర్యాన్నిస్తుంది. తన సమస్యను ఓపికగా విని.. న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే పోలీస్ వ్యవస్థపై నమ్మకం మరింత పెరుగుతుంది. ఫిర్యాదుదారులకు అలాంటి భరోసా కల్పించడంతో పాటు కేసుల దర్యా ప్తులో జాప్యాన్ని నివారించడమే లక్ష్యంగా మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ పోలీస్ స్టేషన్ల పనితీరును పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సమస్యతో వచ్చిన వ్యక్తి చెప్పేది ఓపికగా వినాలని.. అత డి ఆవేదనను అర్థం చేసుకుని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన తర్వాత తమ సమ స్యకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని పేర్కొన్నారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను సమీక్షించారు. ప్రతి కేసును ప్రాధాన్యంతో పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరిగితే బాధితులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.. అందువల్ల పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వాలని సూచించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, వివిధ రిజిస్ట ర్లను పరిశీలించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకత పాటించాలని తెలిపారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడిన డీసీపీ.. కేసుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, సంబంధిత రికార్డులను సక్రమంగా అప్‌లోడ్ చేయడం వంటి అంశాల పై ఆరా తీశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పోలీస్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎస్ఐ సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పే అప్‌గ్రేడేషన్ సర్క్యులర్‌పై సిఎంఓఎఐ హర్షం

పెండింగ్ పీఆర్‌పీ చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలి



యైటింక్లైన్ కాలనీ, (సింగిడి):: సింగరేణి అధికారులకు పే అప్‌గ్రేడేషన్ సర్క్యులర్ విడుదల కావడం పట్ల సిఎంఓఎఐ – సింగరేణి బ్రాంచ్ అధ్యక్షుడు టి. లక్ష్మీపతి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్ సి ఓ ఏ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత జూలై 13న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ మేరకు దసరా సందర్భంగా సర్క్యులర్ విడుదల కావడం సంతోషకరమన్నారు. ఈ నిర్ణయానికి సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు సింగరేణి సీఎండీ, డైరెక్టర్లు, బోర్డు సభ్యులు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మూడేళ్లుగా పెండిం గ్‌లో ఉన్న పీఆర్‌పీ చెల్లింపులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. సింగరేణి అధికారులు బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంపునకు కృషి చేస్తూనే భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో సిఎంఓఎఐ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఉపాధ్యక్షుడు పొనుగంటి శ్రీనివాస్, ఆర్జీ-2 అధ్యక్షుడు రాముడు, ఏరియా కార్యదర్శి సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షుడు జనార్దన్, కోశాధికారి విశాల్, సంయుక్త కోశాధికారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజానుకూల పోలీసింగ్.. సమర్థవంతమైన సేవలే లక్ష్యం!

అమరవీరుల సంస్మరణ వారోత్సవంలో పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు

ప్రజల నమ్మకాన్ని చూరగొనే విధానాలపై అధికారుల దృష్టి..

వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతపై ప్రత్యేక అవగాహన



గోదావరిఖని, (సింగిడి): పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలను అందించాలనే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవంలో భాగంగా శుక్రవారం కమిషన రేట్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పర్యవేక్షణలో, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో పోటీలు జరిగా యి. పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం, ప్రజాసేవ పట్ల బాధ్యతను గుర్తుచేయడం, ప్రజానుకూల పోలీసింగ్‌పై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. పోటీలను రెండు విభాగాలుగా నిర్వహించి, వివిధ హోదాల్లోని సిబ్బందికి వేర్వేరు అంశాలను కేటాయించారు. పోలీస్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ హోదా వరకు సివిల్, ఏఆర్ విభాగాల సిబ్బందికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు, పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, దుర్వినియోగా నికి దూరంగా ఉంటూ వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాలకు వినియోగిం చుకునే మార్గాలపై వ్యాసాలు రాయాలని సూచించారు. ఎస్ఐ, ఆర్ఎస్ఐ హోదా అధికారులు, అంతకంటే పైస్థాయి అధికారులకు పౌరుల నుంచి గౌరవం, ఆదరణ, సద్భావన పొందేందుకు పోలీసులు చేపట్టాల్సిన చర్య లు, క్షేత్రస్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధానా లు అంశాలుగా కేటాయించారు. ఈ అంశాల ద్వారా ప్రజలతో పోలీసుల సంబంధాలు, విధి నిర్వహణలో బాధ్యతాయుత వైఖరి, పోలీసు వ్యవస్థ పనితీరును మెరుగుపరిచే మార్గాల పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశం కల్పించారు. పోటీల్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది తమ వ్యాసాలను తెలుగు లేదా ఆంగ్ల భాషలో రాసే వెసులుబాటు కల్పిం చారు. ఇలాంటి కార్యక్రమాలు సిబ్బందిలో ఆలోచనా దృక్పథాన్ని విస్తరిం చడంతో పాటు, విధి నిర్వహణలో వృత్తిపరమైన నిబద్ధత, జవాబుదా రీతనం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడతా యని అధికారులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు సత్వర స్పందన, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ, పారదర్శక సేవలు, ప్రజలతో సత్సంబంధాలు సమర్థవంతమైన పోలీసింగ్‌కు కీలకమని ఈ కార్యక్ర మం ప్రాధాన్యాన్ని చాటింది. పోలీసు అమరవీరుల త్యాగస్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల భద్రతకు, న్యాయ పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలనే సందేశాన్ని ఈ వ్యాసరచన పోటీలు అందించాయి.

క్లిష్ట పరిస్థితుల్లో గర్భిణికి విజయవంతంగా శస్త్రచికిత్స

తల్లి, శిశువు క్షేమం!

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సమర్థవంతమైన వైద్య సేవలు

వైద్య బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్



పెద్దపల్లి, (సింగిడి): అత్యంత క్లిష్టమైన ఆరోగ్య పరిస్థితుల్లో జిల్లా ఆసుపత్రికి వచ్చిన గర్భిణికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స ద్వారా ప్రసవం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ నేతృత్వంలో వైద్య బృందం సమన్వయంతో వ్యవహరించి తల్లి, శిశువు క్షేమంగా ఉండేలా వైద్య సేవలు అందించారు. జూలపల్లి గ్రామా నికి చెందిన 30 ఏళ్ల గర్భిణి ప్రసవ చికిత్స కోసం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి రాగా, వైద్యు లు పరీక్షలు నిర్వహించి పరిస్థితిని అంచనా వేశారు. స్కానింగ్‌లో గర్భంలో ఉమ్మనీరు చాలా తక్కువగా ఉండటంతో పాటు, గర్భస్థ శిశువు మలం విడుదల చేసినట్లు గుర్తించారు. దీనికి తోడు సదరు మహిళ గత నాలుగు నెలలుగా అధిక రక్తపోటుతో బాధపడుతుండ గా, గర్భాశయంలో సుమారు 10 సెంటీ మీటర్ల పరిమాణంలో ఫైబ్రాయిడ్ ఉన్నట్లు నిర్ధారించారు. ఈ సమస్యలన్నీ కలిపి ప్రసవా న్ని సవాలుగా మార్చడంతో వైద్య బృందం అప్రమత్తమై శస్త్రచికిత్సకు సిద్ధమైంది. ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ పర్య వేక్షణలో వైద్యులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతంగా వైద్య సేవలు అందించిన గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక, అనస్థీషియా వైద్యురాలు డాక్టర్ కృష్ణ వేణి, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని డాక్టర్ శ్రీధర్ అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సదుపాయాలతో పాటు అధునాతన చికిత్సల ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలు, లేజర్ చికిత్స లు, ఫిస్టులా చికిత్సలు, యూరాలజీ శస్త్రచికిత్స లు, ఆర్థోస్కోపీ, కీటరాక్ట్ సర్జరీలు, ఇంటర్వెన్ష నల్ రేడియాలజీ వంటి వైద్య సేవలను ఉచితం గా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదై న వైద్య చికిత్సల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బం దులు పడకుండా జిల్లా ప్రజలు పెద్దపల్లి జి ల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సే వలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీ ధర్ కోరారు. ప్రజలకు మెరుగైన వైద్యం అంది ంచడమే లక్ష్యంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బం ది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలి పారు.

యువ టూరిజంలో గర్రెపల్లి గురుకుల బాలికల ఘనత!

రెండు విభాగాల్లో సత్తా.. రూ.30 వేల నగదు బహుమతులు కైవసం



సుల్తానాబాద్, (సింగిడి): పెద్ద పల్లి జిల్లా పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన యువటూ రిజం కా ర్యక్రమంలో సుల్తానాబాద్ మండ లం గర్రెపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థి నులు అద్భుత ప్ర తిభ కనబరిచారు. తమ సృజనాత్మకతతో ఆకట్టుకుని రెండు విభాగాల్లో కలిపి రూ. 30 వేల నగదు బహుమతులను సొంతం చేసుకున్నా రు. సెప్టెంబర్ 26న జిల్లా కలెక్టరేట్‌లో యువ టూ రిజం ఆధ్వర్యంలో నిర్వహిం చిన ప్రదర్శనలో పాఠశాల విభా గంలో మొదటి బహుమతిగా రూ. 15 వేలు, జూనియర్ కళాశాల విభా గంలో ద్వితీయ బహుమతిగా రూ. 15 వేలు సాధించా రు. ఒకే కార్యక్రమంలో రెండు విభా గాల్లో బహు మతులు గెలుచుకోవడం పాఠ శాల, కళాశాల వర్గాల్లో ఆనందాన్ని నింపిం ది. విద్యార్థినులు సాధించిన విజయాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ ఎం. మంజుల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వారిని అభి నందించారు. విద్యార్థినుల ప్రతిభ గురుకుల సంస్థకు మంచి గుర్తింపు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించా లని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమం లో సీనియర్ వైస్ ప్రిన్సి పాల్ బి. ధనలక్ష్మి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్. సృజన, ఉపా ధ్యాయ బృందం పాల్గొని విజేత విద్యార్థినులను అభినందించారు.

ఆడపడుచు పెళ్లికి అండగా.. ఆప్యాయతతో ఆర్థిక సాయం



మంచిర్యాల, (సింగిడి): ఆడవి ల్లల వివాహం ప్రతి కుటుంబానికి ఓ మధుర మైన ఘట్టం. అయితే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు పెళ్లి ఖర్చులు భారంగా మారుతుంటాయి. ఇలాంటి సమ యంలో చిన్నపాటి ఆర్థిక సాయం కూడా కుటు ంబానికి కొండంత అండగా నిలుస్తుంది. ఆప్యాయతతో పలకరించి.. ఆత్మీయతతో చేయూత నిస్తే ఆ ఆనందం మరింత ప్రత్యేకంగా మారు తుంది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగన్మోహన్ రావు మానవీయ దృక్పథాన్ని చాటుకున్నారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ఐదో డివిజన్ ఉదయ్‌నగర్‌కు చెందిన గాజుల సగోత్రిక వివాహ వేడుకకు శుక్రవారం కార్పొ రేటర్ తోట పెల్లి రాజేశ్వరి హాజరయ్యారు. సీనియర్ నాయకుడు మంధని జగన్మోహ న్‌రావు దృష్టికి తీసుకెళ్లగా ఆడపడుచు కట్నం కింద రూ. 5 వేల అందజేయగా ఆర్థిక సాయా న్ని కార్పొరేటర్ రాజేశ్వరి, ఆమె తనయుడు ప్రణయ్ చేతుల మీదుగా అందజేశారు. వివా హ వేడుకలో ఆర్థిక సాయాన్ని అందించడంతో పాటు.. డివిజన్‌లోని ప్రతి ఆడపడుచుకు అండగా ఉంటామని కార్పొరేటర్ రాజేశ్వరి హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధిగా తమ పరిధి లోని కుటుంబాలతో ఆత్మీయ సంబంధా లు కొనసాగిస్తూ.. వారి సంతోషాల్లో భాగస్వా ములవుతామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధు లు ప్రజలతో మమేకమై.. వారి కుటుంబాల్లో జరిగే శుభకార్యాల్లో భాగస్వాములవడం సామాజిక అనుబంధాలను మరింత బలోపే తం చేస్తుం ది. ఆర్థిక సాయం విలువ కంటే.. ఆప్యాయ తతో పలకరించి, తమకు అండగా ఉన్నారనే భరోసా కల్పించడం మరింత విలు వైనదిగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం అలాంటి మాన వీయ అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది.

కొమురం భీమ్ వర్ధంతికి ఘనంగా ఏర్పాట్లు

అధికారులతో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కలెక్టర్ హరిత సమీక్ష



కొమురంభీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి): ఆదివాసీ హక్కుల సాధన కోసం 'జల్.. జంగల్.. జమీన్' నినాదంతో పోరాడిన కొమురం భీమ్ 86వ వర్ధంతిని ఈ నెల 26న ఘనంగా నిర్వహిం చేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం జోడేఘాట్‌లోని కొమురం భీమ్ మ్యూజియం సమావేశ మందిరంలో ఐటీడీఏ పీఓ మంద మకరందుతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. వర్ధంతికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతి నిధులు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాగునీరు, పారిశు ద్ధ్యం, రవాణా, వాహనాల పార్కింగ్, భద్రత తదితర అదుపాయాలను ముందస్తుగా కల్పించాలని సూచించారు. శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

వర్ధంతి కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు, రెవెన్యూ, వైద్యారోగ్య, పంచాయతీరాజ్, విద్యు త్, రవాణా, పారిశుద్ధ్య శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా భద్రతా చర్యలు చేపట్టాల న్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన సిబ్బంది, వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

భీమ్ పోరాట స్ఫూర్తిని చాటాలి

ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం, ఆయన త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయ కమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్మరించు కుంటూ వర్ధంతి కార్యక్రమాన్ని గౌరవప్రదంగా నిర్వ హించాలని తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్ర దాయాలు, చరిత్ర పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ భీమ్ పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటాలని సూచిం చారు. వర్ధంతి కార్యక్రమం విజయవంతమయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమష్టిగా కృషి చేసి, ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.



హమాలీల హక్కుల సాధనకు ఐక్య పోరాటం

అక్టోబర్ 25న పెద్దపల్లిలో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సదస్సు

ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి



పెద్దపల్లి, (సింగిడి): హమాలీ కార్మికుల హక్కుల సాధన, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రభు త్వం ఇచ్చిన హామీల అమలుపై డిమాండ్ చేస్తూ ఈ నెల 25న పెద్దపల్లిలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించను న్నట్లు తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయ కులు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. యూనియన్ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 10 గంటలకు ఎం.బి. గార్డెన్స్‌లో రాష్ట్ర సదస్సు, ఆవిర్భావ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2016 అక్టో బర్ 25న జమ్మికుంట పట్టణంలో కొంతమంది హమాలీ కార్మికులతో ప్రారంభమైన తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నేడు రాష్ట్రంలోని 33 జిల్లాలకు విస్తరించి, వేలాది మంది సభ్యులతో బలమైన కార్మిక సంఘంగా ఎదిగిందని నాయకులు పేర్కొన్నారు. మండల, పట్టణ, జిల్లా స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల మందికి పైగా హమాలీ కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని, మార్కెట్ యార్డులు, ఎఫ్‌సీఐ, సీడబ్ల్యూసీ, ఎస్‌డబ్ల్యూసీ గోదాము లు, రైల్వే గూడ్స్ షెడ్లు, రైస్ మిల్లులు, కూరగాయలు, పండ్ల మార్కెట్లు, రవాణా కేంద్రాలు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేస్తూ సరుకుల రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్నారని వివరిం చారు. అయితే, నిరంతర శారీరక శ్రమ చేస్తున్నప్పటికీ కార్మికులకు తగిన ఆదాయం లభించడం లేదని, సమాన పనికి సమాన వేతనం అందకపోవడం, ఉపాధి విషయంలో పోటీ పెరగడం, కఠినమైన పని పరిస్థితుల వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవడం వంటి ఇబ్బందు లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హమాలీ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, మండల కేంద్రాల్లో కాలనీలు నిర్మించి ఇళ్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని నాయకులు గుర్తుచేశారు. ఈ హామీల అమలు కోసం జిల్లా కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని కలిసి వినతిపత్రాలు అందజేశా మని తెలిపారు. రాష్ట్ర ప్రజావాణిలోనూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వరంగల్‌లో వేలాది మందితో ర్యాలీ, సభ నిర్వహించడంతో పాటు హైదరా బాద్‌లో రాష్ట్ర సదస్సు చేపట్టామని వెల్లడించారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభు త్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న నిర్వహించనున్న రాష్ట్ర సదస్సు ద్వారా కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు యూనియన్‌ను మరింత బలోపేతం చేసి, హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నెడి వెంకటరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగ సంపత్ యాదవ్, సహాయ కార్యదర్శి కామ భూమయ్య, నాయకులు పాలేటి వెంకటేష్, కాటం రాజు, జంగా రాజు తదితరులు పాల్గొన్నారు.

భూమి బాగుంటేనే.. రైతుకు భవిష్యత్తు భరోసా!

సాగు నేలల పరిరక్షణకు 'కేతి బచావో' కార్యక్రమం

మద్దిర్యాల రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు



గోదావరిఖని, (సింగిడి): సాగు భూముల సారాన్ని కాపాడుకో వడం, ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని వ్యవసాయ అధికారులు సూచించారు. ఇందులో భాగంగా మద్దిర్యాల గ్రామంలో సాగు భూముల సంరక్షణ లక్ష్యంగా 'కేతి బచావో' కార్యక్రమాన్ని నిర్వహించి రైతుల కు పలు అంశాలపై అవగాహన కల్పిం చారు. భూమిలో సేంద్రియ పదార్థాలు పెరిగేలా రైతులు పశువుల ఎరువు, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువు లను విరివిగా వినియోగించాలని అధికా రులు సూచించారు. యాసంగి సీజన్‌లో పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. నిరంతరం ఒకే రకమైన పంటను సాగు చేయకుండా నేల స్వభా వానికి అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని సూచించారు. పంట కోతల అనంతరం మిగిలే వరి కొయ్యలు, పత్తి కాండాలు, ఇతర పంట వ్యర్థాలను కాల్చివే యడం వల్ల భూమికి, పర్యావరణానికి నష్టం కలుగుతుందని తెలిపారు. వాటిని పొలాల్లోనే భూమిలో కలిసేలా దున్నడం ద్వారా సహజ ఎరువులుగా మార్చుకో వచ్చని వివరించారు. ఈ పద్ధతితో నేలలో సేంద్రియ పదార్థాలు పెరిగి భూసారం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. వాతా వరణ మార్పులు, ఎల్‌నినో పరిస్థి తులను దృష్టిలో ఉంచుకుని యాసంగిలో నీటి విని యోగంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని అధికారులు కోరారు. వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, నూనె గింజ లు, కూరగాయలు, ఆయిల్‌పామ్, పశు గ్రాస పంటల వంటి ప్రత్యామ్నా యాలను పరిశీలించాలని సూచించారు. స్థానిక వాతావరణం, నీటి లభ్యత, నేల స్వభా వాన్ని బట్టి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కెర రాజమౌళి, వ్యవసాయ అధికారి సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారి శరణ్య, గ్రామ కార్యదర్శి సతీష్, క్షేత్ర సహాయకు డు, గ్రామ రైతులు పాల్గొన్నారు. సాగు భూముల పరిరక్షణలో ప్రతి రైతు భాగ స్వామి కావాలని పిలుపునిచ్చారు.



కార్మిక హక్కుల కోసం సమరశంఖం

అక్టోబర్ 25న 'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయండి

నాలుగు లేబర్ కోడ్ల రద్దు

నెలకు రూ.42 వేల కనీస వేతనం కల్పించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



సుల్తానాబాద్, (సింగిడి): కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేత నాల పెం పు, ఉద్యోగ భద్రత సాధన కోసం అక్టోబర్ 25న హైద రాబాద్‌లోని ఇంది రాపార్క్ వద్ద నిర్వహించే మహాధ ర్నాను జయ ప్రదం చేయాలని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు పిలుపు నిచ్చారు. గురువారం సుల్తానాబాద్‌లోని హమాలీ కార్మిక భవన్‌లో రైస్‌మిల్లు హమాలీ కార్మికులతో కలిసి మహాధర్నా పోస్టర్‌ను ఆయన ఆవి ష్కరిం చారు. ఈ సందర్భంగా ముత్యం రావు మాట్లాడు తూ.. కార్మికులకు నష్టం కలిగిస్తున్నా యని సీఐటీ యూ పేర్కొం టున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, నెలకు కనీస వేతనం రూ.42 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పి ంచాలని కోరారు. గత ఎన్నికల ముందు తెలంగాణలోని రైస్‌మిల్లు కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. రైస్‌మిల్లుల్లో పనిచే స్తున్న ఆపరే టర్లు, గుమస్తాలు, లారీ డ్రైవర్లు, హమాలీ కార్మికులు, మహిళా కూలీలు సహా వివిధ పారిశ్రామికరంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో మహాధ ర్నాకు తరలి వచ్చి త

మహిళలు చైతన్యం అవ్వాలి బాల్యవివాహాలను అరికట్టాలి

- ఐకెపి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసుదేవ్
- బాలికల భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత
- ఆశ్రిత సంస్థ కోఆర్డినేటర్ గణేష్





తొగుట (సింగిడి):
బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఐకెపి సిద్దిపేట డిపిఎం వాసుదేవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తొగుట ఐకెపి ఏపీఎం బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన తోగుట మండల స్థాయి మహిళా సమాఖ్య అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసుదేవ్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై మహిళలకు ఆయన అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు బాలికల విద్యకు ఆటంకంగా మారడమే కాకుండా, వారి ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాలికలకు నాణ్యమైన విద్య, భద్రత కల్పిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సూచించారు.గ్రామస్థాయిలో మహిళా సంఘాల సభ్యులు బాల్య వివాహాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గణేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు డిసిపిఓ గారి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలో బాల బాలికలు సామాజిక మాధ్యమాలలో చేరి అనవసర విషయాలకు ఆకర్షితులై జీవితంలో స్థిర పడకుండా డ్రగ్స్ అనేక మాదకద్రవ్యాల వ్యసనంలో పడి జీవితాలు నష్ట పరుచుకుంటున్నారని మన పిల్లలను జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత మనపైన ఉన్నదని గుర్తు చేశారు . ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి సమాచారం అందించి, వాటిని అడ్డుకోవడంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను అరికట్టడంలో మరియు బడి బయటున్న పిల్లలను గుర్తించడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని, బాలికల బాల్యాన్ని కాపాడి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు.తొగుట ఐకెపి ఎపిఎం బాబు మాట్లాడుతూ మన గ్రామస్థాయి సమావేశాలలో అజెండా అంశాలలో ఒకటిగా బాల్య వివాహాలపై జరిగే అనర్థాలు ఒక అంశంగా పెట్టుకొని ప్రతి సమావేశంలో చర్చించి గ్రామస్థాయిలో అందరికీ అవగాహన కల్పించే బాధ్యత మనం తీసుకోవాలని మన పిల్లలు ఉపయోగించే సోషల్ మాధ్యమాలలో కూడా చూస్తూ వారి ప్రవర్తనను గమనించాలని బాల బాలికలను ఉన్నత చదువులు చదివి స్థిరపడ్డాకే పెళ్లి చేసుకొనే విధంగా ప్రోత్సహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఐకెపి అధికారులు మండల వివో అధ్యక్షురాలు గ్రామస్థాయి వీవో అధ్యక్షురాలు మహిళలు పాల్గొన్నారు.

ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇంటర్ విద్యాధికారి



అమరచింత, (సింగిడి):
జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నరేంద్రకుమార్ శుక్రవారం ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కళాశాల సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల లోని రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. కళాశాలలో రెండవ పీరియడ్ అనంతరం నిర్వహించిన ఈ సమావేశంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం, ఇంటర్ విద్యార్థులకు మొదటి సంవత్సర ప్రవేశాల గురించి చర్చించారు.మొదటి సంవత్సర ప్రవేశాలకు రెండవ విడత అవకాశంగా ఈ నెల 26-10-2026నుండి 29-10-2026 వరకు గడువును పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ సైదులు, సీనియర్ అధ్యాపకులు భాగ్య వర్ధన్ రెడ్డి, టి.జె. విశ్వేశ్వర్, రాఘవేంద్రరావు, కురుమూర్తి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం... గ్రామపంచాయతీ కార్యదర్శికి తీవ్ర గాయాలు



ఆమనగల్లు,(సింగిడి):
రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పరిధిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఖానాపూర్ పలుగుగుట్ట సమీపంలో వెల్జాల్ గ్రామపంచాయతీ కార్యదర్శి వాజీద్ బైక్పై ఆమనగల్లు నుంచి వెల్జాల్కు వెళ్తుండగా.. ఎదురుగా వచ్చిన ఒక ఆటో అతివేగంగా వచ్చి ఆయన బైకు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి వాజీదు తలకు, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డుపై రక్తపు మడుగులో పడి ఉన్న ఆయనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని తక్షణమే వెల్దండ మండలంలోని ఎన్నం ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. కాగా, ప్రమాద సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు., ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మిస్సింగ్ కేసును ఛేదించిన ఎస్సై హిమబిందు



శ్రీరంగాపూర్, (సింగిడి):
శ్రీరంగాపూర్ మండలం నాగరాల మొదటి సెంటర్కు చెందిన కోమరి వెంకటయ్య (తండ్రి పెద్ద నరసింహ) ఆగస్టులో ఇంటి వద్ద జరిగిన గొడవ అనంతరం కనిపించకుండా పోయాడు. దీంతో ఆయన భార్య పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్సై హిమబిందు ఆధ్వర్యంలో పోలీసులు నెల రోజులుగా విచారణ చేపట్టి వెంకటయ్యను గుర్తించి స్టేషన్కు తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసుల కృషిపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగరాల ఉపసర్పంచ్ సి. కురుమయ్య, వాటర్షెడ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం



శ్రీరంగాపూర్ (సింగిడి):
రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శేరిపల్లి పాఠశాల పూర్వ విద్యార్థులను పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరచడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల వెంకటయ్య, ఏపీసీ చైర్మన్ రేణుకమ్మ, ఉపసర్పంచ్ బంగారు బిచ్చన్న, ప్రధానోపాధ్యాయులు నరసింహ, ఉపాధ్యాయులు రమేష్, పృథ్వీమాత, చిన్నస్వామి, గ్రామ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ జగన్



జడ్చర్ల, (సింగిడి):
ఆటోలో మర్చిపోయిన బ్యాగును ప్రయాణికురాలికి తిరిగి ఇచ్చి ఆటో డ్రైవర్ జగన్ నిజాయితీ చాటుకున్నాడు. జడ్చర్ల కొత్త బస్టాండ్ నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ,జగన్ అనే ఆటో డ్రైవర్ ఆటోలో వెళ్ళింది. పాఠశాలకు చేరుకున్న తర్వాత ఆటోలో బ్యాగుతో పాటు రూ. 20 వేల విలువ గల మొబైల్ ఫోన్ మర్చిపోయింది. వెంటనే ఆటో యూనియన్ అధ్యక్షుడు మహ్మద్ హాజీకి సమాచారం అందించగా, ఆయన స్పందించి ఆటో డ్రైవర్ జగన్ ను గుర్తించి, బ్యాగును ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మికి అప్పగించారు. నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ జగన్ను, యూనియన్ అధ్యక్షుడు మహ్మద్ హాజీని స్నేహలత, కృష్ణ తదితరులు అభినందించారు.

వెంకటాపురంలో వీధి కుక్కల స్వైరవిహారం

శ్రీరంగాపురం (సింగిడి):మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వీధి కుక్కల సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. గ్రామంలోని వీధులు, నివాస ప్రాంతాల్లో సంచరిస్తున్న కుక్కల సమస్యను గుర్తించి, ప్రజలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
అధికారులు ఇకనైనా మేల్కొనాలి!
ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వీధి కుక్కల నియంత్రణకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టి, అవసరమైన వైద్య సంరక్షణ, టీకాలు, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వెంకటాపురం గ్రామస్థుల భయాందోళనలను అధికారులు తేలికగా తీసుకోకుండా, సమస్య పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని స్థానికులు



కోరుతున్నారు. ప్రజలకు రక్షణ కల్పించడం అధికారుల బాధ్యత అని, వీధి కుక్కల బెడద నుంచి గ్రామానికి ఉపశమనం కలిగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

వంగవీడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

మధిర, (సింగిడి): మధిర మండలం వంగవీడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో రూ. 630.30 కోట్లతో నిర్మితమవుతున్న జవహర్ ఎత్తిపోతల పథకం పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మధిర నియోజకవర్గ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తయితే మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని వ్యవసాయ భూములకు సాగునీటి సదుపాయం మెరుగుపడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.రైతుల కష్టాలను గుర్తించి, వ్యవసాయానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రైతాంగానికి అండగా నిలుస్తాయని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీటి సమస్యలు తగ్గి, వ్యవసాయ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి పులిబండ్ల చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరం శెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ సిద్దిపోగు ప్రసాద్, కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు తన్నీరు



రామకృష్ణ, లక్ష్మారెడ్డి, ఎక్కిటాల కృష్ణారావు, ఓబుల్ లక్ష్మారెడ్డి, బండి వెంకటేశ్వర్లు, గూడెల్లి వెంకటేశ్వర్లు, దశ్రీ కిరణ్, సక్రు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఫ్లాగ్ డే వీక్

- ఆమనగల్లులో ఉచిత వైద్య శిబిరం..
- హాజరైన సీఐ, ప్రజాప్రతినిధులు





ఆమనగల్లు , (సింగిడి):
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఆర్ఎక్స్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది.దేశ రక్షణ, శాంతిభద్రతల కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది ప్రజలకు ఉచితంగా ఆరోగ్యపరీక్షలు నిర్వహించి, ఆరోగ్యకరమైన జీవనశైలి, ముందస్తుజాగ్రత్తలపైకీలక అవగాహన కల్పించారు. నిత్యం ఒత్తిడితో కూడిన జీవితాన్ని గడిపే ప్రజలు తమ ఆరోగ్యంపై ఎలాంటి శ్రద్ధ వహించాలో పలు సూచనలు చేశారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్లుసీఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ రక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు, వారి ప్రాణత్యాగాలు ఎనలేనివని కొనియాడారు. అమరవీరుల స్మరనార్థం ప్రజల కోసం ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ పోలీస్ శాఖ ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు పోలీస్--ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అమనగల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అమనగల్పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్ఐ సంతోష్ కుమార్, ఏఎస్ఐ రామ్ రెడ్డిలతో పాటు పోలీస్ సిబ్బంది, అమనగల్ యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

దేవాదాయ భూముల సమస్యల పరిష్కారానికి

ఎండోమెంట్ కమిషనర్‌కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి

- దేవాదాయ భూముల సమస్యల పరిష్కారానికి ఎండోమెంట్ కమిషనర్‌కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి



అల్వాల్, (సింగిడి):
మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలు, దేవాదాయ భూములు, వివిధ సామాజిక వర్గాలకు కేటాయించిన స్థలాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ హనుమంతరావునుమర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఆల్వాల్‌లో చిలకమఠం రామాలయం దేవాదాయ భూముల పరిరక్షణ.ఆల్వాల్ ప్రాంతంలోని చిలకమఠ రామాలయానికి సంబంధించిన దేవాదాయ భూములు ఆక్రమణకు గురయ్యే ప్రమాదం ఉందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దేవాదాయ భూములను కబ్జాల నుంచి కాపాడేందుకు తక్షణమే తగిన చర్యలు చేపట్టి, వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ అంశాలపై ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించిన దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ హనుమంతరావు సానుకూలంగా స్పందించారన్నారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి అవసరమైన అంశాలను పరిశీలిస్తామని సానుకూలత వ్యక్తం చేశారన్నారు.

6న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలి

జడ్చర్ల, (సింగిడి):
మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో పేదలకు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 6న హైదరాబాద్‌లోని కార్యాలయం ఎదుట నిర్వహించ నున్న మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పోలే జగన్ పిలుపునిచ్చారు. జడ్చర్లలోని జఒఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవక జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, వ్యవసాయం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతుండటంతో గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో నివసించే పేద ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో పట్టణ ప్రాంత పేదలను ఆదుకునేందుకు ఉపాధి పనులు చేపట్టాలని జగన్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించాలని, రోజువారీ కూలీ రూ. 600 చెల్లించడంతో పాటు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. 6న హైదరాబాద్‌లోని CRD కార్యాలయం ఎదుట నిర్వహించనున్న మహాధర్నాలో ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు, పట్టణ పేదలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భూమిపూజ చేసి పనులను ప్రారంభించిన సర్పంచ్ గుంటి మహదేవ్



శ్రీరంగాపూర్(సింగిడి):శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామంలోని మొదటి సెంటర్ పరిధిలో రైతుల సౌకర్యార్థం కాలిబాట నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ గుంటి మహదేవ్ ప్రారంభించారు. వి.బి.జి.ఆర్.ఎం.జి. పథకం కింద పనులు మంజూరు చేయించి, భూమిపూజ నిర్వహించారు. ఈ కాలిబాట నిర్మాణంతో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు సౌకర్యం కలగనుంది. ఈ కార్యక్రమంలో ఈసీ భాస్కర్, ఏపీఓ సురేందర్ రెడ్డి, టీఏ మధు, ఎఫ్ఏ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

శేరిపల్లి పాఠశాలను సందర్శించిన సెక్టోరియల్ ఆఫీసర్ శేఖర్



శ్రీరంగాపూర్, నినాదం: శ్రీరంగాపూర్ మండలం శేరిపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలను సెక్టోరియల్ ఆఫీసర్, ఏఎంఓ కె. శేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అదనపు తరగతి గదుల అవసరాన్ని గుర్తించారు. వివిధ తరగతుల విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించడంతో పాటు, రెండో తరగతి విద్యార్థులకు స్పాట్ అసెస్‌మెంట్ నిర్వహించారు. వరండాలో రెండు తరగతులు నిర్వహించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించారు. గ్రామ ప్రజలు, ఉద్యోగుల విరాళాలతో నిర్మించిన తాత్కాలిక తరగతి గదులు, ప్రీ ప్రైమరీ విభాగం, బడితోట, పాఠశాల ఆవరణను పరిశీలించారు.

జినుకుంటలో ఘనంగా పండుగ సాయన్న జయంతి



బల్మూర (సింగిడి):
బల్మూర్ మండలం జినుకుంటలో పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన చిత్రపటంతో ర్యాలీ చేపట్టారు. డీఎఫ్‌సీఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్సీ ఎస్ జిల్లా డైరెక్టర్ తిప్పబాబు, ముదిరాజ్ జిల్లా నాయకులు సంకనమోని మల్లేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

- ప్రజా సంఘాల రాస్తారోకో



అమరచింత,(సింగిడి):
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అమరచింతలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. వెంకటేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. రాఘవేంద్ర, వ్యకాస జిల్లా అధ్యక్షులు ఎస్. అజయ్,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.ఎన్. రమేష్, అవాజ్ జిల్లా నాయకులు పాషా మాట్లాడుతూ ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కు అని, ప్రతి అర్హులైన పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు.ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేయడం అవసరమే అయినప్పటికీ, ఈ ప్రక్రియలో పేదలు, వలస కార్మికులు, వృద్ధులు, నిరక్షరాస్యులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని కోరారు. అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగిపోకుండా పారదర్శక విధానం అమలు చేయాలని, నిబంధనల ప్రకారం నోటీసు, వివరణ ఇచ్చుకునే అవకాశం, అప్పీల్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రజలందరూ చైతన్యవంతులై శాంతియుతంగా గొంతు వినిపించాలని పిలుపునిచ్చారు.ప్రజా సంఘాల నాయకులు అరుణ్ కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

కెరీర్ ప్రారంభం నుంచి అదే పద్ధతిని పాటిస్తున్నా..
శివకార్తికేయన్



కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ తన సినిమాల ఎంపిక, సెట్స్‌లో పాటించే నియమాల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. నా కెరీర్ ప్రారంభంలో కొన్ని సినిమాల్లో స్మోకింగ్, డ్రింకింగ్ సన్నివేశాల్లో నటించినప్పటికీ, ఆ తర్వాత పాత్రకు అవసరం లేని సందర్భాల్లో వాటికి పూర్తిగా దూరంగా ఉంటున్నానని వెల్లడించారు. కథకు నిజంగా అవసరమైతే తప్ప అలాంటి సీన్స్ చేయనని, దర్శకులను కూడా ఎప్పుడూ ఇబ్బంది పెట్టనని తెలిపారు. తనకు పొగతాగడం అసలు పడదని, మద్యం తాగే సన్నివేశాలు చేయాల్సి వస్తే జీలకర్ర నీళ్లను ఇవ్వమని అడుగుతానని, దర్శకులు కూడా తనను ఎప్పుడూ బలవంతం చేయలేదని చెప్పుకొచ్చారు. ఇక విలన్ పాత్రలు చేయకపోవడంపై స్పందిస్తూ.. ప్రేక్షకులను అలరించడమే తన ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. విలన్ రోల్స్ కోసం కొన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ, అవి వినోదాత్మకంగా ఉండే విలన్ పాత్రలు, డ్యూయల్ రోల్ అయితేనే గ్రీన్ సిగ్నల్ ఇస్తానని స్పష్టం చేశారు. ప్రేక్షకులు తనను హీరోగా ఆదరించారని, ఆ ఇమేజ్‌ను దెబ్బతీయకూడదనేది తన ఉద్దేశ్యమని చెప్పారు. నటుడిగా అన్ని రకాల పాత్రలు చేయాల్సి ఉన్నా, ప్రేక్షకుల అభిరుచిని దృష్టిలో ఉంచుకునే కథలను ఎంచుకుంటానని శివకార్తికేయన్ క్లారిటీ ఇచ్చారు.

27 ఏళ్ల తర్వాత రొమాంటిక్ ...

ఒకప్పుడు వెండితెరపై తమ డ్యాన్స్, నటనతో సందడి చేసిన హిట్ జోడీ ప్రభుదేవా, సిమ్రాన్ 27 ఏళ్ల విరామం తర్వాత మళ్లీ ఒకే స్క్రీన్‌పై అలరించేందుకు సిద్ధమయ్యారు. వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక సరికొత్త లవ్ అండ్ రోమాంటిక్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. ఈ ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌కు 'కమల్ శ్రీదేవి' అనే క్లాసిక్ టైటిల్‌ను మేకర్స్ ఖరారు చేశారు. క్రిష్ణానంద్ కొట్టారపట్టు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, మిథున్ జై శంకర్, మెహా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండటం విశేషం. జయాన్ ఫిల్మ్స్, ఎమ్ఆర్‌పి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సౌందర్య రజినీకాంత్,మగేష్ రాజ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ రోమాంటిక్ మూవీ, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన ఫీల్ గుడ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుందని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఈ విషయంపై సిమ్రాన్ రియాక్ట్ అవుతూ..'ఒక కొత్త ప్రయాణం, ఒక ప్రత్యేకమైన సినిమా.. దీని గురించి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. మీరందరూ 'కమల్ శ్రీదేవి' అనుభూతిని పొందడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నాను' అంటూ పోస్ట్ షేర్ చేశారు.





సిన్మా సింగిడి
Cinma Singidi
సోమవారం
26-10-2026

టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి త్వరలోనే 'వృషకర్మ' చిత్రంతో సందడి చేయబోతున్నారు. అక్కినేని నాగచైతన్య హీరోగా, కార్తీక్ దండు దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ మైథాలాజికల్ థ్రిల్లర్‌ను బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ ప్రత్యేకంగా డిజైన్ చేసిన భారీ గుహ సెట్‌ను సందర్శించిన మీడియాతో హీరోయిన్ మీనాక్షి సరదాగా ముచ్చటించారు. "ఇదొక అద్భుతమైన అనుభవం. మీరు ఇంతకు ముందు ఇలాంటిది ఎప్పుడూ చూసి ఉండరు. ఎవరూ చూడని విధంగా కొత్త ప్రపంచాన్ని ఈ సినిమా కోసం సృష్టించారు. ఇందులోని అందమైన విషయం ఏమిటంటే, దర్శకుడు పాత్రలకు ప్రాధాన్యతనిస్తూ కథ రాశారు. ఆ పాత్రలో ఏమి జరుగుతుందో మనకు తెలియదు. అక్షరాలా నిజ జీవిత అనుభూతిని కలిగించగలిగారు. నిజ జీవితంలో నేను ఒక గుహలోకి ఎప్పుడూ ప్రవేశించలేదు. కానీ ఈ సినిమా ద్వారా ఆ అనుభూతిని పొందాను. ఈ సినిమాకి ప్రత్యేక శైలి, ప్రత్యేకమైన తీరు ఉన్నాయి. ఇందులో భాగం అయినందుకు నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ముఖ్యమైన చిత్రం. ఇదొక గొప్ప అనుభవంగా భావిస్తున్నా." అని చెప్పుకొచ్చారు.

ఇదొక అద్భుతమైన అనుభవం.. ఈ సినిమాతో ఆ అనుభూతిని పొందా
- మీనాక్షి చౌదరి

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737